నేటిధాత్రి

నిఖార్సయిన వార్తల నిజరూపం

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ గురువారం 09-09-2021 సంపుటి : 17 సంచిక : 134 పేజీలు : 12 రూ॥ 5.00

24గంటల్లో 329 పాజిటివ్ కేసులు

2లో..

3.37లక్షల టీచర్లకు వ్యాక్సిన్

2లో..

అప్పుడు మేయర్ ఇప్పుడు కార్పొరేటర్

- కొనసాగుతున్న బొంతు అక్రమాల పరంపర
- అభాగ్యుల గుడిసేలపైనే అధికారుల జులుం
- బొంతు అసైన్డ్‌లో నిర్మాణాలపై అధికారుల వెనుకడుగు
- నిర్మాణాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బీదలకు పంచాలనే డిమాండ్
- జిహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజాసంఘాల మండిపాటు
- గ్రేటర్ పరిధిలో బొంతు అక్రమ కట్టడాలపై ప్రతిపక్షాలు , అధికారుల మౌనం
- స్వాధీనం చేసుకుని ప్రజలకు పంచాలి: గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరడి భూపేష్ సాగర్

హైదరాబాద్,నేటిధాత్రి: రాష్ట్ర రాజధానిలో బొంతువారి అక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ భూములను అప్పటి మేయర్ బొంతు రామ్మోహన్ కబ్జాలను ప్రారంభిస్తే ...ఇప్పుడు ఆయన సతీమణి కార్పోరేటర్ బొంతు శ్రీదేవి కొనసాగిస్తున్నారు. నగరంలో దశాబ్దాలుగా కూలీ చేసుకుంటూ ఉండడానికి కనీస నీడ లేని నిరాశ్రయులు చిన్న గుడిసెలు వేసుకున్నా ఆగమేఘాల మీద అక్రమ కట్టడాల పేర కూల్చివేతలు దిగే అలవాటున్న అధికారులకు అధికార బలంతో ,చేస్తున్న అక్రమాలను అడ్డుకోవడంలో మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించే అధికారులు విధి నిర్వహణ వారి నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తున్నది. బీద ప్రజలు గుడిసెలు వేసారని సమాచారం రాగానే అప్రమత్తమయ్యే అధికారులు బొంతు దంపతులు సంవత్సరాలుగా నగరంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేస్తున్న అక్రమాలు, అక్రమ కట్టడాలపై వరుస ఫిర్యాధులు వస్తున్నప్పటికి చూసిచూడనట్లు వ్యవహరించడం తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నాయి. మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ , ఆయన భార్య ప్రస్తుత కార్పోరేటర్ బొంతు శ్రీదేవిలపై వస్తున్న ఆరోపణలపై గ్రేటర్ పరిధిలోని బీసీ సంఘాలు , ప్రజా సంఘాలు ప్రభుత్వం, జిహెచ్ఎంసీ అధికారులపై తీరు పలు అనుమానాలకు దారి తీస్తుంది. అధికా

2లో..

కట్టా రాఘవేంద్రరావు
చీఫ్ ఎడిటర్ (విశ్లేషణ కర్త)
8297779999,9908658888

సిద్ధమయ్యేలోపు కరోన ఆగుతుందా..?



- రాష్ట్ర ప్రభుత్వ చర్యలపై హైకోర్టు అసంతృప్తి
- కోర్టు ఆదేశించినా నిపుణుల కమిటీ భేటీ ఎందుకు నిర్వహించలేదు
- ప్రణాళికల నివేదికను సమర్పించిన డీహెచ్
- కరోన పరిస్థితులపై హైకోర్టులో విచారణ

హైదరాబాద్,నేటిధాత్రి: రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. మూడో దశను ఎదుర్కొనేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామంటూ రాష్ట్ర ప్రజా రోగ్యశాఖ సంచాలకులు (డీహెచ్) శ్రీని వాస్ ఉన్నత న్యాయస్థానానికి నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా తాత్కాలిక సీజే జస్టిస్ ఎం.ఎస్. రామచం ద్రరావు, జస్టిస్ టి.వినోద్ కుమార్‌తో కూడిన ధర్మాసనం కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రణాళికలు, ప్రక్రియల కోసం వైరస్ వేచి చూడదని వ్యాఖ్యానించింది. ప్రభుత్వాలు కొన్ని చర్యలు చేపడుతున్నప్పటికీ.. మరింత చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయప డింది.ఇప్పటికే కరోనా బారిన పడి అనేక మంది చనిపోయారు. గత అనుభవాల దృష్ట్యా నష్టాన్ని నివారిం చాలి. మూడో దశ ముప్పు ముంచుకొస్తోంది. కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే కేసులు పెరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా చర్యలు చేపట్టాలి. మేం ఆదేశించినా నిపుణుల

2లో..

కౌషిక్‌కు ఎమ్మెల్సీపై నిర్ణయం తీస్కోలేదు

- సోషల్ సర్వీస్ చేసిన వాళ్లకే ఎమ్మెల్సీ ఇవ్వాలి
- గవర్నర్‌గా రెండేళ్లు పూర్తి చేయడంలో సహకరించిన అందరికి కృతజ్ఞతలు
- జర్నలిస్టుల సమావేశంలో గవర్నర్ తమిళిసై

హైదరాబాద్ ,నేటిధాత్రి: తెలంగాణ గవర్నర్‌గా తమిళిసై సౌందరరాజన్ రెండేళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె రాజ్‌భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. గవర్నర్‌గా రెండేళు పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రెండేళ్లు గవర్నర్‌గా పూర్తి చేసుకున్న ఈ విజయాన్ని ఇటీవల చనిపోయిన తన తల్లికి అంకితమిస్తున్నట్లు ప్రకటించారు. ఆరు

ఇండ్లే కట్టించలే.. ఇంకేం అభివృద్ధి చేస్తాడు

- ఈటల మాటలు నీటి మూటలు
- రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో డబుల్ ఇళ్ల నిర్మాణాలు పూర్తి
- ఒక్క హుజురాబాద్‌లోనే ఈటల నిర్లక్ష్యంతో ఆగిన నిర్మాణాలు
- అభివృద్ధి జరగాలంటే తెరాస గెలివాల్సిందే
- కరీంనగర్ పర్యటనలో మంత్రి హరీష్‌రావు

కరీంనగర్ జిల్లా,జమ్మికుంట,నేటిధాత్రి: హుజూరాబాద్ నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నికల ద్వారా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత లాభమా లేదా ప్రజలకు లాభం కావాలనే విషయాన్ని ఆలోచించాలని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ఎంపిఆర్ గార్డెన్లో బుధవారం పింగళి రమేష్, చుక్క రంజిత్ గౌడ్ తెరాస తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఎన్నిక ఎందుకు వచ్చింది.. ఎవరిని గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందో ఆలోచించాలన్నారు. ఈటల తన స్వార్థం కోసం ఎన్నిక తీసుకొచ్చారన్నారు. వ్యక్తిగత లాభం కావాలా.. ప్రజలకు లాభం కావాలా ఆలోచించుకోవాలన్నారు.బీజేపీ గ్యాస్, పెట్రోల్, డీజిల్, వంట నూనె ధరలు పెంచిందన్నారు. ఓటేసే ముందు మనకు సాయం ఎవరు చేస్తారో ఆలోచించి ఓటేయండన్నారు. పువ్వు గుర్తుకు మళ్లీ ఓటేస్తే గ్యాస్ సిలిండర్ 1500 రూపాయలు అవుతుందన్నారు.

2లో..

కబ్జాకోరులకు చెంపదెబ్బ

ఫలించిన నేటిధాత్రి ,హిందూ సంఘాల పోరాటం

- ఆ కొవెల దేవునిదే!
- అభయాంజనేయ స్వామి కొత్త గుడి నిర్మాణం
- అక్రమంపై అక్షర యజ్ఞం సాగించిన నేటిధాత్రి
- వరుస కథనాలతో రాజకీయ పార్టీలలో కదలిక
- మఠాధి పతుల రాక, పీఠాధి పతుల దీక్ష..
- భక్తులంతా ఆమరణ దీక్ష
- జనాన్ని కదిలించిన నేటిధాత్రి వరుస కథనాలు...

హైదరాబాద్,నేటిధాత్రి:

ధనమా...దైవమా? అని నేటిధాత్రి ప్రశ్నించింది... సమాజాన్ని తట్టి లేపింది... భక్తుల మనోభావాలను ప్రపంచానికి చెప్పింది... గుడి కోసం కొట్లాడుతున్న వారికి అండగా నిలిచింది...షేక్ పేటలోని ఆ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేసి స్వాధీనం చేసుకొని, అభయాంజనేయ స్వామిని కదిలించారు. అప్పుడే నేటిధాత్రి హెచ్చరించింది. దైవాన్ని కదిలించడం తప్పని నేటిధాత్రి చెప్పింది. నిత్యం దేవుణ్ణి కొలుస్తూ, పూజలు చేస్తూ, బొట్టు, బోనం తెలిసినవాళ్ళు చేయాల్సిన పని కాదని చెప్పింది. గుడి కోసం, అభయాంజనేయ స్వామి కోసం భక్తులను ఏకం చేసిన ఘనత నేటిధాత్రికి దక్కింది. సంఘటన జరిగిన నాటి నుంచి నేటిధాత్రి వరుస కథనాలు ప్రచురిస్తూ వచ్చింది.

గుడే లేదన్నారు కొందరు!:

అలా అన్నవారి కళ్లు తెరిపించే ప్రయత్నం నేటిధాత్రి చేసింది.. అక్కడ అభయాంజనేయ స్వామి పూజలందుకున్న గతం తాలూకు వివరాలు జనం ముందుంచింది. 2016 కు ముందు ఏ జరిగిందన్న దానిపై సమగ్రమైన కథనాన్ని ప్రచురించింది. గతంలోనే కొందరు దుండగులు అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని పెకలించి సందర్భాన్ని గుర్తు చేసింది. అక్కడే మళ్ళీ అభయాంజనేయ స్వామి ప్రతిష్ఠాపన జరిగిన వివరాలు

2లో..

నిండా మునిగిన వాడికి చలేమిటి:

చల్లగా చూడు స్వామి.. కోట్లు కురిపించు స్వామి... నీ కొండకు నడిచొస్తా స్వామి... నిలువు దోపిడీ ఇస్తా... స్వామి..ఏ దేవుడు అడ్డొచ్చినా.నువ్వే కాపాడాలి స్వామి. .అదేంటి దేవుణ్ణి ఇలా కూడా మొక్కే వాళ్లు వుంటారా? వుంటారు మరి! గుడిని, గుడిలోని దేవుణ్ణి మా యజేయాల నుకున్నప్పు ఎలాంటి విఘ్నాలు ఎదురు కావొద్దంటే ఆ మాత్రం దేవుణ్ణి కొలువొద్దా? తననే తరలిస్తున్నా సరే దేవుడు మౌనంగా వుండొద్దా? ఎంత విచిత్రం...

కేసీఆర్ ఏం సాధించారు

- విభజన చట్టం అంశాలపై చర్చించారా..?
- దిల్లిలో అమరవీరుల స్థుపానికి ఏకరం స్థలం కేటాయించాలి
- రాహుల్ గాంధీని కలిసిన టీ కాంగ్రెస్ నేతలు

దిల్లీ,నేటిధాత్రి: వారం రోజులు దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం కేసీఆర్ ఏం సాధించారో చెప్పాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. విభజన చట్టంలోని అంశాలపై ఏమైనా చర్చించారా? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీతో రాష్ట్ర కాంగ్రెస్ నేతల భేటీ అనంతరం రేవంత్ మీడియాతో మాట్లాడారు. దిల్లీలో అమరవీరుల స్తూపానికి ఎకరం స్థలం కేటాయించాలని డిమాండ్

2లో..

వర్గీకరణకు మద్దతు ఇస్తాం

మందకృష్ణను పరామర్శించిన షర్మిల

హైదరాబాద్,నేటిధాత్రి: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినాయకురాలు వైయస్ షర్మిల పరామర్శించారు. బుధవారం విద్యానగర్ లోని మందకృష్ణ మాదిగ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయనకు ఇటీవల ఢిల్లీలో శస్త్రచికిత్స జరగడంతో ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మందకృష్ణ మాదిగ త్వరగా కోలుకోవాలని షర్మిల ఆకాంక్షించారు. అనంతరం సెప్టెంబర్ 12వ తేదీన ఆదివారం నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి పట్టణంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నిర్వహించబోయే "దళిత భేరి" బహిరంగ సభకు మందకృష్ణను ఆహ్వానించారు. దళితుల పక్షాన తన పోరాటానికి మద్దతుగా నిలవాలని మందకృష్ణను షర్మిల కోరారు.

సెక్రటేరియట్ ముందే రైతుల బైఠాయింపు

డెస్క్,నేటిధాత్రి: అన్నదాతలపై పోలీసులు చేసిన లాఠీఛార్జిని నిరసిస్తూ హరియాణా రైతులు చేపట్టిన ఆందోళన కొనసాగుతూనే ఉంది. రైతుల తలలు పగలగొట్టాలంటూ ఆదేశించిన ఐఏఎస్ అధికారి ఆయుష్ సిన్హాను తక్షణం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ కర్నాల్‌లో మినీ సచివాలయం ముందు రైతులు చేస్తోన్న నిరసన రెండో రోజూ కొనసాగింది. ఈ నేపథ్యంలో రైతులతో అధికారులు మరోసారి చర్చలు జరిపినప్పటికీ అవి సఫలీకృతం కాలేదు. దీంతో ప్రభుత్వం దిగొచ్చే వరకూ తమ ఆందోళన కొనసాగుతుందని రైతు సంఘాల నేతలు స్పష్టం చేశారు.ప్రభుత్వ మొండి వైఖరి వల్లే చర్చలు మరోసారి విఫలమయ్యాయని కిసాన్ సంయుక్త్ మోర్చా నేత యోగేంద్ర యాదవ్ పేర్కొన్నారు. వీటిపై మూడు గంటలపాటు చర్చలు జరిగినప్పటికీ రైతుల డిమాండ్ల పట్ల హరియాణా ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని దుయ్యబట్టారు. కేవలం ఐఏఎస్ అధికారిపై కేసు నమోదు చేసిన ప్రభుత్వం.. ఆయనను సస్పెండ్

2లో..

నేటిధాత్రి

అప్పుడు మేయర్...ఇప్పుడు కార్పోరేటర్

మొదటిపేజి తరువాయి

రంలో ఉండి ప్రజలకు సేవ చేయాల్సింది పోయి బీద ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ ఆస్తులను గుర్తించే పనిలో ఉండి అక్రమంగా ఆక్రమించుకుని బహుళ అంతస్థులను నిర్మించుకొవడం ఆయన గటత పాలనకు , ప్రస్తుత ఆయన కార్పోరేటర్ బొంతు శ్రీదేవి ప్రజాసేవలను ప్రతిబింబిస్తుంది. నగరంలో అత్యంత ఖరీదైన ప్రాంతాలైన ఖానమెట్ ప్రాంతంలో వందల కోట్ల ప్రభుత్వ , ప్రజల ఆస్తిని దర్జాగా హస్తగతం చేసుకున్నారు. జిహెచ్ఎంసీలో అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతామని గొప్పలు చెప్పుకునే అధికారులు , ప్రభుత్వ పాలకులు మాటలకే తప్ప ప్రజాక్షేత్రంలో ప్రత్యక్ష చర్యలకు పూనుకోకుండా అక్రమార్కులకు అండగా నిలిచినట్లు పరోక్షంగా మౌనం వహించడం వారి పనితీరుకు అద్దం పడుతున్నది. బీద ప్రజలకు ఆత్మగౌరవ ఇళ్లను నిర్మిస్తామని చెప్పే ప్రభుత్వాలు ప్రభుత్వ స్థలాలను అక్రమిస్తున్నా ఎందుకు గుర్తించి చర్యలు తీసుకోవడం లేదో....? సమాధానం చెప్పాల్సిన భాద్యత ప్రభుత్వానిపై ఉన్నదనే విషయాన్ని మరిచి ఉండడం పట్ల ప్రజాసంఘాలు మండి పడుతున్నాయి. బొంతు దంపతులు అసైన్డ్‌లో అక్రమాలకు అధికారులు పలుకుతున్న వత్తాసు బహిర్గతమౌతున్న క్రమంలో ఇక ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలనే డిమాండ్‌తో ప్రజాసంఘాలు ప్రత్యక్ష పోరాటాలకు దిగి కబ్జా స్థలాన్ని , అక్రమ కట్టడాలను అర్హులైన బీద ప్రజలకు
ఇప్పించాలని ప్రజలు కోరుతున్నారు.

స్వాధీనం చేసుకుని ప్రజలకు పంచాలి: గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరడి భూపేష్ సాగర్

ప్రజలకు నివాస స్థలాలకు , ప్రభుత్వ కట్టడాలకు , ఆయా కుల సంఘాల భవనాలకు ఆత్మగౌరవ భవనాలకు స్థలాలు దొరకడం లేదని చెప్పే తెరాస ప్రభుత్వం , తెరాస పార్టీ నేత, మాజీ మేయర్ అక్రమంగా కబ్జా చేసిన స్థలాన్ని తక్షణమే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. బీద ప్రజలకు నివాస స్థలాలు లేక 10 , 20 గజాల స్థలంలో చిన్న గుడిసె వేసుకున్నా క్షణాల్లో వాలిపోయే రేవెన్యూ. జిహెచ్ఎంసీ అధికారులు ప్రజ ల ఇళ్లను నిర్ధాక్షణ్యంగా నేలమట్టం చేస్తారు. కాని పదవిని అడ్డుపెట్టుకుని ప్రభుత్వ అసైన్డ్ భూమిని ఆక్రమించుకుని దర్జాగా నిర్మాణాలు చేసుకుంటున్నా ఎందుకు స్పందించలేదు. అధికారులు , పాలకులు ఇప్పటికైనా స్పందించి తక్షణమే చర్యలు తీసుకుని నిర్మాణాలను స్వాధీనం చేసుకోవాలి. లేదంటే త్వరలోనే ఈ అక్రమాలపై ప్రత్యక్ష పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

ప్రభుత్వం స్పందించకపోతే దీక్ష చేపడతాం: కైడిగాని శివాజీ

అక్రమంతా దళితులనుంచి అసైన్డ్ భూమిని లాక్కొని, అపార్టుమెంటు నిర్మాణం చేస్తున్న బొంతు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌పై చర్యలు తీసుకోకపోతే దాని ముందే దీక్ష చేపడతానని రెవ ల్యూషనరీ సోషలిస్టు పార్టీ కో- కన్వీనర్ కొండ గాని శివాజీ హెచ్చరిం చారు. తప్పు చేస్తే తన కూతురైనా, కుమా రుడైనా ఉపేక్షించనని చెప్పిన ముఖ్య మంత్రి కేసిఆర్, దళితుల భూ మిని కైవసం చేసుకున్న బొంతు రామ్మోహన్ మీద చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. లేని పక్షంలో తమ పార్టీ పెద్దఎత్తున పోరాటం చేయడమే కాదు, నిరసనలు కూడా చేపడతామన్నారు. నగరంలో అత్యంత విలువైన భూమి దళితుల చేతుల్లో వుండొద్దా? వుంటే వాటిని లాక్కొవడమేనా? అదే ఉన్నత వర్గాలకు చెందిన భూములను కొల్లగొట్టే ధైర్యం చేస్తారా? వారి నుంచి అక్రమంగా లాక్కోగలరా? పేదలంటే అంత చిన్న చూపా? ముఖ్యంగా దళితులపైనే అధికారం వుందని ప్రతాపం చూపిస్తారా? అమాయకులను చేసి రెండు వేల గజాలు భూమిని తీసుకోవడం నేరం కాదా? చేతిలో అధికారం వుందని ఎలా లీగలైజ్ చేసుకుంటారని శివాజీ ప్రశ్నించారు. తెలంగాణ వచ్చాక గతంలో జరిగినట్లు ఎలాంటి భూ ఆక్రమణలు వుండవని ప్రజలు అనుకుంటే, కొందరు స్వార్థపరులైన నాయకులు సాగిస్తున్న అక్రమ భూ దందాతో తెలంగాణ సమాజంలో దళితుల భూములకు రక్షణ లేకుండాపోతోంది. ఇలాంటి వారిని ముఖ్యమంత్రి కేసిఆర్ ఉపేక్షించొద్దని శివాజీ సూచించారు.

కబ్జాకోరులకు చెంపదెబ్బ

మొదటిపేజి తరువాయి

వెల్లడించింది. గతం తాలూకు
వివరాలు, నాడు పోలీసు స్టేషనులో పిర్యాదు వివరాలను పాఠకులకు నేటిధాత్రి అందజేసింది...

మళ్లీ కలకలం

ఒక్కసారిగా మళ్లీ అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని కొందరు తొలగించారన్న విషయాన్ని భక్తులు నేటిధాత్రి దృష్టికి తీసుకొచ్చారు. అప్పటి నుంచి నేటిధాత్రి నిర్విరామంగా జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూనే
వస్తోంది... దేవుణ్ణి కొండ నుంచి కిందకు దించడం, సంబంధిత స్థలంలో కాకుండా పక్కనే వున్న ప్రభుత్వ స్థలం స్వాధీనానికి జరుగుతున్న కుట్రను నేటిధాత్రి బైట పెట్టింది... దేవుణ్ణి కొండ దింపడంలో కూడా వ్యాపార మేళవింపు,
మరింత ప్రభుత్వ స్థలానికి ఎసరు అంతా భక్తుల ముందు నేటిధాత్రి ఆవిష్కరించింది... కొండపైకి దారి మూసేయడం దగ్గర నుంచి, రెడ్ పోర్ట్ అక్బర్ ప్రాపర్టీస్ స్థల సమాచారం చెరిపేసుకున్న ఘటన దాకా అడుగడుగునా
జరుగుతున్న కుట్రను వెలుగులోకి తెచ్చింది.

గుడి కూల్చడంతో భక్తుల్లో ఆగ్రహం:

కొంత కాలం క్రితం విగ్రహాన్ని కొండ కిందకు తెచ్చారు. అప్పటి నుంచి ఉద్యమాలు సాగుతున్నాయి. అయినా అవేవీ పట్టించుకోని భూ యజమానులు గుడిని పిలిపించారు. దాంతో భక్తుల్లో అగ్రహం కట్టలు తెంచుకున్నది. ఈ
విషయాన్ని కొంత మంది భక్తులు నేటిధాత్రికి సమాచారం అందించారు.

పీఠాధిపతులు, మఠాధిపతులు ఏం చేస్తున్నారు?

నేటిధాత్రి సంధించిన ప్రశ్నలు:

అప్పటి దాకా భక్తుల మనోభావాల మేరకు వరుస కథనాలు అందించిన నేటిధాత్రి, గుడి పెకిలించారని తెలిసి, హిందూ సమాజం, జై శ్రీరాం అని నినదించేవారు ఎక్కడా? హైందవ సమాజ పరిరక్షకులమని చెప్పుకునే మఠాధి
పతులెక్కడ? పీఠాధి పతులెక్కడ? అవి వదిలి అభయాంజనేయ స్వామి కోసం రాలేరా? అంటూ నేటిధాత్రి ప్రశ్నలు సంధించింది. ఆరెస్సెస్ ఆచూకీ ఎక్కడ అని అడిగింది... భజరంగదళ్ కు బిజెపి మద్దతు పలకదా? భక్తులకు
తోడు రారా! వారికి మద్దతునివ్వరా! అని అక్షర గర్జన చేసింది. దాంతో భక్త జనసందోహంలో కదలక, పీఠాధిపతి, మఠాధిపతుల రాక, గుడి ప్రాంతంలో ధర్నా, గోషామహల్ స్టేడియం లో దీక్ష...దిగివచ్చిన యాజ మాన్యం.
ఎక్కడైతే గుడి వుందో అక్కడే...స్థలం కేటాయించి, భవ్యమైన అభయాంజనేయ స్వామి కోవెల నిర్మాణానికి అంగీకారం తెలిపారు.

నేటిధాత్రికి అభినందనల వెల్లువ

అభయాంజనేయ స్వామి గుడి కోసం ఆది నుంచి పోరాటం చేస్తున్న పల్లపు గోవర్ధన్‌తో పాటు భక్తులు గుడి కోసం అక్షర యజ్ఞం చేస్తున్న నేటిధాత్రిని, ఛీఫ్ ఎడిటర్ కట్టా రాఘవేంద్రరావుకు అభినందనలు తెలిపారు. భక్తుల పోరాటానికి తోడు, నేటిధాత్రి అక్షరాలు తోడై, భక్తుల మనోభావాలకు వేదికై, అభయాంజనేయ స్వామి గుడి ప్రయత్నం విజయవంతమైంది. భక్తుల కోరిక నెరవేరనుంది. గుడి సాకారంలో నేటిధాత్రి ఒక భాగం కావడం ధర్మపరిరక్షణకు కారణం కావడాన్ని అభినందిస్తున్నారు.

నిజానికి అది ఫిల్మ్ నగర్ సొసైటీ భూమి

ప్రస్తుతం వివాదాస్పదమైన భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమి. ఆ భూమిని అసలు ఆ వ్యక్తులు ఎవరో తెలియనంత గోప్యత ప్రదర్శిస్తున్నారు. అసలు ఆ స్థలం వెనుక వున్నది బడా వ్యక్తులు అన్నది అందుతున్న సమాచారం. పైకి కనిపిస్తున్న రెడ్ ఫోర్టు ప్రాపర్టీది కాదని కొందరు అంటున్నారు. అందుకే దానిని దిల్ అనే సంస్థకు డెవలప్మెంట్ కు అప్పగించినట్లు ప్రచారంజరుగుతోంది. తహసీల్దారు కార్యాలయం లోనూ డెక్కన్ కంపెనీ
పేరు మీద స్థలం డెవలప్మెంట్ కు ఇవ్వబడినట్లు రికార్డులున్నట్లు చెబుతున్నారు. అంటే ఎక్కడ దాని వెనకాల వున్న వారి వెల్లడించడం లేదు. అంటే ఇందులోనే అసలు రహస్యం దాగి వుందనేది స్పష్టమౌతోంది.

అసలు సూత్రదారులు వేరు

సహజంగా ఒక స్థలంలో గుడి వుందంటే, అందులో వున్న దైవం పూజలందుకుంటున్న సంగతి తెలిసి కూడా ఆ భూమిని సొంతం చేసుకున్నారంటే మామూలు వ్యక్తులు కాదనేది స్పష్టమవుతుంది. తెలియక ఒక వేళ
అధికారులు ఆ స్థలం కొనుగోలు దారులకు అప్పగించినా సహజంగా ఎవరూ ముందుకు రారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి, వివాదాస్పదమౌతుందని తెలిసిన భూమిని ఎవరు కోరుకుంటారు. అయినా సరే ఎంత దూరమైనా సరే, దేవుడైనా సరే అనుకున్నారంటే ఇంకా ఏదో వుంది. కాలం గడిస్తే గాని అసలు సంగతులు బయటకు రావు. పైకి కనిపించేది ఒకటి... లోలోన జరుగుతున్నది వేరు. షేక్ పేటలోని ఈ స్థలం వెనకాల కూడా మరింత ప్రభుత్వ స్థలం వుంది. మరి అది ఎలా అమ్ముతారు? అన్నదానికి ఎవరి వద్దా సమాధానం లేదు.

ఇండ్లే కట్టించలే...ఇంకేం అభివృద్ధి చేస్తడు

మొదటిపేజి తరువాయి

ఒకప్పుడు గ్యాస్ సబ్సిడీ 250 ఇచ్చేవారు. ఇప్పుడ 40 మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. అన్ని ధరలు పెంచడమే కాకుండా.. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అమ్మీ ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారని తెలిపారు. బీజేపీ నాయకుల్లారా.. బావుల కాడ మోటార్లకు మీటర్లు పెడుతున్నా మన్నందుకు మీకు ఓటేయాలా, దొడ్డు వడ్లు కొనమని రైతు నోట్లో మట్టి కొట్టినందుకు మీకు ఓటేయాలా, మార్కెట్ యార్డులు రద్దు చేస్తున్నందుకు మీకు ఓటేయాలా, నెలనెలా 2 వేలు ఇచ్చిన కేసీఆర్ కు ఓటేస్తారా.. 1000 రూపాయలు సిలిండర్ ధర పెంచిన బీజేపీకి ఓటేస్తారా... న్యాయం వైపు, ధర్మం వైపు ప్రజలు నిలబడాలన్నారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంట్ ఇచ్చింది టీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. హుజురాబాద్ ప్రజల మీద, తెలంగాణ ప్రజల మీద బీజేపీ నాయకులకు ప్రేమ ఉంటే.. పెంచిన ధర 500కు తగ్గించి ఓటు అడగాలన్నారు. పెట్రోలు ధర 50 రూపాయలకు తగ్గించిన తర్వాతే హుజురాబాద్ ప్రజల ఓటు అడగాలని డిమాండ్ చేశారు. ఎకరం దున్నేందుకు ట్రాక్టర్ కూలీ ధర 6 వేల అయిందంటే డీజిల్ ధర పెరగడమే కారణం అన్నారు. కేసీఆర్ హుజురాబాద్ కు కేటాయించిన 4 వేల ఇళ్లలో ఒక్క ఇల్లు కట్టకపోతివి. మేమందరం ఇండ్లు కట్టినం ప్రజలు ఆ ఇండ్లలో తోలినం. మీకు ఎవరికైనా డబుల్ బెడ్ రూం ఇల్లు వచ్చిందా చెప్పండి అని అక్కడికి వచ్చిన ప్రజలను అడిగారు. కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేదని ఒకాయన అడుగుతున్నాడు. కానీ.. ఆయన అడగాల్సింది కేసీఆర్ ను కాదు.. ఈటలను అడగాలన్నాడు. మంత్రిగా ఉన్నప్పుడే ఇండ్లు కట్టించలేని ఈటల రేపేం చేస్తాడని ఎద్దేవ చేశారు. ఇప్పటికే టీఆర్ఎస్ గెలిచిపోయింది.. ఇంకా చాలా మంది చేరారు కాబట్టి.. నీకు డిపాజిట్ కూడా రాదని జోస్యం చెప్పారు. ఒక వేల నీవు గెలిస్తే ప్రతిపక్ష ఎమ్మెల్యేవవుతావు.. అప్పుడు ఇండ్లు కట్టగలవా అని ప్రశ్నించారు. ఒక వ్యక్తికి లాభం చేయడం కోసం 2 లక్షల 29 వేల మంది ఓటర్లు ఎందుకు నష్టపోతారన్నారు. హుజురాబాద్ లో కనీసం మహిళా సంఘాలకు ఒక్క భవనం ఈటల రాజేందర్ కట్టించలేదన్నారు. హుజరాబాద్, జమ్మికుంటలో సౌకర్యాల కల్పన కోసం 70 కోట్లు కేటాయించాం తప్పా.. 57 ఏళ్లు నిండిన వారికి ఫించన్లు ఇప్పించడం తప్పా... మీరు కట్టకుండా వదిలేసిన ఇండ్లను పూర్తి చేసి వారికి ఇచ్చేదుకు ప్రయత్నించడం నా తప్పా.... నేను ఏం తప్పు చేసానని ఈటల రాజేందర్ ఫ్రస్టేట్ అవుతున్నాడు. ఓడిపోతున్నానని తెలిసినప్పుడే ఇలాంటి ఫ్రస్టేషన్ వస్తుందని చెప్పారు. పట్టు జారినప్పుడే మనిషి నోరు జారుతాడని తెలిపారు. నీవు ఎంత రెచ్చగొట్టినా.. మేము మాత్రం ప్రజలకు సేవ చేస్తాం అన్నారు. మీకు సొంత స్థలాల్లో ఇండ్లు కట్టుకునేందుకు డబ్బులు ఇప్పిస్తా. ఈ పని ఎవరితో అవుతుందో ఆలోచించండన్నారు. దున్నపోతుకు గడ్డేసి బర్రెకు పాలిస్తే రావు.. అందుకే టీఆర్ఎస్ కు ఓటేయండి.. మీకోసం పనిచేస్తాం అని హామీ ఇచ్చారు. రెండు కళ్లలాగా కౌశిక్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ మీకు సేవ చేస్తారు. చెరో ఐదు కోట్లు నియోజకవర్గ నిధులు మీకోసం ఖర్చు చేసుకోవచ్చన్నారు. మీరు ఓటేయండి... వచ్చే రెండేళ్లు మీకు సేవ చేస్తాం అన్నారు. మేం చేసినవి చెబుతుంటే.. బీజేపీ వాళ్లు మాయమాటలు చెప్పి ఓటడుగుతున్నారన్నారు. బొట్టుబిల్లలు, మేకపోతులు, మద్యం సీసాలిస్తాం ఓటేయమని అడుగుతున్నాడు. గెల్లు శ్రీనివాస్ కు కడుపులో పేగులు తప్ప.. డబ్బులు లేవన్నారు. 20 ఏళ్లు ఉద్యమం కోసం కష్టపడ్డాడు. మీకు ఆపద వచ్చి అన్నా అంటే.. నేనున్నా... అంటాడు. అంత మంచి వ్యక్తి గెల్లు శ్రీను అన్నారు. కల్లిబొల్లి కబుర్లు కాదు... పనిచేసే వ్యక్తి గెల్లు శ్రీనివాస్ యాదవ్ కే ఓటు వేసి గెలిపించాల్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, ఆరూరి రమేష్, కోరుకంటి చందర్, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధమయ్యేలోపు కరోన ఆగుతుందా..?

మొదటిపేజి తరువాయి



కమిటీ భేటీ నిర్వహించలేదు. జనగామ, కామారెడ్డి, నల్గొండ, ఖమ్మంలో పాజిటివిటీ ఒక శాతానికి పైగా ఉంది. వారంలో నిపుణుల కమిటీ సమావేశం నిర్వహించి మూడో దశ ఎదుర్కొనే ప్రణాళికలను రూపొందించాలి. పిల్లల చికిత్సకు తీసుకున్న వివరాలు సమర్పించాలి. మా ఆదేశాలు అమలు కాకపోతే డీహెచ్, కేంద్ర నోడల్ అధికారి కోర్టుకు రావాలి" అని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 22కి వాయిదా వేసింది.

కౌశిక్‌కు ఎమ్మెల్సీపై నిర్ణయం తీస్కోలేదు

మొదటిపేజి తరువాయి

నెలలుగా లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తన విధులు సక్రమంగా నిర్వహిస్తున్నానని, ఇందుకు రాజ్ భవన్ సిబ్బంది సహకారం ఉందని తెలిపారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని మోదీ, ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్‌గా చేపట్టిన ప్రతి కార్యక్రమానికి మీడియా ఎంతగానో సహకరించిందని, అందుకే తాము ప్రజలకు మరింత చేరువ కాగలినట్లు వెల్లడించారు.కాగా హుజురాబాద్‌కు చెందిన పాడి కౌశిక్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంపై గవర్నర్ తమిళిసై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సామాజిక సేవ చేసే వాళ్లకే ఎమ్మెల్సీ ఇవ్వాలని సూచించారు. కౌశిక్‌రెడ్డి విషయంలో ఆలోచించి నిర్ణయం ప్రకటిస్తానని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై ఆలోచించాలని పేర్కొన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్‌ను వీడి టీఆర్ఎస్‌లో చేరిన పాడి కౌశిక్‌రెడ్డికి గవర్నర్ కోటాలో శాసనమండలికి మంత్రివర్గం నామినేట్ చేసిన విషయం తెలిసిందే.

24గంటల్లో 329 పాజిటివ్ కేసులు

మొదటిపేజి తరువాయి

హైదరాబాద్,నేటిధాత్రి: రాష్ట్రంలో గడిచిన 24గంటల్లో 329 కొత్త కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ బుధవారం తెలిపింది. తాజాగా నమోదైన కేసులతో మొత్తం రాష్ట్రంలో కేసుల సంఖ్య 6,60,471కు పెరిగింది. తాజాగా 307 మంది బాధితులు డిశ్చార్జి అవగా.. ఇప్పటి వరకు 6,51,085 మంది కోలుకున్నారు. వైరస్ బారినపడి 24గంటల్లో ఒకరు మృతి చెందగా.. మరణాల సంఖ్య 3,889కు చేరింది. రాష్ట్రంలో రికవరీ రేటు 98.57శాతం, మరణాల రేటు 0.58శాతంగా ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో 5,497 యాక్టివ్ కేసులున్నాయి. ఇవాళ ఒకే రోజు 78,4231 టెస్టులు నిర్వహించినట్లు ఆరోగ్యశాఖ వివరించింది.

ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఫిజియోథెరపిస్టులను నియమించాలి

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ రాష్ట్ర అధ్యక్షులు

హైదరాబాద్,నేటిధాత్రి: బిర్లా ఆడిటోరియంలో ఘనంగా ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సంబరాలు ఫీజైన్ ఆర్గనైజేషన్ డాక్టర్ శంకర మఠం ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫిజియోథెరపీ డాక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఈ ఆధునిక ఫిజియోథెరపీ వైద్యం పట్టణాలకే పరిమితం అయింది. సామాన్యులకు, గ్రామీణులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పక్షవాతము ,నడుము నొప్పి, మెడ నొప్పి, కాళ్లు చేతులు లాగడం, చిన్న పిల్లల ఎదుగుదల లోపించడం ఎన్నో రకాల దీర్ఘకాల వ్యాధులకు ఫిజియోథెరపీ ద్వారా నయం చేయబడును. ఫిజియోథెరపీ చట్టం ప్రకారము ఆరోగ్య కేంద్రంలో ఫిజియోథెరపీ వైద్యుల అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఫిజియోథెరపిస్టులను నియమించి సామాన్యుల ఆరోగ్య జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు తోడ్పాటు చేయాలి. రాష్ట్రంలో 17 వేల మంది ఫిజియోథెరపీ వైద్యులు 33 జిల్లాలలో వైద్యము అందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 500 కోట్లు కేటాయించి పరికరాలను సమకూర్చి, వైద్యులను నియమించి గ్రామీణ, సామాన్య ప్రజలకు ఫిజియోథెరపీ వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మెడికల్ బోర్డ్ మెంబర్ డాక్టర్ సంతోష్, డెక్కన్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిత్య, డిడిహెచ్

ప్రిన్సిపాల్ డాక్టర్ అపర్ణ, నిమ్స్ కాలేజ్ డాక్టర్ నవీన్ ,అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రాము, అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రకాష్, కోశాధికారి డాక్టర్ శివరామకృష్ణ ,మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ వాణి ,ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ క్రాంతి, రాష్ట్ర నాయకులు డాక్టర్ శ్రీనివాస్ , హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ప్రకాష్, వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సురేష్ వివిధ జిల్లాల అధ్యక్షులు మరియు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ఫిజియో థెరపిస్టులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఏం సాధించారు

మొదటిపేజి తరువాయి

చేశారు. ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ మధ్య ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల గురించి చర్చ జరిగిందని.. అక్కడ ఎంఐఎం ఎన్ని చోట్ల పోటీ చేయాలనే అంశంపై చర్చించినట్లు చెప్పారు. మోదీ, కేసీఆర్ మిలాకత్‌కు బండి సంజయ్, ఈటల రాజేందర్ బలికాక తప్పదని రేవంత్ వ్యాఖ్యానించారు. సంజయ్, ఈటల ఎంత తిరిగినా ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం గురించి రాహుల్‌తో చర్చించినట్లు రేవంత్ తెలిపారు. తెలంగాణలో తరచూ పర్యటించాలని రాహుల్‌ను కోరినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 9 నుంచి సభ్యత్వ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు.

సెక్రటేరియట్ ముందే రైతుల బైఠాయింపు

మొదటిపేజి తరువాయి

చేసేందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. దీంతో ఇదే ప్రాంతంలో తమ దీక్షను కొనసాగించాలని నిర్ణయించినట్లు భారతీయ కిసాన్ యూనియన్ నేత రాకేష్ టికాయిత్ స్పష్టం చేశారు.ఇదిలాఉంటే, గత నెల 28న కర్నాల్‌లో రహదారిని దిగ్బంధం చేసిన రైతులపై పోలీసులు లాఠీఛార్జి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఓ రైతు ప్రాణాలు కోల్పోయాడని, అందుకు బాధ్యుడైన ఆయుష్ సిన్హాను విధుల నుంచి తొలగించాలని కర్షక నేతలు డిమాండ్ చేశారు. ఇందుకు మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కర్నాల్‌లో జరిగిన కిసాన్ మహాపంచాయత్ కోసం తరలివచ్చిన వేల మంది రైతులు జిల్లా ప్రధాన కార్యాలయాలున్న మినీ సచివాలయానికి ర్యాలీగా వెళ్లి ముట్టడించారు. ఆ సమయంలోనూ వారిపై పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయమై బుధవారం కూడా జిల్లా అధికారులు మరోసారి చర్చలు జరిపినప్పటికీ రైతుల డిమాండ్లు నెరవేరకపోవడంతో కర్షక నేతలు నిరసన కొనసాగిస్తున్నారు. హరియాణా ప్రభుత్వం తమ డిమాండును నెరవేర్చేవరకూ అక్కడి నుంచి కదలబోమంటూ బైఠాయించారు.

డివిజన్ కమిటీల ఏన్నిక

వర్ధన్నపేట,నేటిధాత్రి: శాసన సభ్యులు ఆరూరిరమేష్ ఆదేశాల మేరకు బుధవారం మునిసిపాలిటీ పరిధి లోని 1వ, 2వ,3వ డివిజన్ లలో డివిజన్ కమిటీ,అనుబంధ సంఘాల కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మునిసిపల్ ఛైర్మన్ ఆంగోతు అరుణ, వైస్ చైర్మన్ కో మాండ్ల ఎలేందర్ రెడ్డి మరియు ఎన్నికల కమిటీ సభ్యులు కౌన్సిలర్స్ తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ,తోటకురి రాజమణి, పాలకుర్తి సారంగపాణి, సిలివెరు కుమారస్వామి, పూజారి రఘు, మొహమ్మద్ అన్వర్, మైస రాము,మార్త సారంగపాణి, అనిమిరెడ్డి శ్యం సుందర్ రెడ్డి, గుజ్జ వీరారఘవరావు, తోటకూరి శ్రీధర్ పాక సుజాత, పెద్దబోయిన దేవేంద్ర, తిరుపతి సురేష్, కొండేటి భాస్కర్,డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

1వ డివిజన్:-
1.జాగిళ్ళ వీరాస్వామి (అధ్యక్షుడు)
2.ఆరెల్లి నాగార్జున(ప్రధాన కార్యదర్శి)
2వ డివిజన్:-
1.షేక్ రఫీక్(అధ్యక్షుడు)
2.గడ్డం సంతోష్ (ప్రధాన కార్యదర్శి)
3వ డివిజన్:-
1.కొండేటి సుధాకర్(అధ్యక్షుడు)
2.గబ్బేట బాబు(ప్రధాన కార్యదర్శి)లను ఏన్నుకున్నారు.

3.37లక్షల టీచర్లకు వ్యాక్సిన్

మొదటిపేజి తరువాయి

హైదరాబాద్,నేటిధాత్రి: రాష్ట్రంలోని ప్రైవేట్, ప్రభుత్వ టీచర్లకు వందశాతం వ్యాక్సినేషన్‌ను లక్ష్యంగా పెట్టుకున్న అధికారులు ఇప్పటి వరకు 3.37 లక్షల మందికి వ్యాక్సినేషన్ వేశారు. మిగతా వారందరికీ ఈ నెల 10లోపు పూర్తి చేసేందుకు అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లోని టీచర్లు, సిబ్బంది అంతా వ్యాక్సిన్లు వేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నెల 10లోపు వందశాతం వ్యాక్సినేషన్‌ను చేరుకోవాలని ఆదేశించింది.కనీసం సింగిల్‌డోస్ వ్యాక్సిన్ అయినా వేయించుకోవాలని చెప్పింది. రాష్ట్రంలో ప్రభుత్వ ం, ప్రైవేట్ పాఠశాలలను కలుపుకుంటే మొత్తంగా 3.74లక్షల మంది టీచర్లు, సిబ్బంది ఉండగా.. వారిలో ఇప్పటి వరకు 3.37 లక్షల మందికి టీకాలు వేశారు. అయితే, మిగిలిన 40వేల మందిలో కొంత మంది గర్భిణులు, బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధుల బారినపడ్డ వారున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.వీరిని మినహాయించి మిగతా వారందరికీ వ్యాక్సిన్లు వేసి 100శాతం లక్ష్యాన్ని చేరుకుంటామని అధికారులు తెలిపారు.

డివిజన్ కమిటీ ఎన్నిక

వరంగల్ నేటిధాత్రి: వరంగల్ పశ్చిమ నియోజిక వర్గంలోని 7 డివిజన్ బుధవారం డివిజన్ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా రాష్ట్ర



నాయకులు తాళ్ళపల్లి జనార్ధన్ గౌడ్ వచ్చారు. డివిజన్ అధ్యక్షునిగా కొండా శ్రీనివాస, అధ్యక్షులుగా తోట సారంగం, ప్రధాన కార్యదర్శి మందా రాజశేఖర్ ఉపాధ్యాక్షులుగా గాదాసి శ్రీను, సాంబరాజు,సురేష్ బట్టీర వేణు,ఆనుల విజయ,నిఆర్గనైజింగ్ సెక్రటరీ,రావుల రాజు,శ్రీరాములు సుదర్శన్,కనుకుంట్ల శ్రీనివాన్,ఏంజీల శ్రీనివాన్ ఎన్నికయ్యారు.మహిళా అధ్యక్షురాలుగా నాయిని నిసరస్వతి ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ శ్రీనివాస్ అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటిధాత్రి

జిల్లాల అనుబంధం

గురువారం 09-09-2021

అయ్యా కలెక్టర్ మాపై కరుణించండి

- పెద్ద మొత్తంలో సరస్వతి మ్యారేజ్ బ్యాక్ వాటర్‌తో ముంపుకు గురైన పంటలు.
- మొదటిసారికి మోక్షం లేదు మరి రెండోసారి అయితే బతుకు దు ఎట్లా..!
- బ్యాక్ వాటర్ తో 35.8 హెక్టార్ల పంట నష్టం, జిల్లా కలెక్టర్ తక్షణమే ముంపుకు కగురైన పంటలకు నష్టపరిహారాలు అందించాలి.బాధితులు.

మహాదేవపూర్,నేటిధాత్రి: మహదేవపూర్ మండలం లోని గోదావరి పరీవాహక గ్రామాలు అలాగే సరస్వతి బ్యారేజ్ తో పాటు లక్ష్మీ మ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా భారీగా పంట నష్టం తో పాటు మూడు గ్రామాలు బ్యాక్ వాటర్ రావడం వలన ప్రమాద గడియల్లో కొనసాగడం జరుగుతుంది. తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలో ఏర్పాటై ఉన్న రెండు మ్యారేజ్ లు అలాగే గోదావరి వరద నీటి ప్రవాహం తో ఆయా గ్రామాలు ప్రమాద పరిస్థితి ఉంటుందన్న సంకేతాలు బలంగా ఉన్నప్పటికీ ముందస్తు చర్యలు చేపట్టి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం అధికార యంత్రాంగం విఫలమైందని స్పష్టంగా అర్థం అవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులనుంది తుఫాను ప్రభావం వల్ల ఎడతెరపు లేకుండా కురుస్తున్న టువంటి వర్షాల కారణంగా భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ లక్ష్మీ మ్యారేజ్ తో పాటు అన్నారం సరస్వతి బ్యారేజ్ లలో భారీగా వరద నీరు రావడంతోహా 80 గేట్లను ఎత్తి వేయడం జరిగింది. పెద్ద ఎత్తున నీళ్లు విడుదల కావడంతో బ్యాక్ వాటర్ ఎక్కువై గ్రామాల ముంపుకు గురయ్యే పరిస్థితి కి దారి తీసింది.

అయ్యా కలెక్టర్ మాపై కరుణించండి.:

మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాల కు ఆనుకొని ఉన్న గ్రామాలతోపాటు మండల మండలంలోని ప్రాజెక్టులకు సమీపంలోని గ్రామాల ప్రజలు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన వీళ్ళ ఎకరాల పంటలను నష్టపోయిన ప్పటికీ అధికారులు మాత్రం పంట నష్ట పరిహారం అందించకపోవడంతో రైతులు పంట సాగు కై ఎన్నో ఇబ్బందులకు గురవుతూ నివాస భూములను వారికి ఉన్న వ్యవసాయ భూముల ను విక్రయాలు తాకట్టు పెడుతూ మిగతా భూమిలో వ్యవసాయం చేసుకునే దుస్థితి కలిగి ఉన్నప్పటికీ పంట నష్టపరిహారం మాత్రం రైతులకు అందకపోవడంతో రైతుల పై జిల్లా కలెక్టర్ కరుణించి నష్టపరిహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ముంపుకు గురైన ప్రాంతాలకు సందర్శించాలని గ్రామాల ప్రజలు కలెక్టర్ ను కోరుతున్నారు.

పెద్ద మొత్తంలో సరస్వతి మ్యారేజ్ బ్యాక్ వాటర్ తో ముంపుకు గురైన పంటలు:

నాలుగు రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా తుఫాను కారణంగా కురుస్తున్న వర్షాల వలన పెద్ద ఎత్తున గోదావరిలో వరద నీరు చేరడం మెడిగడ్డ బ్యారేజ్ తోపాటు లక్ష్మి బ్యారేజ్ కు సంబంధించిన గేట్లను తీయడం తో లక్ష్మీ మ్యారేజ్ తో పాటు సరస్వతి బ్యారేజ్ మానుకొని ఉన్న పంటలో పెద్ద మొత్తంలో బ్యాక్ వాటర్ రావడం వలన భారీ ఎత్తున పంట నష్టం పాటించడం జరిగింది. సరస్వతి బ్యారేజ్ కు ఆనుకొని ఉన్న అన్నారం మద్దులపల్లి సంద్ర పల్లి పలుగుల కుంట్లం గ్రామాలకు సంబంధించిన ఎనిమిది వందల ఎకరాలకు పైచిలుకు వరి మరియు పత్తి సాగు పొలాల మరియు చేను లో భారీ ఎత్తున వరద నీరు రావడంతో పూర్తిస్థాయిలో వంటలు నీటి పాలై చూస్తుండగానే వందల ఎకరాల వంటలు నీటిలో తేలడం జరిగింది. సరస్వతి బ్యారేజ్ అనుకుని ఉన్న గ్రామాలకు సంబంధించిన పంటలు లక్ష్మీ మ్యారేజ్ కన్నా ఎక్కువ మోతాదులో పంటలు బ్యాక్ వాటర్ కు గురై నష్టపోవడం జరిగింది. అన్నారం గ్రామ పరిధిలోని పది గ్రామాల్లో ఎక్కువ శాతం వరి అలాగే పత్తి పంటలు బ్యాక్ వాటర్ లో మునిగి పోవడం తో రైతులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది.

మొదటిసారి కి మోక్షం లేదు మరి రెండోసారి అయితే బతుకు దు ఎట్లా..!

మండలంలోని రైతులకు పంటలు పండి చేతికి వచ్చే వరకు వారికి ఒక సవాలుగా మారిందని చెప్పవచ్చు. ఎందుకంటే రైతు కు పంటలకు నీరు ఎంతో అవసరం ఉన్నప్పటికీ చేతికి వచ్చిన పంట అలాగే మొక్కలు నాటి ప్రారంభించిన పంటలు పండి పంటను విక్రమ్ చేసుకోవడం ఇప్పుడు మాత్రం రైతులకు కత్తి మీద సామే అన్నట్టు అయిపోయింది. రవి సీజన్ అయినా ఖరీఫ్ సీజన్ అయినా ఒకే ప్రధాన సమస్య గోదావరి నీరు పంటలకు ఉపయోగపడుతుందని ఆరు కాలం పంటలు పండించుకోవడానికి ప్రాజెక్ట్ ఉపయోగపడుతుందని కలలుగన్న ఆ రైతులకు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ఈ శాపంగా మారింది. ప్రతి ఏటా రెండు పంటలు కుంటలు చెరువుల నీటితో వొడ్డు ఎక్కించుకునే మా పంటలు పండుతాయా అనే ఒక ప్రశ్న రైతుల మనసుల్లో ముక్కల్లో నాటుకుపోయింది. ఎంతో కష్టపడి అప్పుడు సప్పు తీసుకో వచ్చి భూమిలో మొక్కలు నాటే రైతుకు బ్యాక్ వాటర్ పచ్చని పంటల్లో చిచ్చు రేపుతోంది ఇలా ప్రతి సంవత్సరంలో తుఫాను కారణంగా లేదా వర్షాకాలం కురిసిన వర్షాల వల్ల గోదావరిలో వరద ప్రభావం ఎక్కువ కావడం లక్ష్మీ సరస్వతి గేట్లను ఎత్తివేయడం గేట్లు ఎత్తివేయడంతో గోదావరిలో కలవకుండా నీరు తిరిగి వచ్చి సమీప పంటపొలాల్లో కి పెద్ద మొత్తంలో చేరడం వేల ఎకరాల్లో పంటలను బ్యాక్ వాటర్ లో మునిగిపోయి లక్షల రూపాయలను రైతులకు నష్టం వాటిల్లడం గత నాలుగు సంవత్సరాల నుండి రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతుంది అని చెప్పడంలో ఎలాంటి నిస్సందేహం పడాల్సిన అవసరం లేదు ఎందుకంటే జూలై నెల 19వ తేదీ నుండి 24వ తేదీ లోపు కురిసిన భారీ వర్షాల కారణంగా గోదావరిలో పెద్దఎత్తున వరద రావడం శ్రీశైలం ప్రాజెక్టు గేట్లను సైతం పెరగడంతో మరింత వరద నీరు గోదావరిలో చేయడం వలన లక్ష్మి బ్యారేజ్ కు సంబంధించిన 90 గేట్లను ఈ తీయడం జరిగింది. ఆ సమయంలో లో మ్యారేజ్ కు ఆనుకుని ఉన్న అన్నారం తో పాటు అంబటిపల్లి బొమ్మ పూర్ ఎల్ కేశ్వరం తో పాటు అన్నారం సమీపంలోని పది గ్రామాల్లో సైతం పన్నెండు వందల ఎకరాల వంటలు బ్యాక్ వాటర్ చేరి రైతులకు అపార నష్టం కలిగించిది. ఇక రెండు నెలల వ్యవధిలోనే మరోసారి తుపాను కారణంగా పెద్ద ఎత్తున వర్షాలు కురవడం ఫిదా విధిగా గోదావరిలో పెద్దఎత్తున వరద రావడం తిరిగి మండలంలోని ప్రాజెక్టుకు ఆనుకుని ఉన్న 20 గ్రామాలకు సంబంధించిన పంట పొలాల్లో పెద్ద ఎత్తున ప్రాజెక్టు బ్యాక్ వాటర్ చేరి లక్షల రూపాల్లో రైతులకు ఆర్థిక నష్టాన్ని తీసుకువచ్చిన బ్యాక్ వాటర్ గతంలో జరిగిన నష్టాన్ని ఇప్పటివరకూ అధికారులు సర్వే చేసి చేతులు దులుపుకోవడం మాత్రమే చేయడం జరిగింది పెద్ద ఎత్తున నష్టం వాటిల్లే రైతులు దీంతో ఇబ్బందులకు గురై తిరిగి పంటలను వేసుకున్న క్రమంలో మరోసారి బ్యాక్ వాటర్ చేరి రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఈ బ్యాక్ వాటర్ పై ఇప్పటివరకు అధికారులు దీనికి పరిష్కారం చేయకుండా గాలికి వదిలి పెట్టి బ్యాక్ వాటర్ టు ప్రతియేటా రెండు పంటలను నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం ఆదుకోవడం స్థానిక అధికారులు జిల్లా కలెక్టర్ సైతం మొదటి సారి నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు నష్టపరిహారం అందించే విషయంలో చర్యలు తీసుకోకపోవడం రైతుల పట్ల ప్రభుత్వం మరియు జిల్లా అధికార యంత్రాంగం కావాలని రైతుల పట్ల వివక్షత చూపుతుందని బాధిత రైతులు ఆవేదనకు గురవుతున్నారు.

బ్యాక్ వాటర్ తో 35.8 హెక్టార్ల పంట నష్టం,జిల్లా కలెక్టర్ తక్షణమే ముంపుకు కగురైన పంటలకు నష్టపరిహారాలు అందించాలి.బాధితులు:

మండలంలోని దరిదాపు 20 గ్రామాలకు సంబంధించిన రైతుల పెద్ద ఎత్తున పంటలు లక్ష్మీ మరియు సరస్వతి మ్యారేజ్ ఇలా బ్యాక్ వాటర్ తో మండలంలో 1200 పైచిలుకు పంట పొలాలు గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా బ్యారేజ్ గేట్లను ఎత్తివేయడంతో జూలై నెలలో మొదటిసారి తో పాటు ప్రస్తుతం ముంపుకు గురైన పంటలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ముంపు ప్రాంతాలను పరిశీలించి వాటికి సంబంధించిన వ్యవసాయ మరియు రెవిన్యూ అధికారులకు తక్షణమే పంట సర్వేను చేయించి నష్టపరిహారం అందించాలని ఒకే సంవత్సరంలో కేవలం మూడు నెలల వ్యవధిలోనే రెండుసార్లు పంటలను నష్టపోయి తిరిగి పంటలను పండించుకునే స్తోమత ఇక తమకు లేదని ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందిస్తేనే పంటలు వండించుకుని జీవించే స్థితి వచ్చిందని లేకుంటే మా బతుకులు బజారున పడతాయని జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య మండలంలోని రైతుల పట్ల కరుణించి రెండు పంటల నష్ట పరిహారం సాధ్యమైనంత త్వరలో అందించాలని బాధిత రైతులు కలెక్టర్ వేడుకుంటున్నారు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మాలకొండయ్య

డెస్క్,నేటిధాత్రి: ప్రస్తుతం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జోగులాంబ గద్వాల జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మాలకొండయ్య అన్నారు. రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య వైద్య సిబ్బందికి వ్యాధుల పట్ల అవాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల అరోగ్య ముపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. వీధులు, పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ఆయన వ్యాఖ్యానించారు. దోమలకు స్థావరాలను లేకుండా చూడాలని ఆయన మాట్లాడుతూ చెప్పారు. నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో పర్యటించి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని ఆయన అన్నారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నుండి మలేరియా, డెంగీ చికెన్ గున్యా తదితర వ్యాధులు రావడానికి గల కారణాలు, వాటి నివారణ చర్యలుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తగు చర్యలు, సలహాలు సూచనలు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలనిఆయన మాట్లాడుతూ చెప్పారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ జయప్రకాశ్, హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఏ ఎన్ ఎమ్ లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

భద్రకాళి బండ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ ,నేటిధాత్రి: తూర్పులో వరద సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు..ఈ రోజు ఇరిగేషన్ ఎస్.ఈ సుదాకర్ రెడ్డి మరియు అదికారులతో కలిసి ఎమ్మెల్యే నరేందర్ భద్రకాలి బండ్ వద్ద వరద పరిస్థితిని పరిశీలించారు..వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వరద నీరు వచ్చే దారులన్ని భద్రకాళి వైపే ఉన్నందున పక్కా ప్రణాళికతో చర్యలు చేపట్టాలని అదికారులతో చర్చించారు..175 కోట్లతో వరద నీటి కాలువల నిర్మాణం చేపడుతున్నట్టు ఎమ్మెల్యే నరేందర్ తెలిపారు. .ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కే.టీ.ఆర్ వరంగల్ కు వరద నీటి ముంపు సమస్య లేకుండా చేసేందుకు అత్యదిక సంఖ్యలో నిదులు కేటాయిస్తున్నారన్నారు..భవిష్యత్ లో ముంపు సమస్య తలెత్తకుండా శాశ్వత ప్రాతిపదికన పరిష్కారం చేపడుతు న్నామని, పనులు వివిద దశల్లో ఉన్నాయని వర్షాల నేపద్యంలో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు..ఈ కార్యక్రమంలో కార్పోరటర్ గందె కల్పన నవీన్,ముఖ్య నాయకులు, అదికారులు పాల్గొన్నారు..

రాజకీయ విమర్శలు మాని వరద బాధితులను ఆదుకోండి

- రాష్ట్రంలో వర్షాలు దంచి కొడుతున్నయి.
- నగరాలు పట్టణాలు గ్రామాలు సైతం వరద నీటిలో మునిగి తెలుతున్నాయి.
- వరద సాయం బదులు రాజకీయ విమర్శలు దేనికి సంకేతం.
- వరద బాధితులకు సహాయం కావాలి...రాజకీయ విమర్శలు కాదు.
- పాలకులు సహాయంపై దృష్టి పెట్టి విమర్శలు మనాలి.
- టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సాదిక్ పాలకులకు సూచన.

డెస్క్,నేటిధాత్రి: గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా దంచి కొడుతున్నాయని వర్షాలకు నగరాలు పట్టణాలు గ్రామాలు సైతం వరద నీటితో మునిగి తెలియాడుతున్నాయని ప్రజలు అనేక ఇబ్బందులు పాలౌతున్నారని ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రాజకీయ నాయకులు తీరిగ్గా విమర్శలు చేసుకోవడం భదాకారమని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సాదిక్ ఒక ప్రకటనలో నాయకుల విమర్శలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా వర్షాలు కురుస్తున్నాయని కుంటలు చెరువులు కాలువలు పొంగిపొర్లుతున్నాయి ని గుర్తు చేస్తూ నగరాలు పట్టణాలు గ్రామాలు సైతం వరద నీటిలో తెలియాడుతున్నాయని వరద బాధితులకు సహాయం అందించడంలో పాలకులు దృష్టి పెట్టాలని విమర్శలకు తావివ్వకుండా చూడాలని కోరారు. ప్రస్తుతం రాజకీయ నాయకులకు విమర్శలు చేసుకొనే సమయం కాదని గుర్తు చేస్తూ వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా వుండే ప్రదేశంలో ఉంచి సహాయ సహకారాలు అందించే భరోసా కల్పించాలని కోరారు. వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న సందర్భంలో గ్రామాల్లో ఇప్పటికి పాత తరం మట్టి ఇండ్లు ఉన్నాయని గుర్తు చేస్తూ వాటినుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయం అందించాలని కోరారు అలాగే పాత ఇండ్లు కూలిపోయిన వారికి గుర్తించి నష్ట పరిహారం చెల్లించాలని సాదిక్ ఈ సంధర్భంగా గుర్తు చేశారు.

దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

- ఇంజనీరింగ్ విభాగంలో పదోన్నతులు పూర్తి చేయాలి
- పదోన్నతులు పొందిన డిపిఓలు, ఎంపీడీఓలకు ఖాళీలను బట్టి వెంటనే పోస్టింగులివ్వాలి
- కారోబార్‌లు, పంపు మెకానిక్‌ల సమస్యలను పరిష్కరించాలి
- ఉన్నతాధికారులను ఆదేశించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

హైదరాబాద్,నేటిధాత్రి: ఇటీవలి భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ శాఖ రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఉన్నతాధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖలోని పలు అంశాల మీద మంత్రి, హైదరాబాద్ లోని మంత్రుల నివాస సముదాయంలోని తన క్యాంపు కార్యాలయంలో సంబంధిత ఉన్నతాధికారులతో బుధవారం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలోని పదోన్నతులు, పోస్టింగులు, ఇటీవల పదోన్నతులు పొందిన డిపిఓలు, ఎంపిడీఓలకు పోస్టింగులు, కారోబార్ లు, పంపు మెకానిక్ ల సమస్యలు వంటి పలు అంశాలపై మంత్రి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగానే దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే మంజూరైన పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. పంచాయతీరాజ్ శాఖలో ఇప్పటికే చేపట్టిన పదోన్నతులు పొందిన 57మంది డిపిఓలు, ఎంపిడిఓలకు ఖాళీలను బట్టి పోస్టింగులు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే ఇంజనీరింగ్ విభాగంలోని ఇంజనీర్లకు పదోన్నతులు కల్పించాలని, ఇందుకు సంబంధించిన నివేదికలు సిద్ధం చేయాలని మంత్రి చెప్పారు. కారోబార్ లు, పంపు మెకానిక్ లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిశీలించి, నిబంధనలకు లోబడి వెంటనే వాటిని పరిష్కరించాలని మంత్రి అధికారులకు చెప్పారు. మిగిలి ఉన్న అతి కొద్ది వైకుంఠ ధామాలు, డింపింగ్ యార్డులను సాధ్యమైనంత తొందరలో పూర్తయ్యే విధంగా చూడాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రితోపాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్ ఇన్ చీఫ్ సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

జోన్ సోషల్ అవార్డుల ప్రధానోత్సవం

సిద్దిపేట,నేటిధాత్రి: సెప్టెంబర్ 08:సిద్దిపేట వాసవి వనిత క్లబ్ జోన్ సోషల్ సందర్భంగా అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు ప్రిసైడింగ్ ఆఫీసర్ గ జోన్ చైర్మన్ పుల్లూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్ గెస్ట్ ఆఫ్ హానర్ గా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజర్ కుర్తివాడ రాజేంద్ర హాజరైయ్యారు.ఈ సందర్భంగా గంప శ్రీనివాస్ కుర్తివాడ రాజేందర్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశానుసారం జోన్ సోషల్ కార్యక్రమం సందర్భంగా జోన్ చైర్మన్ పరిధిలో ఉన్న క్లబ్లకు వాసవి క్లబ్ సిద్ధిపేట వాసవి వనిత క్లబ్ సిద్ధిపేట చేసిన సేవలకు గుర్తింపుగా జోన్ చైర్మన్ అవార్డులను క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి పి ఆర్ ఓ లకు అవార్డులివ్వడం అభినందనీయమని ఈ అవార్డులు ఇవ్వడం వలన వాసవి క్లబ్ వనితా క్లబ్ కి మరింత బాధ్యత పెరిగి ఇంకా మంచి కార్యక్రమాలు చేసి జిల్లాలో మరిన్ని అవార్డులు తీసుకోవాలని క్లబ్ సభ్యులకు సూచించారు. వాసవి వనిత క్లబ్ సేవా కార్యక్రమాలు ఇంటర్నేషనల్ స్థాయిలోని మంచి గుర్తింపు గా సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు క్లబ్బుల కార్యవర్గాన్ని అభినందిస్తున్నానమనీ అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు కైనా వాసవి క్లబ్ ముందుండి సేవ చేస్తున్నారంటే సిద్దిపేట క్లబ్ లే అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు గంపా శ్రీనివాస్ అడిషనల్ ట్రెజర్ కుర్తివాడ రాజేందర్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ పుల్లూరి శ్రీనివాస్ గంప కృష్ణమూర్తి మంకాల నవీన్ కుమార్ వాసవి క్లబ్ అధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులఎన్నిక

కొడకండ్ల: జనగామ నేటి ధాత్రి, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని రామేశ్వరం గ్రామ, యూత్ నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడిగా బాదావత్ సుమన్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గువ్వ నరేష్, ఉపాధ్యక్షుడిగా ఉద్గురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నర్రా మహేష్, యాకన్న, సలహాదారు బచ్చుపల్లి ఎల్లాజీ నియమితులయ్యారు. అలాగే గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బానోతు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ధరావత్ శ్రీకాంత్,బానోతు యాకన్న, ప్రధాన కార్యదర్శి భూక్యా బాలాజీ, గ్రామ ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా బాలాజీ, గుగులోతు నరసింహ, వీరన్న నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయకులు మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో జనగామ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి జంగా రాఘవరెడ్డి ఆదేశాల మేరకు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలనే సంకల్పంతో పనిచేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని, ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా పోరాటాలు చేయాలని నూతనంగా ఎన్నికైన గ్రామ, యూత్ కమిటీలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ నరసయ్య, కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు మసురం రవీందర్, ప్రధాన కార్యదర్శి పసునూరి రాజు, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు ధర్మవరపు బిక్షపతి, రామేశ్వరం ఉపసర్పంచ్ దుర్గయ్య ,మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు రాహుల్ నాయక్, రాము నాయక్, గ్రామనాయకులు, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శానిటైజర్లు పంపిణీ చేసిన అధ్యక్షుడు

నేరేడుచెర్ల,నేటిధాత్రి: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కోవిడ్ నియంత్రణలో భాగంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో శానిటటైజర్లతో పాటు బాత్రూం శుభ్రపరిచే లిక్విడ్ లను ప్రధానోపాధ్యాయుడు ఎల్ శ్రీనివాస రావు కి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పాఠశాలలో కరోనా నిబంధనలతో పాటు పరిశుభ్రత ఉండాలనే ఉద్దేశ్యంతో దాత నూకల సందీప్ రెడ్డి ముందుకు వచ్చి శానిటైజర్లను, బాత్రూం లిక్విడ్స్ లను అందజేయడం సంతోషంగా ఉందని, ఇలాగే పాఠశాల అభివృద్ధి కొరకు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ల బచ్చలకురి ప్రకాష్, రానపంగు నాగయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ శ్రీను, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాందిపాటి నర్సింహ, బ్లాక్ జనరల్ సెక్రటరీ జంగిలి వెంకన్న, అమరారాపు శ్రీరాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా రవి

నర్మెట: జనగామ .నేటిధాత్రి, తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి మరియు తెరాస వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రమైన నర్మెట గ్రామంలో మంగళవారం సర్పంచ్ల ఫోరం మండలాధ్యక్షుడు ఆమెడపు కమలాకర్ రెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు పెద్ది రాజిరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా టీఆర్ఎస్ పార్టీ గ్రామ, యూత్,బీసీ,ఎస్సీ,మహిళ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీలలో నర్మెట గ్రామ అధ్యక్షులు గా నక్కల రవి యాదవ్,ఉపాధ్యక్షులుగా గోపగోనీ నరేష్, కార్యదర్శి గా చిర్ర మహిపాల్రెడ్డి ,యూత్ అధ్యక్షులుగా కల్లూరి గణేష్, బీసీ సెల్ అధ్యక్షులుగా గోపగోని సతీష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా పల్లె ప్రభుదాస్, మహిళా అధ్యక్షురాలుగా ప్రజ్ఞాపురం లక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నిక అయినటువంటి అధ్యక్షులు, సభ్యులు పార్టీ మరింత బలపడేందుకు అన్ని వేళలా అహర్నిశలు పని చేయాలన్నారు. నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైనటువంటి నక్కల రవి మాట్లాడుతూ తెరాస పార్టీ పక్షాన నాపై నమ్మకం ఉంచి నన్ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు పార్టీ ఇన్చార్జిలకు, పెద్దలకు కార్యకర్తలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ కార్యదర్శిగా అజయ్ నియామకం

చిట్యాల నేటిదాత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన గోల్కొండ అజయ్ ని చిట్యాల నగర కార్యదర్శి గా నియమించినట్లు ఏబీవీపీ ఒక ప్రకటనలో తెలియజేసింది గతంలో అజయ్ చిట్యాల జూనియర్ కళాశాల అధ్యక్షులుగా మరియు సోషల్ మీడియా ఇన్చార్జిగా పని చేశారు ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ నాకు నగర కార్యదర్శి గా బాధ్యతలు అప్ప గించిన బిజెపినాయకులకు ఏబీవీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలి యజేశారు విద్యార్థుల సమస్యల పట్ల అనునిత్యం పోరాడుతానని ఈ సందర్భంగా అజయ్ అన్నారు.

పాకాలసరస్సు మత్తడివద్ద ప్రత్యేకపూజలు

- రెండు పంటలకు సరిపడా సమృద్ధిగా సాగు నీరు
- హర్షం వ్యక్తం చేస్తున్న పాకాల ఆనకట్టు రైతన్నలు

ఖానాపురం నేటిధాత్రి, గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఖానాపూర్ మండలం పాకాల సరస్సు మత్తడి పోస్తున్న శుభ తరుణంలో నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మత్తడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షానికి పాకాల సరస్సు మత్తడి పడడం ఎంతో శుభ పరిణామం.ఈ సందర్భంగా సరస్సు వద్ద ప్రత్యేక పూజలను ప్రజాప్రతి నిధులతో కలిసి నిర్వహించడం జరిగింది.పాకాల ఆయకట్టు కింద ఉన్న వేలఎకరాలకు సమృద్ధిగా, ఈ సరస్సు ద్వారా సాగు నీరు అందుతుంది.రెండు పంటలకు సరిపడా సాగు నీరు అందుతున్న సందర్భంగా రైతన్నలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.అనంతరం నిండు కుండలా మారిన పాకాల సరస్సు మత్తడిని పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్,ఎంపిపి ప్రకాష్ రావు, వైస్ ఎంపీపీ ఉమా ఉపేందర్ రెడ్డి, సర్పచ్ కవిత రవి,జెడ్పిటిసి, మండల పార్టీ అధ్యక్షులు వెంకట నర్సయ్య,ఎంపిటిసి, సర్పంచ్లు ఆర్ఎస్ఎస్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బండి వెంకన్న, గ్రామ పార్టీ కార్యదర్శి సంపత్, యూత్ అధ్యక్షులు నాగరాజు, నాయకులు తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల సందర్శన

రాజన్న సిరిసిల్ల జిల్లా నేటిదాత్రి సెప్టెంబర్8 ఇల్లంతకుంట మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలను సందర్శించారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాను కవ్వం వల్లి సత్యనారాయణ సూచనల మేరకు ఈరోజు దళిత గిరిజన ఆత్మగౌరవ సభ ను పొత్తూరు మరియు నర్సక్క పేట గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు తిరగడం వివరించ డం జరిగినది ప్రతి దళిత కుటుంబం గడపగడపకు వెళ్లి టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసపూరిత వాగ్దానాలు ప్రజలకు వివరించడం జరిగింది ఏ ఒక్క గ్రామంలో కూడా మూడెకరాల భూమి డబుల్ బెడ్ రూమ్ లో ఎస్సీ కార్పొరేషన్ లోన్లు చదువుకున్న పిల్లలకు నిరుద్యోగ భృతి ఏది కూడా అందడం లేదని ప్రజలు అన్నారు వచ్చే ఎలక్షన్లలో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని కర్రు కాల్చి వాత పెడతామని ప్రజలందరూ ఏక తాటిపై నిలబడి తప్పకుండా ఈ ప్రభుత్వానికి చమరగీతం పాడుతా మని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసులు వెంకటి మండల సీనియర్ నాయకులు ముత్యాల మల్లారెడ్డి మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జమాల్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మంజూరు జనరల్ సెక్రెటరీ నేతబాబు మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి జుట్టు నగేష్ ఎస్సి సెల్ అధ్యక్షులు బడుగు లింగం జేరిపోతుల పరశురాములు జెర్రిపోతుల రాజ మల్లయ్య భగవాన్ రెడ్డి గొర్రె మహి ముజాఫర్ మోహన్ రెడ్డి కమలాకర్ నరసింహారెడ్డి మల్యాల మధు ప్రశాంత్ రజినీకాంత్ అంతగిరి నరేష్ రాజలింగం వెంకటి రవీందర్ రెడ్డి నవీన్ రెడ్డి శేఖర్ రెడ్డి మహేందర్ రెడ్డి పరశురాములు కనకయ్య బాలయ్య అనిల్ విజయ్ ప్రసాద్ రాజేశం సుధాకర్ ముత్యం గౌడ్ బషీర్ నరసింగం దేవరాజ్ బెజ్జంకి రాములు తదితరులు పాల్గొనడం జరిగింది

నవరాత్రి ఉత్సవాలలో నిబంధనలు పాటించాలి

కొత్తగూడ, నేటి ధాత్రి మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో వినాయక చవితి ని పురస్కరించుకొని అధికారుల తో తహసీల్దార్ కార్యాలయం లో సమీక్షా సమావేశం నిర్వహించారు. పూజలకు వచ్చే భక్తులు తప్పకుండా మాస్క్ ధరించి పూజకు హాజరు కావాలి పోలీసువారి నిబంధనలు పాటించాలి నిమజ్జనం రోజు ఉదయం పదిగంటలనుండి సాయంత్రం 6గంటల వరకు పూర్తి చేయాలి మండపాల వద్ద ఎలాంటి సంఘటన లు చోటుచేసుకోకుండా జాగ్రత్త లు తీసుకోవాలి ఒక డ్రమ్ము లో వాటర్, ఇసుక అందుబాటులో ఉంచాలి.నిత్యం కోవిడ్ నిబంధనలు పాటించాలి. నిమజ్జన ప్రదేశంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి.ఈ సమావేశం లో ఎంపీడీఓ కరణ్ సింగ్, ఎంపీఓ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మి నర్సు, డీటీ నర్సయ్య సర్పంచ్ మల్లెల రణధీర్ పాల్గొన్నారు.

ఎంఈఓ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది

పర్వతగిరి నేటి ధాత్రి:వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలంలోని పత్రికేయ మిత్రులందరికీ నమస్కారలు ఎంఈఓ (ఎఫ్ఏసి) చదునల సత్యనారాయణ బుధవారం పాఠశాలల ఆకస్మిక తనిఖీ చేసి పలు సూచనలు ఆదేశాలు ఇవ్వడం అయినవి పిఎస్ గోరు గుట్ట తండా ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ పిఎస్ జగ్గు తండ ప్రధానోపాధ్యాయులు రవీందర్ యుపిఎస్ సోమవారం ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్ లను పాఠశాల విద్యార్థుల హాజరు పెంచుకోవాలని 100% ఉండేలా ఉపాధ్యాయులు చూడాలని తెలపడం అయినది కో వీడు నిబంధనాలు విడివిడిగా పాటించాలని గ్రామ పంచాయతీ సిబ్బంది తో పాఠశాల ఆవరణ చుట్టూ శానిటైజర్ చేయించాలని సూచించడమైనది ఉపాధ్యాయులు అందరూ రెండవ డోస్ టిక తప్పనిసరి ఎంచుకోవాలి అన్నారు అదేవిధంగా పిల్లలకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందించాలని చెప్పారు అదేవిధంగా కార్మికులు కూడా అందరూ 100% టిక చేయించుకోవాలి అని చెప్పారు విద్యార్థులకు అందించిన పాఠ్యపుస్తకాలు హాజరు రిజిస్టరు మధ్యాహ్నం భోజన రిజిస్టర్ల పరిశీలించడం జరిగింది హరితహారం భాగంగా పాఠశాల ఆవరణంలో చుట్టూ నాటిన మొక్కలను చూసి వాటి పెరుగుదల కై క్రమం తప్పకుండా నీరు అందించి రక్షణ చర్యలు చేపట్టాలని తెలపడం అయినది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

కేయూ గణిత విభాగం చైర్మన్ నియామకం

కేయూ క్యాంపస్, నేటిదాత్రి కాకతీయ విశ్వవిద్యాలయం గణిత విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ మరియు విభాగ అధిపతి పదవీకాలం సెప్టెంబర్ 4తో ముగియడంతో నూతన నియామకం ఉత్తర్వులను రిజిస్టర్ జారీ చేశారు. గణిత విభాగం అధిపతిగా డాక్టర్ సోమయ్య, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్గా డాక్టర్ భారవి శర్మ నియమించగా వీరు బుధవారం బాధ్యతలను చేపట్టారు. 2010 సంవత్సరంలో యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేరి, పలు జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధన పత్రాలు సమర్పించడంతో పాటు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాములలో గణితములో పలు అంశాలపై ఉపన్యసించారు. డాక్టర్ భారవి శర్మ సంకీర్ణ సంఖ్యలు అనే అంశంపై మేజర్ రీసెర్చ్ ప్రాజెక్టు పూర్తి చేశారు, వీరి ఆధ్వర్యంలో ఐదుగురు పిహెచ్డి పూర్తి చేయగా ప్రస్తుతం నలుగురు పరిశోధకులున్నారు, 27 సంవత్సరాల సుదీర్ఘ బోధన అనుభవం కలిగి ఉన్నారు. . డాక్టర్ సోమయ్య 27 సంవత్సరాల బోధన అనుభవం కలిగి ఉండి, ప్రస్తుతం వీరు నలుగురు పరిశోధకులు రీసెర్చ్ గైడ్ గా ఉన్నారు, గణిత విభాగానికి పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా పనిచేశారు. బాధ్యతలు చేపట్టిన వీరిని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య మల్లారెడ్డి గణిత విభాగం అధ్యాపకులు డాక్టర్ సుమతి ఉమామహేశ్వరి, డాక్టర్ రాజ్ కుమార్, కెడిసి అధ్యాపకులు వేణుగోపాల్, ప్రభాకర్, వెంకటేష్, వెంకన్న యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు డాక్టర్ నాగయ్య, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ సాదు రాజేష్, డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ విజయ్ కుమార్ పార్ట్ టైం అధ్యాపకులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ స్వాతి పరిశోధకులు బోధనేతర సిబ్బంది అభినందించారు.

నీట మునిగిన పంటలు

- కొట్టుకుపోయిన మోటార్లు
- నాలుగు ఊళ్లకు రాకపోకలు బంద్.
- ఎకరాకు రూ. 20 వేలు అందించాలని ఎంపిపి మల్హార్ రావు డిమాండ్.

మల్హార్ రావు.నేటి ధాత్రి మండలంలో ని మాల్లారం అరేవాగు, తాడిచెర్ల మానేరు, ఎల్ ఎం డి గేట్లు ఎత్తివేయ డంతో ఇప్పులగుట్ట వద్ద నీటి మట్టం పెరిగి తాడిచెర్ల,మాల్లారం, చిన్నతూడ్ల, పెద్దతూడ్లకు రాకపోకలు బంద్ అయ్యాయి. వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు నీట మునిగాయి, కరెంట్ మోటర్లు, ట్రాన్స్ పార్మర్ లు కొట్టుకుపోయాయి. రైతులు రూ.లక్షల విలువైన పంటలు నష్టపోయారు. పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. సంఘటన స్థలాన్ని మండల ఎంపిపి చింతలపల్లి మల్హార్ రావు సందర్శించారు. ఇక్కడి పరిస్థితిని భూపాలపల్లి జిల్లా ఆర్డీఓ శ్రీనివాస్ పోన్ ద్వారా వీడియో కాల్ చేసి వివరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు ఎల్ ఎండి గేట్లు ఎత్తివేయడం, మనేరుపై చెక్ డ్యామ్ లు నిర్మాణం చేయడంతో నీరు భారీగా చేరి వందలాది ఎకరాల్లో వరి, మిర్చి పత్తి పంటలు నీట మునిగి రైతులు లక్షల్లో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో సర్వేలు నిర్వహించి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20వేలు నష్టపరిహారం చెలించాలని డిమాండ్ చెశారు. అలాగే వరదల్లో కొట్టుకుపోయిన మోటర్లు, ట్రాన్స్ పార్మర్ లు ప్రభుత్వం ఉచితంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు పాల్గొన్నారు.

చలానలు తప్పనిసరి కట్టుకోవాలి

- ట్రైనింగ్ ఎస్ఐ ప్రేమానంద్

చెన్నారావుపేట-నేటిధాత్రి: వాహనదారులు పాత చాలన తప్పనిసరిగా మీసేవ కేంద్రంలో కట్టుకోవాలని ట్రైనింగ్ ఎస్ఐ ప్రేమానంద్ వాహనదారుల సూచించారు ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి వాహనాల ధ్రువీకరణ పత్రాలు లైసెన్స్.ఆర్ సి.ఇన్స్ రెన్స్.వహనదారులు పత్రాలు కల్గి ఉండలన్నారు మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు లేని యెడల వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు ఈ తనిఖీలో పోలీసు సిబ్బంది తిరుపతి. రాము.రమేష్.క్రాంతి ఉన్నారు

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా అధికారి

- విద్యార్థులు కోవిడ్ నిబంధనలు పాటించాలి

చెన్నారావుపేట -నేటిధాత్రి:విద్యార్థులు ప్రతి ఒక్కరూ కొ విడ్ నిబంధనలు పాటించి పాఠశాలకు రావాలని జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నర్ పరీక్షల అధికారి మండల నోడల్ అధికారి ఉంద్రాతి. నృజన్ తేజ తెలిపారు.బుధవారం మండలంలోని జోజిపేట ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ పాపయ్యపేట పాఠశాల పి ఎస్ పాపయ్యపేట బోజర్వ్ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల యొక్క సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు రికార్డులను పరిశీలించారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పరిశీలించి పలు సూచనలు చేశారు పాపయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల తో కలిసి మధ్యాహ్నాంన భోజనం చేసి సంతృప్తి ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాలతో మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామ పంచాయితీ సబ్బందితో ఎప్పడి కప్పుడు శానిటేషన్ చేయాలి మండల ఎంపిఓ గ్రామ సర్పంచ్ కార్యదర్శి లతో కలిసి ఉపాధ్యాయులు పనులు చేసుకోవాలి సూచించారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి జ్వరం లాంటి లక్షణాలు ఉన్నవారిని పాఠశాలకు రాకుండా చూడాలని, ఒకవేళ పాఠశాలకు వచ్చిన తరువాత లక్షణాలు ఉంటే వెంటనే తల్లిదండ్రులకు సమాచారం అందించి ప్రభుత్వ దవాఖానకు పంపాలని సూచించారు. విద్యార్థులంతా తప్పని సరిగా మాస్కులు ధరించి రావాలని, శానిటైజర్ వాడటంతో పాటు సామాజిక దూరం పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాపాపమ్మ ఈ దునూరి రవీందర్ రెడ్డి .వెంకటయ్య నాంపెల్లి కృష్ణ మోహన్ కుమారస్వామి సిఆర్ పి సంపత్ తదితరులు పాల్గొన్నారు

అక్షరాస్యత దినోత్సవం సంధర్భంగా కార్యక్రమం

నేటి ధాత్రి సిద్దిపేట సెప్టెంబర్ 08:బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేట లోని అర్థశాస్త్ర విభాగం మరియు .ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ హాజరైనయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ సంపూర్ణ అక్షరాస్యతను పెంపొందించే బాధ్యత నేటి పౌరుల పైన ఉన్నదని మన చుట్టూ ఉన్న సమాజాన్ని చైతన్యం చేయవలసిన బాధ్యత నేడున్న విద్యార్థుల పైన ఉన్నదని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితులలో అక్షరాస్యత తోనే ఆర్థిక అభివృద్ధిని సాధించి ప్రపంచ దేశాలలో మొదటి స్థానాన్ని నిలువవచ్చని డా.కె భవాని అభిప్రాయపడ్డారు. పంచేకొద్దీ పెరిగేది జ్ఞానం ప్రతి ఒక్కరూ వాళ్ళ తోటి వారికి అక్షర జ్ఞానాన్ని అందించి తమ బాధ్యతను నిర్వహించవలసిన అవసరం ఉందని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. హుస్సేన్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐ ఆర్ డిఎస్ డైరెక్టర్ రాజలింగం గారు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టీ . మల్లేశం, నందిగామ నిర్మల కుమారి, డా.శ్రద్ధానందం తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

రాహుల్ బాజ్జా ను కలిసిన ఎమ్మెల్యే సీతక్క

ములుగు జిల్లా , నేటిధాత్రి : హైదరాబాదులోని సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి కార్యదర్శి గా పదోన్నతులు పొందిన రాహుల్ బొజ్జ ను ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

గ్యాంగ్ వర్క్ చేయిచ్చిన కార్పొరేటర్

నేటిధాత్రి: 41 వ డివిజలో ఆంజనేయ స్వామి టేపుల్ లో గ్యాంగ్ వర్క్ చేయిచ్చిన కార్పొరేటర్ పోశాల పద్మ స్వామిగౌడ్ దేవులపల్లి శ్రీకాంత్ దేవులపల్లి సంత్యం మున్సిపాలిటీ జావడ్ల విజయ్ సారంగపని మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
09-09-2021 గురువారం

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద కుటుంబలాకు అండగాఉంటుంది

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిధాత్రి: బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్ పశ్చిమ నియెజకవర్గనికి చెందిన 54 మంది ఆనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స పొందిన వారికి సియం సహాయ నిధి నుండి 31 లక్షల 71 వేల 500 రూపాయల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందచేశారు. చెక్కుతో పాటు ఒక మొక్క ను లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్షలాది రూపాయలు మంజూరు చేసి నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తుందన్నారు. వినాయక చవితి పురస్కరించుకుని మట్టి విగ్రహాలను పూజించాలని ఆయన కోరారు. రసాయనల ద్వారా తయారు చేసిన విగ్రహాల వలన త్రాగునీరు కలుషితమవుతదని, అనారోగ్యం సమస్యలు ఎదురవుతాయని, కలుషిత నీరు త్రాగడం వలన మూగ జీవులు మరణిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ వాసుచంద్ర, సంబంధిత కార్పొరేటర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

శాంతియుత భక్తిశ్రద్ధలతో వినాయక చవితి

ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి, నిమజ్జనం ఉత్సవాలను నిర్వహించుకోవడానికి సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి

సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిధాత్రి: బుధవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై జిల్లా అధికారులు, శాంతి కమిటీలతో కలెక్టర్లు, రాజీవ్ గాంధీ హనుమంతు, గోపీ, కమీషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషీ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ కలక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి జరుపుకోవాలని అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ జరుపుకోవాలని సూచించారు. భక్తులు అందరూ మాస్కు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని అన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీల సభ్యులు అందరూ మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహించాలని అన్నారు. గణేష్ మండపాలలో ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గణేష్ మండపానికి ఒక ఇన్చార్జిని నియమించాలని సూచించారు. ఈ సారి గణేష్ నిమజ్జనం కొరకు 13 పాయింట్లను ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ తెలిపారు . ప్రతి నిమజ్జన స్థలాలలో లైటింగ్, బ్యారికేడ్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు .జిల్లాలో ఇటీవల భారీ వర్షాలకు అన్ని చెరువులు, కుంటలు నీటితో నిండాయని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నిమజ్జన పాయింట్ లో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు . అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా అగ్నిమాపక అధికారిని ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా అందరూ గణేష్ మండలి నిర్వాహకుల పూర్తి వివరాలు అందించాలని కోరారు. ప్రతి మండపం యొక్క సమాచారం తప్పనిసరి అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు వర్షాలు కురుస్తుండడంతో మండపాల వద్ద చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. సరిపోను క్రేన్లను ఉంచాలని, శానిటేషన్ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. నిమజ్జనం రోజున మద్యం దుకాణాలు మూసీ వేయాలని అయన ఆదేశించారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషిమాట్లాడుతూ... గణేష్ మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని గణేష్ మండలి వద్ద పోలీసు పెట్రోలింగ్ పకడ్బందీగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దఫా వినాయక పండుగ కీ సంబంధించిన అన్ని అనుమతులను ఆన్లైన్ లోనే పొందాలని సూచించారు. వరంగల్ కలెక్టర్ గోపి మాట్లాడుతూ వినాయకుల నిమజ్జనానికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు అధికారులు ప్రణాళికాబద్ధంగా చేయాలని తెలిపారు. వినాయక నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని, వినాయక నిమజ్జన ప్రదేశాలలో వైద్య శిభిరాలను ఏర్పాటు చేయాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ తో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా జిల్లా వైద్యాధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వినాయక ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా అవసరమైన పారిశుద్ధ్య పనులు పూర్తి చేయాలని అయన అధికారులను ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ ప్రావీణ్యా మాట్లాడుతూ వినాయక చవితి సంధర్భంగా ఇరవై నాలుగు గంటలు శానిటేషన్ సిబ్బంది పని చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ, వరంగల్ అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, హరిసింగ్, ఆర్డీవో లు వాసుచంద్ర, మహేందర్ జి, డిసిపి వెంకటలక్ష్మి, అడిషనల్ డిసిపి పుష్ప, హనుమకొండ, వరంగల్ జిల్లా ఉన్నత అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ జిల్లా కలక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.

ముంపు బాధితులకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే నన్నపునేని నరేందం

వరంగల్ ప్రతినిధి,నేటిధాత్రి: హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలో బారీ వర్షాలకు ముంపునకు గురైన ప్రాంతాలను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు,వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి,కౌన్సిలర్లతో కలిసి వరంగల్ ఎమ్మెల్యే,జమ్మికుంట ఇంచార్జ్ నన్నపునేని నరేందర్,టీఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు..ముం పుకు గురైన వారి ఇండ్లకు వెళ్లి వారితో మాట్లా డారు. .వారికి బోజనం, వసతి, వారానికి సరిపడా రేషన్ అందజేయాలని కమీషనర్ సుమన్, ఎమ్మార్వో రాజారెడ్డిలకు సూచిం చారు.. ప్రభుత్వం ప్రతీ కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు..టీఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం పనిచేసే పార్టీ,ఇక్కడ చైర్మన్,కౌన్సిలర్లు,నాయకులు,యువకులు ప్రజల్లో ఉంటూ ప్రజల ఇబ్బందులు కలగకుండా చూసుకున్నారన్నారు..వరదలచ్చినప్పుడైనా జనాలను పట్టించుకోని ఈటెల్ రేపు గెలిస్తే ఏం పట్టించు కుంటారని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు..ప్రజలు దైర్యంగా ఉండాలని,నష్టపోయిన వారికి ప్రభుత్వం పక్షాన నష్టపరిహారం అదంజేస్తామన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు,ముఖ్య నాయకులు,యూత్ నాయకులు ఉన్నారు.

ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం వేడుకలు

కరిమాబాద్, నేటిధాత్రి: ప్రభుత్వ ఉన్నత పాఠశాల కరీమాబాధ్ లో2021 సంవత్సరానికి గాను వరంగల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ వల్లపురెడ్డి నరేందర్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ తెలుగు స్థానిక 40 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ మరుపల్ల రవి మరియు స్థానిక ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు దుశ్శాలవాతో సత్కరించారు. మరు పల్ల రవి నరేందర్ రెడ్డి ని అభినం దిస్తు మరిన్ని ఆవార్డులు అందు కోవాలని,తనకు ఆవార్డు వచ్చినట్లు గా అనిపించింది అని,మిగతా ఉపాధ్యాయులు కూడా రాబోయే కాలంలో అవార్డులు పొందాలని ఆకాక్షించారు .పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తాని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన్నోధ్యా యులు ఎస్ .సరళ,తెరాస పార్టీ నాయకులు వగిలిశెట్టి అనిల్ కుమార్ లక్కకుల శ్యామ్, సాదిక్,వనం కుమార్, మరుపల్ల గౌతమ్ యాకుబ్ పాషా,భరత్, ఉపాధ్యాయులు శ్రీకాంత్ రాజకుమారి, సమత,శోభ, రాములు,తిరుపతి,అహ్మద్ పాష,సుదర్శనం ,కృష్ణ మూర్తి, విజయ మరియు అరుణ్, నరేందర్ రెడ్డిని అభినం దించారు. అక్షరాస్యత ప్రాముఖ్యతను వివరించారు.

ఒకటో డివిజన్ గ్రామ కమిటీ నియామకం

హనుమకొండ, నేటిధాత్రి: గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఒకటివ డివిజన్ పలువేల్పుల గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆరూరి రమేష్ ఆదేశానుసారం ఎన్నికల కోర్ కమిటీ సభ్యుల సమక్షంలో పలువెల్పుల గ్రామ కమిటీ అధ్యక్షుడుగా పోతర బోయిన లోకేష్ యాదవ్ , ప్రధాన కార్యదర్శిగా పానుగంటి కిరణ్, ఉపాధ్యక్షులుగా అలువాల భానుప్రకాశ్, కార్యదర్శిగా కడారి నరేష్, కోశాధికారిగా ఎమ్.ఎ అశి, కార్యవర్గ సభ్యులుగా ఇస్మాయిల్ పోతరబోయిన నాగరాజు, గనిపాక విజయ్ బండారి రమేష్, గ్రామ యూత్ అధ్యక్షునిగా విజేందర్ యాదవ్, ఎస్సీ అధ్యక్షునిగా పవెందర్, సోషల్ మీడియా కన్వీనర్గా దేవరకొండ ఆకాష్,నియమితులైనారు. ఈ సందర్భంగా లోకేష్ యాదవ్ మాట్లాడుతూ పలువెల్పుల గ్రామ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కి యాభ్కె ఏడువ డివిజన్ మాజి కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లుకి, చల్లా వెంకటేశ్వర్లు రెడ్డికి గ్రామ పెద్దలకు నాతో నియమితులైన టిఆర్ఎస్ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల ఇన్చార్జీలుగా మాజీ 57వ డివిజన్ కార్పోరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు డివిజన్ అధ్యక్షులు చల్లా వెంకటేశ్వరరెడ్డి, నేరేళ్ల శ్రీధర్, కందుకూరు చంద్రమోహన్, కూడా డైరెక్టర్ రమేష్, దేవరకొండ సుధాకర్,అలువాల ప్రశాంత్, పోతరబోయిన అంకూస్, ఎండీ ఖాదర్ బాబా,బండారి సుమన్ యాదవ్,భూపాల్,రాజేష్,వినయ్,శ్రీధర్, అలువాల రాజకోమురయ్య,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కరోనా నియంత్రణలో వ్యాక్సినేషన్ కీలకం

వైద్య ఆరోగ్య విభాగం,నేటిధాత్రి: కరొనా నియంత్రణలో వ్యాక్షినెషన్ కీలకమని కావున18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కూడ తప్పకుండా వ్యాక్షిన్ తీసుకోవాలని డాక్టర్.కే. లలితాదెవి విగ్నప్ఠి చెసారు .గ్రామాల్లొని ప్రజలందరు ఎలాంటి అపొహలకు లొనవకుండ 100 శాతం వ్యాక్షిన్ తీసుకొవాలన్నారు . అన్ని ఆరొగ్య కెంద్రాల్లొ వ్యాక్షిన్ అందుబా టులొ ఉందన్నారు. . సెప్టెంబర్ 9 గురువారం రొజు హను మకొండ జిల్లాలొని అన్ని ప్రాథమిక మరియు పట్టణ ఆరొగ్య కేంద్రాల్లొ (పెద్దమ్మగడ్డ మినహా) కోవిషీల్డ్ మొదటి డోసు మరి యు రెండవ డోసు (మొదటి డోసు తీసుకొని 98 రొజులు పూర్తి ఐన వారికి మాత్రమె)టీకా ఇవ్వబడుతుందని ,అలాగె కోవాక్సిన్ (మొదటి మరియు రెండవ డొసు) పెద్దమ్మగడ్డ పట్టణ ఆరొగ్య కెందం ,లొఇవ్వబడుతుందని డిఎంహెచ్ఓ.డాక్టర్.కె. లలితా దేవి తెలియచెసారు. కావున ప్రజలు మాస్కు దరించి ,భౌతిక దూరం పాటించి టీకా తీసుకొవాలన్నారు. వ్యాక్షిన్ ప్రతిఒక్కరు తీసుకుంటె కొవిడ్ నుండి రక్షణ లభిస్థుందన్నారు.



టీకాలు తప్పనిసరిగా వేయించాలి : జయప్రకాశ్

డెస్క్,నేటిధాత్రి: గర్భిణీ స్త్రీలు శిశువులు వ్యాధినిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని రాజోలి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాశ్ తెలిపారు. రాజోలి మండల కేంద్రము లోని రాజోలి ఏ ఆరోగ్య కేంద్రం ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గర్భిణీ స్త్రీలకు శిశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి అని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు పై వారికి అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు కాన్పు ఇంటి దగ్గర కాకుండా రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పు కావాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో కాన్పు అయిన వారికీ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము కే సీ ఆర్ కిట్ తో పాటుగా ఆర్థిక సహాయం ప్రభుత్వం ఇస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎమ్ మద్దమ్మ, ఆశా వర్కర్లు సరస్వతి, విజయ లక్ష్మి, మంజుల అనిత తదితరులు పాల్గొన్నారు

మా కాలనీని రాజకీయాల్లోకి లాగొద్దు

ఓ పార్టీ నాయకులపై డిజిల్ కాలనీవాసుల మండిపాటు

కాజీపేట,నేటిధాత్రి: గత 20 ఏళ్లుగా తమ కాలనీలో వరద నీటి సమస్యలు తలెత్తుతున్న ఏ ఒక్క రాజకీయ పార్టీ సమస్య పరిష్కారానికి కృషి చేయకపోగా, పరిష్కారానికి ముందుకు వచ్చిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, కార్పొరేటర్ సంకు నరసింగరావులను ఓ పార్టీ నాయకులు విమర్శించడం సరైంది కాదని డీజిల్ కాలనీవాసులు మండిపడ్డారు. దాస్యం వినయ్ భాస్కర్ స్థానిక కార్పోరేటర్ తో కలిసి తమ కాలనీలో పర్యటించి తమ గోడును విని 15 రోజుల్లో కల్వర్టు పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. మంగళవారం ఓ రాజకీయ పార్టీ నాయకులు తమ రాజకీయ లబ్ధి కోసం తమ కాలనీలో పర్యటించి ప్రజాప్రతినిధులను విమర్శిస్తూ కొత్త నాటకానికి తెర లేపడం జరిగిందని అన్నారు. వారి స్వలాభం తమ కాలనీ వాసులను రాజకీయాల్లోకి లాగడం సరైంది కాదని, రాజకీయ పార్టీలకతీతంగా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. డీజిల్ కాలనీవాసులు అందరం కూడా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, కార్పొరేటర్ సంకు నర్సింగరావులకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా విఆర్వోల నిరసన

సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిధాత్రి: తెలంగాణ గ్రామరెవెన్యూ అధికారుల సంఘం రాష్టకమిటి ఉమ్మడి వరంగల్ జిల్లా విఆర్వోలు బుదవారం బారిఎత్తున పూర్వపు ఉమ్మడి జిల్లాల కలెక్టర్ కార్యాలయని కి చెరుకొని నేటి నిరసన కార్యక్రమ ములొ ఫాల్గొని తదనం తరం(హన్మకొండ జిల్లా కలెక్టర్ మరియు ఉమ్మడి జిల్లాల నొడల్ అధికారి) ద్వార ప్రభుత్వానికి మెమొరండం సమర్పించారు.

మార్కెట్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఛాంబర్ ఆఫ్ ఇండస్ట్రీ కామర్స్ సభ్యులు

ఏనుమాముల వరంగల్ నేటిధాత్రి: ఆసియా ఖండంలోనే అతిపెద్ద మార్కెట్ అయిన వరంగల్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గా నూతనంగా ఎన్నికైన శ్రీమతి దిడ్డి భాగ్యలక్ష్మి ని మరియు మార్కెట్ కమిటీ పాలక వర్గాన్ని, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ కొత్త అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి వర్గం సభ్యులు బుధవారం నాడు వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు,కార్మికులు,మరియు వ్యాపారస్తుల అభివృద్ధి వారి సమస్యలను సమన్వయంతో పరిష్కరించుటకు మార్కెట్ చైర్ పర్సన్ మరియు వారి పాలక వర్గమును తగు రీతిలో సహకరించవలెనని కోరారు. మార్కెట్ చైర్మన్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ సభ్యులు చెప్పిన విదంగా వారికి మా పాలక మండలి తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. మరియు కొత్తగా ఎన్నికైన ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం,మరియుఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రి అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి తో పాటు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ పాలక వర్గం, తదితరులు పాల్గొన్నారు.

మానిటైజేషన్‌కు వ్యతిరేకంగా నిరసనలు

కాజీపేట, నేటిధాత్రి: కేంద్ర ప్రభుత్వం మానిటైజేషన్ పేరుతో జాతీయ సంపదను, రైల్వే ఆస్తులను అడ్డగోలుగా అమ్మడానికి చేస్తున్న యత్నాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం కాజీపేట లో రైల్వే టెక్నికల్ బ్రాంచ్ నాయకులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా టెక్నికల్ బ్రాంచ్ సెక్రటరీ ఆర్. సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సంపద ఒక్కసారిగా ప్రైవేటు చేతుల్లోకి వెళితే చార్జీలు అమాంతం పెరగడంతోపాటు, ఉద్యోగ, ఉపాధి కల్పన దెబ్బతింటుందని ఆవేదనను వ్యక్తం చేశారు. మానిటైజేషన్ తో ఉద్యోగుల్లో అభద్రతా పెరుగుతుందని, ప్రభుత్వ అజమాయిషీ తగ్గిపోతుందని అన్నారు. కొంతమంది వ్యక్తులకు లాభం చేయడం కోసమే కేంద్రం మానిటైజేషన్ పేరుతో డ్రామాలకు తెరలేపిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ బ్రాంచ్ చైర్మన్ బి. రాజు, కన్వీనర్ రాధిక, ఆఫీస్ బేరర్లు రాజు, అయిలోని, అనిల్ కుమార్,ఎండి. రఫీ, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

టీకాలు తప్పనిసరిగా వేయించాలి

డెస్క్,నేటిధాత్రి: గర్భిణీ స్త్రీలు శిశువులు వ్యాధినిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని రాజోలి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాశ్ తెలిపారు. రాజోలి మండల కేంద్రము లోని రాజోలి ఏ ఆరోగ్య కేంద్రం ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గర్భిణీ స్త్రీలకు శిశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి అని ఆయన అన్నారు. ఒక రోజు ముందుగానే ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి గర్భిణీ స్త్రీలు, శిశువుల వివరాలు నమోదు చేసి ఎంత మంది మహిళలు పిల్లలు ఉన్నారో వారందరినీ టీకా సెంటర్ కు తరలించి టీకా ఇప్పించాలి అని ఆయన వ్యాఖ్యానించారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు పై వారికి అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు కాన్పు ఇంటి దగ్గర కాకుండా రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పు కావాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో కాన్పు అయిన వారికీ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము కే సీ ఆర్ కిట్ తో పాటుగా ఆర్థిక సహాయం ప్రభుత్వం ఇస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎమ్ మద్దమ్మ, ఆశా వర్కర్లు సరస్వతి, విజయ లక్ష్మి, మంజుల అనిత తదితరులు పాల్గొన్నారు

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

భూపాలపల్లి నేటిధాత్రి జిల్లా వ్యాప్తంగా గత 5రోజులు గా కురుస్తున్న వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రెల. తిరుపతి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టి ఎస్ మండల అధ్యక్షులు రేణుకుంట్ల రాము మాదిగ ఆధ్వర్యంలో తహసీల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి శాస్త్రెల. తిరుపతి మాదిగ మాట్లాడుతూ రైతులు అహర్నిశలు కష్టపడి, లక్షాలాది రూపాయలు అప్పులు తెచ్చుకొని వ్యవసాయం చేసి వారి కుటుంబాలను పోషించుకోవాలని ఆశ పడితే ఆదిలోనే వరణుడు వారి ఆశలపై వర్షం రూపం లో పంటలను నాశనం చేసాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పని చేసిన పంటలు నీటిలో మునిగిపోయింటే రైతులు ఎం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని, చలివాగు పరిసర ప్రాంతాల రైతుల పరిస్థితి మరి అధ్వానంగా ఉందని వారు పంటలు నష్టపోవడమే కాక వారి పంట పొలాల్లో వాగు ఉధృతికి ఇసుక మేటలు ఏర్పడుతున్నాయని ఇసుక మేటలు తొలగించడానికి రైతులకు అదనపు ఖర్చులు అవుతున్నాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి పంట నష్టం సర్వే నిర్వహించి పంటలు నష్టపోయిన రైతులకు ఒక ఎకరానికి 50000 రూపాయలు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎలుకటి. రాజయ్య మాదిగ, నాయకులు కన్నారి. రాజ్ కుమార్, రేణుకుంట్ల. తిరుపతి, మచ్చ. పోషయ్య తదితరులు పాల్గొన్నారు

నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేత

రాజన్న సిరిసిల్ల జిల్లా నేటిధాత్రి సెప్టెంబర్8 గంభీరావుపేట్ మండలంలో నిరుపేద కుటుంబాలకు రెక్కాడితే గాని నొక్కాడని పరిస్థితిలో ఉన్న కుటుంబాలకు పార్టీ ఆదేశాల మేరకు జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బండి సంజయ్ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ పిలుపుమేరకు మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గడ్డమీద ప్రసాద్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మండ్ల లక్ష్మణ్ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్ యాదవ్ వార్డు సభ్యులు బిజెపి మండల నాయకులు రాజిరెడ్డి సతీష్ రెడ్డి చిలక ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

నార్లగిరి రమేష్‌కు చైర్మెన్ పదవి ఇవ్వాలి

కాజీపేట, నేటిధాత్రి: కాజీపేట పట్టణానికి చెందిన ఉద్యమకారుడు, పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ కు కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కూడా) చైర్మన్ పదవిని అప్పగించాలని కాజీపేట టిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ను కోరారు. బుధవారం కాజీపేటలోని మీడియా పాయింట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ మాట్లాడారు. ఉద్యమ నాయకుడు, 2001 నుంచి నేటి వరకు పార్టీ కొరకు నిరంతరం శ్రమిస్తున్న నార్లగిరి రమేష్ కు కూడా చైర్మన్ పదవిని అప్పగించి సముచిత స్థానం కల్పించాలని కోరారు. కాజీపేట పట్టణానికి చెందిన వ్యక్తులకు ఏ రాజకీయ పార్టీ ఏ పదవులను ఇవ్వనందున, ఈసారి కాజీపేట పట్టణానికి అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి.నయింజుబేర్, దువ్వా కనకరాజు, తేలు సారంగపాణి, మర్యాల కృష్ణ, ఎండి.సోని, ఎస్కె.మహమూద్, బరిగెల వినయ్, దువ్వా నరేష్, కొండ్ర శంకర్, ఎండి.అఫ్జల్ పాషా, సిరిపాక కుమార్, సాధిక్ హుస్సేన్, బొల్లే కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దళిత గిరిజన ఆత్మగౌరవ దండోరా కార్యక్రమం

భీమదేవరపల్లి నేటిదాత్రి:భీమాదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్రెడ్డి గారు దళిత గిరిజన దండోరా హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మ శ్రీరాం చక్రవర్తి గారి ఆదేశాల మేరకు కు దళిత గిరిజన ఆత్మగౌరవ దండోరా కార్యక్రమం ఈ రోజున దళిత గిరిజన వాడలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశం ముఖ్య అంశాలు ఉద్దేశించి మండల అధ్యక్షులు ఉషాకోయల ప్రకాష్ దళిత గిరిజన దళిత బంధు అందరికీ ఇవ్వాలని మండలంలోనిగట్ల నర్సింగాపూర్ గ్రామం దళిత వాడల్లో తిరగడం జరిగింది హుస్నాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు వెంటనే ప్రకటించాలి లేదా ఎమ్మెల్యే రాజీనామా చేయాలి ఇంకా దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తానని హుజురాబాద్ ఉప ఎన్నికల్లో దళితుల ఓట్లు 50000 పైన ఉన్నాయని దళితులను మోసం చేయడానికి దళిత బంధు పెట్టినారు అయ్యా కేసీఆర్ గారు ఒక హుజురాబాద్ నియోజకవర్గానికి కాకుండా మిగితా 118 నియోజకవర్గాల్లో దళిత బంధు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాముఇట్టి కార్యక్రమాని కి మండల నాయకులు మాడుగుల సంపత్ కుమార్ పొన్నాల మురళి బొల్లంపల్లి ప్రకాష్ ఒద్దుల సంపత్ గుడిల్లి ధర్మేందర్ రెడ్డి గారు మీసా మహేష్ చాడ రత్నాకర్ రెడ్డి పాతపల్లి సంపత్ రచ్చ సారయ్య ఒల్లల రమేష్ గౌడ్ గారు ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లా వెంకటస్వామి రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల బిక్షపతి గజ్జల సంజీవ్ తలపెల్లి సాధనందం గౌడ్ కే భద్రయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు నారగొని నరేందర్ గౌడ్ మాడుగుల మహేష్ చంటి చల్లూరి రమేష్ సిహెచ్ ప్రమోద్ ఎస్ మాధవ్ మరియు తదితరులు పాల్గొన్నారు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

భూపాలపల్లి నేటిధాత్రి భారత విద్యార్థి సమైక్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దమెర కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్, 3850 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని వాటిని విడుదల చేయాలని , ఏ విధంగా ఈరోజు నిత్యావసర వస్తువుల ధరలు ట్రాన్స్పోర్ట్ చార్జీలు గాని విపరీతంగా పెరిగి నటువంటి సందర్భంగా విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ కూడా పెంచాలని వారన్నారుఅదేవిధంగా నూతనంగా ఏర్పడిన గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్టీ బిసి ఎస్ఎంఎస్ బాయ్స్ గర్ల్స్ హాస్టళ్లకు స్వంత భవనాలు నియమించాలని, ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలి. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలి. ప్రభుత్వం సరైన కోవిడ్ మార్గదర్శకాలను జారీచేసి దశలవారీగా సంక్షే టమ హాస్టళ్లను ప్రారంభించాలి. అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. కరోనా నిబంధనలు పాటిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన అందించాలి సరైన వసతులు కల్పించాలి. అదేవిధంగా విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు విద్యార్థుల పై దృష్టి పెట్టాలి అన్నారు అదేవిధంగా జిల్లాలో ఉన్న ప్రభుత్వ కళాశాలలో పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ లెక్చరర్, డీఈవో ఎంఈఓ పోస్టులు భర్తీ చెయ్యాలి అని వారు అన్నారు అదేవిధంగా ప్రతి విద్యా సంస్థకు ప్రభుత్వమే శానిటైజర్ మాస్కులు కోవిడ్ సంబంధించిన కిట్లు పంపిణీ చేయాలని అన్నారు అదేవిధంగా ప్రభుత్వ విద్యా సంస్థలు జిల్లాలో చాలామేరకు పడుపడ్డ కొంప్పలు లా తయారై శిథిలావస్థకు చేరుకున్నాయి అని వారు ఆవేదన వేక్తం చేశారు అదేవిధంగా జిల్లాలో ఉన్న విద్య సంస్థలలో స్లీపర్ లేక విద్యార్థుల పాఠశాల శుభ్రం చేసుకునే నెలకొన్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఈ పై సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు అని ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ,రాజు ,కుమార్, నాయకులు, స్మరన్, ఈర్ల రాహుల్, కార్తిక్, అభినయ్,మౌనిక ,పూజ ,దివ్య,నవ్య, ఇనుముల రాజ్ కుమార్, దేవరాజ్, నవీన్, ప్రవీణ్, నరేష్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

మానిటైజేషన్ కు వ్యతిరేకంగా నిరసనలు

కాజీపేట, నేటిధాత్రి: కేంద్ర ప్రభుత్వం మానిటైజేషన్ పేరుతో జాతీయ సంపదను, రైల్వే ఆస్తులను అడ్డగోలుగా అమ్మడానికి చేస్తున్న యత్నాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం కాజీపేటలో రైల్వే టెక్నికల్ బ్రాంచ్ నాయకులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా టెక్నికల్ బ్రాంచ్ సెక్రటరీ ఆర్. సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సంపద ఒక్కసారిగా ప్రైవేటు చేతుల్లోకి వెళితే చార్జీలు అమాంతం పెరగడంతోపాటు, ఉద్యోగ, ఉపాధి కల్పన దెబ్బతింటుందని ఆవేదనను వ్యక్తం చేశారు. మానిటైజేషన్ తో ఉద్యోగుల్లో అభద్రతా పెరుగుతుందని, ప్రభుత్వ అజమాయిషీ తగ్గిపోతుందని అన్నారు. కొంతమంది వ్యక్తులకు లాభం చేయడం కోసమే కేంద్రం మానిటైజేషన్ పేరుతో ద్రామాలకు తెరలేపిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ బ్రాంచ్ చైర్మన్ బి. రాజు, కన్వీనర్ రాధిక, ఆఫీస్ బేరర్లు రాజు, అయిలోని, అనిల్ కుమార్,ఎండి. రఫీ, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

నన్ను గెలిపించండి మీకు అండగా ఉంటా

కమలా పూర్ హన్మకొండ నేటిధాత్రి హుజురాబాద్ ఉప ఎన్నికల్లో నన్ను గెలిపించండి..మీకు అండగా ఉంటా అంటూ తెరాస అభ్యర్థి గెళ్లూ శ్రీనివాస యాదవ్ మండలములో విస్తృతంగా పర్యటిస్తున్నారు.వెనుకబడిన వర్గాలకు చెందిన నిజమైన బీసీ బిడ్డగా తనను పరిచయం చేసుకుంటూ,తనని గెలిపిస్తే రాబోవు రెండు సంవత్సరాల్లో ప్రజల సమస్యలు తొలిగి పోయె విధంగా అన్ని వర్గాల వారికి అండగా వుంటూ వారి అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతా అని హామీ ఇస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈటెల రాజేందర్ గెలవడం వల్ల ప్రజలకు ఒరిగేది లేదని,తన ఆస్తులు పెంచుకునేందుకు ఈటెల ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. బుధవారం మండలంలోని మర్రిపల్లి గూడెం గ్రామములోని పద్మశాలి చేనేత సహకార సంఘాల భవనంలో కార్మికులతో సమావేశం జరిపారు.కెసిఆర్ ప్రభుత్వం చేనేత కార్మికులు ఆత్మ గౌరవంన్గా జీవితం కొనసాగించేందుకు గాను పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని,కార్మికులందరూ ఎన్నికల్లో తన విజయానికి తోడ్పడి గెలిపించాలని విజ్ఞప్తి చేశాడు. ఈ సమావేశములో కేడీసీసిబి డైరెక్టర్ కృష్ణ ప్రసాద్, నాయకులు ఇనుగాల చేనేత సంఘం నాయకులు,కార్మికులు పాల్గొన్నారు

చల్లా పుట్టిన రోజు వేడుకలు

నేటిధాత్రి కమలాపూర్ హన్మకొండ పరకాల శాసన సభ్యుడు కమలా పూర్ మండల ఇంఛార్జి చల్ల ధర్మారెడ్డి పుట్టిన రోజు వేడుకలు మండల కేంద్రములో ఘనంగా జరుపుకున్నారు.స్థానిక బస్టాండ్ వద్ద తెరాస నాయకులు పుట్టిన రోజు కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తెరాస సీనియర్ నాయకులు తక్కల్లపల్లీ సత్యనారాయణ రావు మాట్లాడుతూ గత మూడు నెలలుగా మండల వ్యాప్తంగా పర్యటిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ,అన్ని గ్రామాల్లో అభివృధి పనులను వేగవంతం చేస్తూ,మండల అభివృద్ధికి గాను ధర్మారెడ్డి కృషి చేస్తున్నాడని కొనియాడారు. నిండు నూరేళ్ళు ఈలాంటి పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమములో కేడీసీసీబీ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్,నాయకులు మిట్టపల్లి సుభాష్, మౌటం అశోక్, మెండురమేష్,పుల్ల శ్రీనివాస్,పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన డిఆర్ఓ రమాదేవి

●కరోనా పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోక తప్పదు

ములుగు ,నేటిధాత్రి విద్యార్థులకు సరైన బోధన అందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను ప్రారంభించిందని దీంతో ప్రతీ ఒక్కరూ కరోనా నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోక తప్పదని జిల్లా రెవెన్యూ అధికారి రమాదేవి అన్నారు.ములుగు జిల్లా అడవి మల్లంపల్లి జిల్లాప్రజాపరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునికి కరోనా పాజిటివ్ వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి రమాదేవి బుదవారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రమాదేవి మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో ఉదయం , సాయంత్ర వేళల్లో అన్ని తరగతి గదుల్లో హైపోక్లోరైడ్ ద్రావణాలు పిచికారి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అలాగే తక్షణ చర్యగా ఆ పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయునికి సూచనలు ఇచ్చారు. తరగతి గదుల్లో గాలి వచ్చేలాగా ఉండాలని, అలాగే విద్యార్థులు భౌతిక దూరం పాటిస్తూ ముఖానికి మాస్కు తప్పని సరిగా ధరించాలని తెలిపారు.ప్రతీ విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా బాధ్యత వహించాలని అన్నారు. పాఠశాల గేట్ ముందు, తరగతి గది ద్వారం ముందు శానిటైజర్ ఏర్పాటు చేయాలని అలాగే విద్యార్థులకు ప్రతీ రోజు కరోనా నిబంధనల పట్ల అవగాహన కల్పించాలని డిఆర్ఓ రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, తాసిల్దార్ సత్యనారాయణ స్వామి , ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ, గ్రామ సర్పంచ్ కుమార స్వామి,ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, ఎస్ఎంసి చైర్మన్ గోపీ, తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తాం

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లానేటిధాత్రి:మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి నియోజకవర్గం,ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోనిహౌ కల్యాణ్ నగర్ లోహౌ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ఈఈ లక్ష్మణ్హౌ ఆదికారులతో కలిసి బాక్స్ డ్రైనేజీ పనులు రోడ్డు సమస్య పోల్స్ శిఫ్టింగ్ తదితర సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలోడీఈ లొక్య, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రజిని కాంత్,సత్యనారాయణ, అశోక్ కిషోర్, కాలని వాసులు శ్రీమాన్ నారాయణ, బాస్కర్ రావు ఆగంబర్ రెడ్డి, రమణ రావు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న నాయకులు

మిర్యాలగూడ,నేటిధాత్రి:మిర్యాలగూడ శాంతి నగర్ కు చెందిన పక్షవాత బాధితుడు చేరుపల్లి నాగరాజు కు దాతల సహకారం తో ఇచ్చిన ఇడ్లి బండిని బీసీ ఉద్యోగుల సంఘ నాయకులు మారం శ్రీనివాస్ రాపోలు పరమేష్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీ ఉద్యోగలు, పద్మశాలి విద్యుత్ శాఖ ఉద్యోగులు, పద్మశాలి పోలీస్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు పెద్దల సహకారంతో ఉపాధి కల్పించడం జరిగింది అన్నారు.వారి జీవనోపాధి కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మా నుండి ఉపాధి కొరకు బండి సంబంధిత వస్తువులు వితరణ పొంది ఈరోజు 6 గంటలకు చెరువుపల్లి మాధవి నాగరాజు అశోక్ నగర్ కోమల మెడికల్ హాల్ ఎదురుగా ఇడ్లి బండి పెట్టించి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.వారి వ్యాపారం బాగా జరగాలని ఆశీర్వదించడం తో పాటు వ్యాపారానికి సహకరించాలని కోరుతున్నామని అన్నారు ఈ కార్యక్రమానికి ట్రాన్స్ జెండర్ మహిళలు కూడా వచ్చి దిష్టి తీసి మాధవి కుటుంబాన్ని ఆశీర్వదించారు, పద్మశాలి నియోజకవర్గం కన్వీనర్ పున్న రాములు, రాపోలు వెంకటేశ్వర్లు, జెయరాజు, నల్ల నాగభూషణం, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో పర్యటించిన కలెక్టర్ కృష్ణ ఆదిత్య

మల్హారావు నేటిదాత్రి తాడిచర్లలో పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల, తహసిల్దార్ కార్యాలయాల్లో తనిఖీ చేసే ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరోనా వ్యాక్సినేషన్ రిజిస్టర్ ను పరిశీలించి 50 శాతం ప్రజలకు మాత్రమే వ్యాక్సినేషన్ పూర్తి కావడం అసహనం వ్యక్తం చేసి వెంటనే 100% వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని, ప్రతిరోజు ఆసుపత్రి సిబ్బంది అటెండెన్స్ యాప్ లో హాజరు నమోదు చేయాలని, అడ్వాన్సు టూర్ డైరీలను మెయింటెన్ చేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఆస్పత్రికి వచ్చిన వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఏఎంఆర్ కంపెనీ వారు వారానికి మూడు రోజులు నియమించిన డాక్టర్ ను ఆసుపత్రిలోనే అన్ని రోజులు పూర్తిస్థాయిలో ఉండేలా నియమించాలని ఏఎంఆర్ కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి, ఆస్పత్రి వేస్టేజిని పూడ్చడానికి 2 గుంతలను తవ్వించాలని మండల పంచాయతీ అధికారి విక్రంను ఆదేశించారు.ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించి విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల హాజరు శాతం పరిశీలించారు.ఈ సందర్భంగా 50 శాతం మంది ఉపాధ్యాయులు వివిధ కారణాలతో సెలవుల్లో ఉండడంపై ప్రధానోపాధ్యాయులు మరియు ఎంఈఓ పై అసహనం వ్యక్తం చేసి ఒకరోజు 50 శాతం మంది ఉపాధ్యాయులు సెలవుల్లో ఉండకుండా చూడాలని, మధ్యాహ్నం భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, దాదాపు 18 నెలల తర్వాత పాఠశాలలు ప్రారంభమై విద్యార్థులు తరగతులకు వస్తున్నందున వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని, కరోనా నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండడంతో ఉపాధ్యాయులు మరియు సిబ్బందిని అభినందించారు. మధ్యాహ్నం భోజనం వండడానికి ఎల్పిజి గ్యాస్ సిలిండర్లను అందించేందుకు ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. అదేవిధంగా తాడిచర్లలో నూతనంగా నిర్మించిన హైస్కూల్ మరియు జూనియర్ కళాశాలకు కాంపౌండ్ వాల్ మరియు మరుగుదొడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఏఈ అశోక్ ను ఆదేశించారు అనంతరం తాసిల్దార్ కార్యాలయంని తనిఖీ చేసి క్లోజ్డ్ ఫైళ్ళను స్కానింగ్ చేసి ప్రత్యేకంగా గ్రామాలు, సర్వే నెంబర్ల వారీగా భూమీ వివరాలను రికార్డు చేయాలని, కరెంట్ ఫైళ్లను ఇ-ఆఫీసులో పొందు పరచాలని, సిబ్బంది అందరూ తప్పకుండా ఇ అటెండెన్స్ యాప్ లో హాజరు నమోదు చేయాలని తాసిల్దార్ శ్రీనివాస్ ను ఆదేశించారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి నిర్మాణంలో వున్న తాసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణంను త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపడతానన్నారు అనంతం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యంగా వర్షాకాలం కాబట్టి గ్రామాలలో సమర్థవంతంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, సరిగ్గా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు మెమోలు జారీ చేయాలని, అధిక వర్షాలు కురుస్తున్నందున ఎలాంటి ప్రాణ నష్టం కలగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, పెండింగ్లో ఉన్న రైతు వేదిక నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, అధికారులంతా తప్పకుండా ఇ-అటెండెన్స్ అప్ లో హాజరు నవోదు చేయాలని, కరోనా వ్యాక్సిన్ నెమ్మదిగా జరుగుతున్నందున త్వరగా 100% పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే మానేరు నదిలో జిల్లా ప్రాంతాన్ని గుర్తించేందుకు వర్షాలు తగ్గిన వెంటనే సర్వే చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్హారావు, మండల ప్రత్యేక అధికారి ఆర్.సుదర్శన్, ఎంపీడీవో నరసింహమూర్తి, ఎంఈఓ దేవానాయక్, జిల్లా మత్స్యశాఖ అధికారి జె.భాస్కర్, తాసిల్దార్ శ్రీనివాస్ డిప్యూటీ తాసిల్దారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏ ఐ సి టి యు జనరల్ బాడీ సమావేశం

నాగారం నేటిధాత్రి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏఐసిటియు జిల్లా కార్యాలయంలో ఏఐసిటియు అనుబంధ ప్రజా సంఘాల జనరల్ బాడీ సమావేశం జరిగినది ఈ సమావేశానికి ఏఐసిటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఆర్ రామ్ చందర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐసిటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే మాదిరిగా ఉంది గొప్పలు చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని, 1,రైతు వ్యతిరేక చట్టాలు, 2,నిరుద్యోగ భృతి, 3,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, 4,మూడెకరాల భూమి,ఏ ఒక్క పేద ప్రజలకు అందలేదని ఇట్టి విషయాల పై చర్చా కార్యక్రమం చేయడానికి సెప్టెంబరు 9 వ. తేదీ న సాయంత్రం 3గం లకు న్యూ డెమోక్రాసీ రాష్ట్ర కార్యాలయం మార్క్స్ భవన్ విద్యా నగర్ లోఅన్నీ ప్రజా సంఘాల రాష్ట్ర, అధ్యక్ష, కార్యదర్శి లతో కూడిన జాయింట్ సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశానికి. ఏ ఐ కె ఎఫ్, ఏ ఎస్ డబ్ల్యూ ఎఫ్,ఏ ఐ ఎఫ్ డి వై, ఈ ఐ ఎఫ్ డి ఎస్, ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు, ఏ ఐ సి టి యు, యూ పి ఎన్ ఎం, ప్రజా సంఘాల నాయకత్వం విధిగా ఈ సమావేశానికి హాజరు అయి జయప్రదం చేయాలని అన్ని అనుబంధ ప్రజా సంఘాల నాయకులకు ఏఐసిటియు మేడ్చల్ జిల్లా కమిటీ పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐక్య బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఈ బాలయ్య, సెంట్రింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బల్వంత్ రెడ్డి, మిల్లర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి,బిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, మాలాద్రి, దేవ సాగర్, తదితర నాయకులు పాల్గొన్నారు

చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

కొడకండ్ల:జనగామనేటిధాత్రి, సాయుధ పోరాట యోధురాలు, వీరనారి, చాకలి ఐలమ్మ జయంతి,వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కొడకండ్ల రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా పలువురు రజక సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలిగా తెలంగాణ కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన చాకలి చిట్యాల ఐలమ్మ కు గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. భూమి కోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. స్వాతంత్ర్యము రాక ముందు,వచ్చిన తరువాత రజకులు ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదని వాపోయారు. దళితులకు దళిత బందు ఏవిధంగా ఇస్తున్నారో,రజకులకు కూడా రజక బందు ఇవ్వాలని,50 సంవత్సరాల కు పెన్షన్లు ఇవ్వాలని, హెల్త్ కార్డులను జారీ చేయాలని వారు కోరారు. అదేవిదంగా సెప్టెంబర్10న వర్ధంతి, సెప్టెంబర్26న జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని,రజక సంఘాలు గ్రామ,మండల,జిల్లా కేంద్రంలో ఘనంగా జరుపుకోవాలని రజక సంఘాలను కోరారు. అదేవిధంగా జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని,ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘము నాయకులు దూదిగాని నాగరాజు, కొంద్రాతి ఉప్పలయ్య ,రాకేష్ ,ఎల్లయ్య, సోమన్న, రాములు, గురువయ్య, సోరాములు, నాగరాజు, కిరణ్, వేణు, పాల్గొన్నారు.

మల్హార్ లో నీట మునిగిన వరి

మల్హార్ రావు నేటిదాత్రి. మండలంలో 2200 ఎకరాలలో నీట మునిగిన వరి ప్రతి పంటలు చిన్న తుడ్ల లో 150 ఎకరాల మిరప నారు నీట మ్యూనిగిపోయిన్ది నష్టం అంచనా 25 లక్షల వరకు ఉంటుంది. వళ్లెంకుంట, కుంభం పల్లి శివారు లో బొగ్గుల వాగు, మానేరు వరద ఉద్రితో 85 ఎకరాల్లో ఇసుక మెటలు. తీగల వాగు అరెవాగు ఉద్రితి తో దుబ్బపేట, మల్లారం, దబ్బగట్టు, చిన్నతుడ్ల శివారు లో సుమారు 350 ఎకరాల్లో నీట మునిగిన వరి పంట. మానేరు డ్యామ్ ఉద్రితో తడిచెర్ల లోని వడ్డెపల్లి శివారు లో 950 ఏకరల్లో నీట మునిగిన వరి పంట, మరియు 50 ఎకరాల్లో ఇసుక మెటలు పెట్టినట్లు గా వ్యవసాయ శాఖ అధికారి మహేష్ అన్నారు జిల్లా అధికారులు ఆదేశాల మేరకు వరద తిగ్గిన తర్వత రైతు వారిగా సర్వే నిర్వహించి నివేదికను సమర్పిస్తామని అన్నారు

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

కరీమాబాధ్ నేలిధాత్రి లో2021 సంవత్సరానికి గాను వరంగల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ వల్లపురెడ్డి నరేందర్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ తెలుగు గారిని స్థానిక 40 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ మరుపల్ల రవి గారు మరియు స్థానిక ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు దుశ్శాలవా తో సత్కరించారు.శ్రీమరుపల్ల రవి గారు నరేందర్ రెడ్డి ని అభినందిస్తు మరిన్ని ఆవార్డులు అందుకోవాలని,తనకు ఆవార్డు వచ్చినట్లు గా అనిపించింది అని,మిగతా ఉపాధ్యాయులు కూడా రాబోయే కాలం లో అవార్డులు పొందాలని ఆకాక్షించారు .పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తాని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధాన్నోధ్యాయులు పార్టీ నాయకులు వగిలిశెట్టి అనిల్ కుమార్ లక్కకుల శ్యామ్ సాదిక్ వనం కుమార్ మరుపల్ల గౌతమ్ యాకుబ్ పాషా భరత్ ఉపాధ్యాయులు శ్రీకాంత్ రాజకుమారి, సమత,శోభ,రాములు,తిరుపతి,అహ్మద్ పాష,సుదర్శనం ,కృష్ణ మూర్తి, విజయ మరియు అరుణ్ గార్లు నరేందర్ రెడ్డినిఅభినందించారు. అక్షరాస్యత ప్రాముఖ్యతను వివరించారు.

కమిటీల ఎన్నికల సందడి

రాజన్న సిరిసిల్ల జిల్లా నేటిదాత్రి సెప్టెంబర్8 ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీలు వేయడానికి విచ్చేసిన ముఖ్య అతిథులు.జడ్పిటిసి సిద్దం వేణు , ఎంపీపీ ఉట్కురి వెంకటరమణ రెడ్డీ , టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ గొడుగు తిరుపతి , టిఆర్ఎస్వి మండల్ ప్రెసిడెంట్ ఎండ్ర చందన్ అధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా జంగిటి రమేష్ ను, యూత్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా సుదగొని ప్రశాంత్ గౌడ్ ను, బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా లింగంపల్లి రమేష్ ను, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా . కర్ణకర్, ఉపాధ్యక్షులుగా పండుగ ఆంజనేయులు ను, మహిళా గ్రామ శాఖ అధ్యక్షురాలిగా మల్లమారి చంద్రకళ ను, ఓ సి సెల్ అధ్యక్షునిగా అయిరెడ్డి వెంకటరెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి వెంకట నరసింహ రెడ్డి, నాయిని రమేష్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసన్మానం

ధర్మసాగర్, నేటిధాత్రి:రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన బోడిగే సతీష్, వెలుదండి ఈశ్వరయ్య లను బుధవారం తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డు గ్రహీత ముంజ వెంకట్రాజం గౌడ్ శాలువాను కప్పి ఘనంగా సన్మానించి, సర్టిఫికెట్ ను అందచేశారు. ఈ సందర్భంగా వెంకట్రాజం గౌడ్ మాట్లాడుతూ ఒక వ్యక్తి కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందాలన్నా చదువే మూలమని అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో 5వ తేదీన జరిగిన సన్మాన కార్యక్రమానికి హాజరు కాలేక పోయినా వారిని, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు బక్కని నర్సింహులు ఆదేశం మేరకు నేడు సన్మానించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

గుంతలను పూడ్చిన ఘనపూర్ పోలీస్

ఘనపూర్ స్టేషన్ జనగాం నేటిదాత్రి వరుసగా ఎడతెగని వర్షాలు వారం రోజుల నుండి కురుస్తున్న క్రమంలో స్టేషన్ ఘనపూర్ బస్టాండ్ సమీపంలోని సర్వీస్ రోడ్డు నందు గుంతలు ఏర్పడడంతో మోటార్ సైకిల్ పై వెళ్లే కొంతమంది వాహనదారులు కింద పడి పోవడం జరుగుతుంది.దానికి సంబంధించిన సమాచారం తెలుసుకున్న స్థానిక స్టేషన్ఘన్పూర్ ఏసిపి శ్రీ రఘునాథ్ వైభవ్ మరియు సిఐ శ్రీ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో ఏర్పడిన గుంతలను పరిశీలించి రోడ్డు భద్రత మరియు ప్రమాదాల నివారణలో భాగంగా రెండు లారీల గ్రానైట్ చిప్స్ ను గుంతలు ఏర్పడిన ప్రదేశాలలో పోయించడం జరిగింది.ఈ సమయంలో ఘనపూర్ ఏసిపి శ్రీ రఘునాథ్ వైభవ్ గారు మాట్లాడుతూ రోడ్డుమీద ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, ఇన్సూరెన్స్, పర్మిట్ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు ఈ సమయంలో ఎస్సై శ్రీ మహేందర్ రెడ్డి గారు మరియు పోలీస్ సిబ్బంది ఏ. ఎస్. ఐ, శ్రీ రవీంద్ర కుమార్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్ మోహన్, కుమార్, పాల్గొనడం జరిగింది.

ప్రమాదవశాత్తు బావిలో పడి యువతి మృతి

నేటిదాత్రి గూడూర్ గుగులోత్ సుగుణ రెడ్యా రాంచంద్రు తండా గుండగ..అనునామే మరియు తన చిన్నకూతురు అయిన మృతురాలు గుగులోత్ అనిత వ"18 సం. ఇరువురూ కలిసి వారి బంధువు ఆరోగ్యం బాగులేనందున పరమర్శించడానికి నిన్న.. సా. 04.00 గం. లకు వెళ్లి తిరిగి రాత్రి 8.00 గం. లకు ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో ఓరం పై నుండి నడుచుకుంటూ వస్తుండగా... సదరు మృతురాలు ఓరం పై నుండి కాలు జారీ ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న బావి లో పడగా మృతురాలు తల్లి సుగుణ మొత్తుకొనగా తండా వాసులు వచ్చి చూసి రాత్రి అయినందున మోటర్ల సహాయం తో నీళ్లు తొడగా ఈ రోజు ఉ. 11.00 గం. లకు మృతురాలుచనిపోయే ఉందని,ప్రమాదవశాత్తు బావి లో పడి చనిపోయేనదని సుగుణ పిర్యాది పై కేసు నమోదు అయినది..

సన్మానించిన మహిళా సంక్షేమ మండలి నాయకురాళ్లు

నేటిధాకనతి డెస్క్ 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ గార్లను సన్మానించిన భద్రకాళి మహిళా సంక్షేమ మండలి నాయకురాళ్లు"సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని భద్రకాళి మహిళా సంక్షేమ మండలి సభ్యులను 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ కోరారు బుధవారం రోజున 42 వ డివిజన్లోని డివిజన్ కార్యాలయంలో భద్రకాళీ మహిళా సంక్షేమ మండలి సభ్యులు కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ గార్లను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించినారు ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో డివిజన్ లోని పేద ప్రజలకు మాస్కులను, నిత్యవసర వస్తువులను అందించి వారికి అండగా ఉన్నారని అన్నారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు భద్రకాళీ మహిళా సంక్షేమ మండలి సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ముందు ముందు కూడా ఈ సేవా కార్యక్రమాలను నిర్వహించాలని వారిని కోరారు. భద్రకాళి మహిళా సంక్షేమ మండలి వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నా వంతు సహకారాన్ని అందిస్తానని గుండు చందన పూర్ణచందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి మహిళా సంక్షేమ మండలి అధ్యక్షురాలు పోతు రమాదేవి, కార్యదర్శి గజ్జి రమాదేవి, కోశాధికారి చిట్ల సంధ్యారాణి, ఉపాధ్యక్షులు కావటి రమాదేవి, సహాయ కార్యదర్శి చిట్ల రమ్య, ముఖ్య సలహాదారులు బైరిశెట్టి కవిత, బజ్జూరి జయగౌరీ కార్యవర్గ సభ్యులు మిట్టపెల్లి రమాదేవి, మాటేటి శారద, తిరునగిరి గీత, పోతు ధనలక్ష్మి, పంగ అనూష తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

రామన్నపేట నేటిదాత్రి యాదాద్రి జిల్లారామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేసినారు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కల్లూరి నరేష్ యువజన కాంగ్రెస్ మండల వర్కింగ్ అధ్యక్షులు అప్పం గోయల్ మహమ్మద్ జానీ శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానం చేయండి జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహ్మద్ జమీరొద్దీన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కి యువజన కాంగ్రెస్ యువ శక్తి అని అటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని రాబోయే ఎన్నికల్లో యువ నాయకులు అంతా సైనికులుగా పని చేసి అధిక స్థానాలు గెలిపించాలని వారు అన్నారు సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు మిర్యాల మల్లేశం కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బర్ల స్వామి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఎజాస్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాసాని రాజు మండల యువజన కాంగ్రెస్ నాయకులు మహేశ్వరం అశోక్ దావునూరి చింటూ నామా నంది నవీన్ మహమ్మద్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సర్వీస్ కోచింగ్ సద్వినియోగం చేసుకోవాలి

ములుగు జిల్లా , నేటిధాత్రి :మైనారిటీల సంక్షేమ శాఖ నియంత్రణలో పని చేస్తున్న తెలంగాణ స్టేట్ మైనారిటీస్ స్టడీ సర్కిల్ మైనారిటీల విద్యార్థుల కొరకు 2021-22 విద్యా సంవత్సరానికి గాను యూపీఎస్సి , సిఎస్ఏటీ 2022 సివిల్ సర్వీసుల కొరకు ఉచిత కోచింగ్ నిర్వహిస్తోందని దానికి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి జెర్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా అభ్యర్థులకు 33.33% సీట్లు , డివ్యాంగుల కొరకు 3% రిజర్వేషన్ ఉందన్నారు. తెలంగాణ స్టేట్ మైనారిటీస్ స్టడీ సర్కిల్, హైదరాబాద్ లో మొదటి సారి ప్రవేశం పొందాలనుకునే మైనారిటీ అభ్యర్థులు అందరు ఎంట్రన్స్ టెస్ట్ కు హాజరు కావాలని, అడ్మిషన్ మెరిట్ ఆధారంగా ఉంటుంద ని అన్నారు. అభ్యర్థుల తల్లిదండ్రులు/సంరక్షకుల వార్షిక ఆదాయం సంవత్సరానికి రూ. 2 లక్షలకు మించరాదని యూపీఎస్సి , సిఎస్ఏటీ - 2022 సివిల్ సర్వీసుల ఆప్టిట్యూడ్ టెస్ట్ లో అడ్మిషన్ కొరకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు చెందినా మైనారిటీ కమ్యూనిటీలు అనగా(ముస్లిమ్, క్రిస్టియన్, సిఖ్, జైన్, బుద్ధిస్ట్ , పార్శీ) యొక్క ఏ వైనాజనరల్,ప్రొఫెషనల్ డిగ్రీ అభ్యర్థుల నుండి ఈ నెల 9 నుండి వెబ్ సైట్ www.tmreis.telangana.gov.in పై ఆన్ లైన్ దరఖాస్తులు కొరుచున్నట్లు, దరఖాస్తుల స్వీకరణకు ఆఖరి తేది ఈ నెల 18 వరకు అని వివరించారు. జిల్లా హెడ్ క్వార్టర్స్ లో గల తెలంగాణ మైనారిటీల గురుకుల పాఠశాలల్లో ఈనెల 26 న ఉదయం 10 గం.నుండి మ. 12 గంటల మధ్య స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించబడుతుంది. సవివరమైన నోటిఫికేషన్ వెబ్ సైట్ www.tmreis.telangana.gov.in లో అప్ లోడ్ చేయబడుతుందని అధికారి జెర్ర కుమార్ తెలిపారు.

అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

✱డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

పాలకుర్తి: జనగామనేటిధాత్రి,ఎన్నికల సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాలసొమన్న ,డివైఎఫ్ఐ మండల నాయకులు భెల్లి సతీష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక టిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని రెండు పర్యాయాలుగా నిరుద్యోగులను మోసం చేస్తోందనిఅన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య. ఉపాధి కల్పనలో ఘోర వైఫల్యం చెందాయని, దేశవ్యాప్తంగా ఉన్న కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. రోజురోజుకు నిరుద్యోగ సమస్య రెట్టింపు అవుతుందని కరోనా కారణంగా అనేక లక్షల మంది ఉపాధి కోల్పోయారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి విద్య. ఉపాధి రంగంలో ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించి వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న లక్షా 91 వేల 126 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వేయాలని అన్నారు. నిరుద్యోగులు అందరికీ నిరుద్యోగ భృతి ఇవ్వాలని. లేనియెడలడివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువకులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో బెల్లి శశికుమార్ ,సాయి కుమార్,బి సాగర్, పులి ప్రవీణ్, రాకేష్. రవి,రాజు, బిట్టు, అశోక్ పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

ఒకటో డివిజన్ గ్రామ కమిటీ నియామకం

హనుమకొండ, నేటిదాత్రి గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఒకటివ డివిజన్ పలువేల్పుల గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆరూరి రమేష్ ఆదేశానుసారం ఎన్నికల కోర్ కమిటీ సభ్యుల సమక్షంలో పలు వెల్పుల గ్రామ కమిటీ అధ్యక్షుడుగా పోతర బోయిన లోకేష్ యాదవ్ , ప్రధాన కార్యదర్శిగా పానుగంటి కిరణ్, ఉపాధ్యక్షులుగా అలువాల భానుప్రకాశ్, కార్యదర్శిగా కడారి నరేష్, కోశాధికారిగా ఎమ్.ఎ అశి, కార్యవర్గ సభ్యులుగా ఇస్మాయిల్ పోతరబోయిన నాగరాజు, గనిపాక విజయ్ బండారి రమేష్, గ్రామ యూత్ అధ్యక్షునిగా విజేందర్ యాదవ్, ఎస్సీ అధ్యక్షునిగా పవెందర్, సోషల్ మీడియా కన్వీనర్గాదేవరకొండఆకా ష్,నియవి ంతులైనారు. ఈ సందర్భంగా లోకేష్ యాదవ్ మాట్లాడుతూ పలువెల్పుల గ్రామ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కి యాభ్కె ఏడువ డివిజన్ మాజి కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లుకి, చల్లా వెంకటేశ్వర్లు రెడ్డికి గ్రామ పెద్దలకు నాతో నియమితులైన టిఆర్ఎస్ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల ఇన్చార్జీలుగా మాజీ 57వ డివిజన్ కార్పోరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు డివిజన్ అధ్యక్షులు చల్లా వెంకటేశ్వరరెడ్డి, నేరేళ్ల శ్రీధర్, కందుకూరు చంద్రమోహన్, కూడా డైరెక్టర్ రమేష్, దేవరకొండ సుధాకర్,అలువాలప్రశాంత్,పోతరబోయిన అంకూస్,ఎండీఖాదర్ బాబా,బండారిసుమన్యాదవ్,భూపా ల్,రాజేష ్,వినయ్,శ్రీధర్,అలువాల రాజకోమురయ్య,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీలను పర్యటించిన 31 డివిజన్ సుజిత్

హనమకొండ నేటిధాత్రి ఈరోజు 31 వ డివిజన్ సుజిత్ నగర్ నక్కల వాడ దీనదయాళ్ నగర్ కాలనీలను పర్యటించిన కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ మండలి విముక్త జాతులు సంచార జాతులు ఆర్థిక సంచార జాతులు సామాజిక న్యాయం ఎస్టి ఎస్సి బిసి విముక్తి సంచార జాతులు అభివృద్ధి సంక్షేమ బోర్డు మెంబర్ టి.నరసింహ గారు 31 వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజన్న గారు మరియు లక్ష్మణ్ నాయక్ గారు ఈ పర్యటన సందర్భంగా కోతుల జాతులకు సంబంధించిన కుటుంబాలను ఎటువంటి ప్రభుత్వ క్షేమాలు అందలేదని వారి జీవనాధారం మెరుగు పడే విధంగాచూడాలని సంబంధించిన అధికారులను ఆదేశాలు జారీ చేయడం జరిగినది అదేవిధంగా స్థానిక విద్యుత్ ఏ .ఈ లకు విద్యుత్ కొరత లేకుండా చూడాలని మిషన్ భగీరథమీరు నీళు వచ్చే విధంగా చూడాలని ఆ అధికారులను ఆదేశించారు కార్పొరేటర్ రాజన్న గారు మాట్లాడుతూ అర్హత కలిగిన వారికి డబుల్ బెడ్ రూమ్ లో వచ్చే విధంగా చూడాలని అధికారులకు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజన్న గారు లక్ష్మణ్ నాయక్ గారు జిల్లా వైద్య బృందం డిఆర్ఓ ఎమ్మార్వో ఎమ్ హెచ్ మరియు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు

బెస్ట్ న్యూస్ పిక్చర్స్ అవార్డు

హైదరాబాద్ నేటఇధాత్రి: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ గ్రేటర్ హైదరాబాద్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో బెస్ట్ న్యూస్ పిక్చర్స్ అవార్డు మంగళవారం రవీంద్రభారతి లో ముఖ్య అతిథి సుచిర్ ఇండియా సంస్థ చైర్మన్ కిరణ్ చేతుల మీదుగా మరియు అతిథులుగా విచ్చేసిన రవీంద్ర భారతి సంచాలకులు మామిడి హరికృష్ణ సమక్షంలో తీసుకోవడం చాలా ఆనందదాయకం ఈ కార్యక్రమం లో ఈనాడు దినపత్రిక చీఫ్ ఫోటో ఎడిటర్ కేశవులు ది హిందూ చీఫ్ ఫోటో ఎడిటర్ సతీష్ మరియు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

అక్రమంగా మట్టి దందా

- అనుమతులు లేకుండా దర్జాగా మట్టిని తరలిస్తున్న వైనం
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- మట్టి తరలింపును వెంటనే ఆపాలి
- గ్రామ సర్పంచి, కార్యదర్శికి వినతి పత్రము అందించిన యువత

ఘనపూర్ స్టేషన్, నేటిదాత్రి: మండలంలోని తానేదార్ పల్లి పరిసర ప్రాంతాలలో ఉన్న గుట్టల నుండి ఎర్రమట్టిని అక్రమంగా, ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నారని గ్రామ యువత మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. గ్రామంలోని శివారు ప్రాంతాలలో గుట్టల నుండి తీసిన ఎర్రమట్టిని లారీలు ట్రిప్పర్ లలో వందల ట్రిప్పుల మట్టిని తరలిస్తున్నారు అని,వీటి అనుమతులను పరిశీలించాలని గ్రామ యువత ఫిర్యాదు చేశారు. లారీలు, ట్రిప్పర్ లు రాత్రనక పగలనక గ్రామ వీధుల నుండి అతి వేగంతో మితిమీరిన ఓవర్ లోడ్ తో ప్రయాణం చేస్తుండడంతో గ్రామాలలోని రోడ్లు భారీ వాహనాల రాకపోకలతో ధ్వంసం అవుతూ దెబ్బతింటున్నాయని యువత పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఈ మట్టి తరలింపు విషయంలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల చంద్రమౌళి, మంద అనిల్, గాదె శ్రీకాంత్, యాకోబు లు పాల్గొన్నారు.

పాకాలలో పర్యాటకుల సందడి

ఖానాపురం నేటిధాత్రి: పాకాలలో పర్యాటకుల సందడి పాకాల సరస్సు మత్తడి పోస్తున్న సందర్భంగా వ్యవసాయ కూలీలు పంట పొలాల నాట్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అందరూ పాకాల సరస్సు దగ్గరకు వచ్చి యాట పోతుల తో కట్ట మైసమ్మ తల్లి కి మొక్కులు చెల్లించి పాకాల మత్తడి దగ్గర పసుపు కుంకుమ వేసి కొబ్బరికాయ కొట్టి గంగమ్మ తల్లి దర్శించుకున్నారు. పర్యాటకుల సందడే సందడి పాకాల ఆయకట్టు కింద రైతులకు రెండు పంటలకు నీరు అందుతాయని చాలా సంతోషాన్ని వ్యక్తం చేశా రు.పరాయటకులు పాకాల మత్తడి మరియు పార్కు చూడడా నికి భారీగా

- పాఖల కట్ట మైసమ్మ కు మొక్కులు
- వనభోజనాలకు తరలివస్తున్న ప్రజలు

వస్తున్నారు నిండుకుండలాగా పాకాల చెరువు, బోటింగ్ షికారు ఒక్కటే తక్కువ అని అంటున్నారు. బోటింగ్ కూడా ఉంటే బాగుండు అని అన్నారు. జిల్లా అధికారులు స్పందించి బోటింగ్ షికారు పెట్టించాలని కోరారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

దామెర, నేటి ధాత్రి: మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో టిఆర్ఎస్ కార్యకర్తల అభిమానుల ప్రజల మధ్యన ,మండల పార్టీ అధ్యక్షుడు నేరెళ్ల కమలాకర్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, భారీగా టపాకాయలు పేల్చి ,చల్లా ధర్మారెడ్డి ఫోటో ఉన్న భారీ కేకును కట్ చేసి, పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా అధ్యక్షుడు కమలాకర్ మాట్లాడుతూ ,పరకాల అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇలాం టి పుట్టినరోజు వేడుకలు మరె న్నో చేసుకోవాలని ఆ దేవుణ్ణి కోరుకుంటున్నా మని , నూత నంగా ఏర్పడిన దామెర మం డలను అభివృద్ధి పథంలో ముందు

కు తీసుకువెళుతూ అనునిత్యం ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటున్న నేత అని అన్నారు, అదేవిధంగా వివిధ గ్రామాలలో, కార్యకర్తలు ,నాయకులు, ప్రజలు, ధర్మారెడ్డి కి,కేక్ కట్ చేసి,పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,ఎంపీపీ కాగితాల శంకర్,జెడ్పిటిసి కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ జాకిర్ అలీ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృపాకర్ రెడ్డి, గండు రాము, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బిల్లా రమణ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, కార్యదర్శి పుణ్ణం సంపత్, జిల్లా నాయకులు దా మెరుపుల శంకర్, పిఎసిఎస్ చైర్మన్ రాజు, దామెర గ్రామపార్టీ అధ్యక్షులు బత్తిని రాజు,కార్యకర్త లు,సం తోష్, కిషోర్,రాజు,రవి, స్వామి, బిక్షపతి,స దానందం,కిరణ్, అని ల్, కుమార్,కార్యదర్శి ప్రసాద్,వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీ సీలు ,నాయకులు ,యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు,

మృతి చెందిన దంపతుల కుటుంబాకి ఆర్థిక సహాయం

వీణవంక నేటి ధాత్రి: వీణవంక మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో రపాల రామస్వామి సమ మ్మ దంపతులు గత నెల రోజులుగా ఆరోగ్యం క్షీణిస్తూ అనారోగ్యంతో మృతి చెందారు వాళ్లకు ఉండడానికి ఇల్లు కూడా లేదు సరిగా గత ఐదు రోజులక్రితం రపాల సమమ్మ చనిపోయింది గత రెండు రోజుల క్రితం తన భర్త రామస్వామి చనిపోయాడు వాళ్ల కుటుంబానికి బ్రాహ్మణ పల్లి గ్రామంలో నాలుగో వార్డు వార్డ్ మెంబర్ మండల కోమల కుమారస్వామి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది గాజుల రవీందర్ టిఆర్ఎ

స్ పార్టీ అధ్యక్షుడు పార్టీ తరపున 10 వేల రూపాయలు అందజేయడం జరిగింది గ్రామంలోని ప్రజలు 10 వేలు అందజేయడం జరిగింది సహాయం అందజేయడం జరిగింది దీనిలో గాజుల రవీందర్. మండల కుమారస్వామి. మండల కొమురయ్య , మల్లేష్. రాజయ్య. మంజుల రామ,జగన్,రాజ్ కుమార్,అశోక్, మల్లేష్ ,రాయ కోమురు కొండయ్య,తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు ఇవ్వాలి

ఖానాపురం నేటిధాత్రి: ధర్మరారావుపేట గ్రామంలో సీపీఎం గ్రామ పార్టీ అద్వర్యంలో అకాల వర్షానికి కూలిపోయిన ఇళ్లను సందర్శించడం జరిగింది అనంతరం సీపీఎం మండల నాయ కులు యర ప్రశాంత్ మాట్లాడుతూ.తెరాస ప్రభుత్వం ఏర్పడి 7 సవత్సరాలు గడిచిన ఎన్నికలో ఇచిన హమిలు అమలు చేయక పోవడం సిగ్గు చేటు అని అన్నారు .డబుల్ బెడ్ రూమ్ పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్య మంత్రి ఇప్పుడు ఎక్కడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శంకుస్థాపనలు తప్పా ప్రజలకు ఇచ్చిన దాఖలు లేవన్నారు మాటలు తప్ప ఆచరణ లో లేదన్నారు ప్రజలను మభ్యపెట్టి అధికారం లోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం వచ్చిందన్నారు

రెండు రోజుల క్రితం వర్షానికి గ్రామాలలో ఉన్న పేద ప్రజల ఇంట్లోలోకి నీళ్లు రావడంతో పాటు గోడలు కూలిపోయయి.అన్నారు బంగారు తెలంగాణ పేరుతో తెలంగాణ రాష్ట్రంలో పేదలను పట్టించుకునే నాధుడే లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అంతేగాక అధికారులు స్పందించి ఇల్లు లేని పేదలకు గుర్తించిలని అన్నారు. లేని యెడల ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తమన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ నాయకులు ఓడపల్లి ప్రవీణ్, గొనె మహేందర్, సోమన్న, కుమార్, బాధితులలు బోడ రవి, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు

డా.అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ పండగ

నేటి ధాత్రీ మొగుళ్లపల్లి: మండలం, ఆకినపల్లి గ్రామం లో, తండ్రి డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని 05 09 2021 నాడు తీసుకురావడం జరిగింది.డా.బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహా ఆవిష్కరణ పండగని త్వరలో నిర్వహించబోతున్నాం అని తెలుపుతూ, ఇట్టి కార్యక్రమానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులని , దళిత సంఘాల నాయకులని ఆహ్వానించడం జరుగుతుంది. కావున ఇట్టి కార్యక్రమాన్ని విజయవ ంతం చేయడానికి, జిల్లాలోని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతు న్నాం.ఇట్టి కార్యక్రమాన్ని అంబెడ్కర్ విగ్రహ ప్రతిష్టాపన నిర్వాహక సంగం సభ్యుల ఆధ్వర్యం లో నిర్వ హించ

బోతున్నాం.విగ్రహ దాత దూడపాక పోచయ్య (డిప్యూటీ తహశీల్దార్ రిటైర్డ్) మరియు.అధ్యక్షులు సరిగొమ్ముల నారాయణ , ఉపాధ్యక్షులు దూడపాక రమేష్ , ప్రధానకార్యదర్శి దూడపాక రాజు,మరియు సభ్యులు దూడపాక భద్రయ్య , దూడపాక ప్రభాకర్, దూడపాక జెలేందర్, గడ్డం రమేష్, సరిగొమ్ముల సతీష్, దూడపాక సమ్మయ్య , దూడపాక రవికుమార్, మరియు ఆకినపల్లి గ్రామ ప్రజలు.

ఆర్థిక సహాయం చేసిన అభిమానులు

నడి కూడ నేటి ధాత్రి: మండలం లోని నడి కూడ గ్రామంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయ ం మరియు నిత్యావసర సరుకుల ను ఇవ్వడం జరిగింది. సెప్టెంబ ర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భ ంగా ఎలాంటి కార్యక లాపాలకు డబ్బులు వృధా చేయకుండా ఆ డబ్బును నిరుపేదలకు సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో రాయరాకుల నరేష్,కాకి శ్రీకాం త్(సినీ నటుడు) దుప్పటి రాకేష్, గోనెల

నాగరాజు,వెంకటేష్, ఐపీఎస్ స్కూల్ డైరెక్టర్ కూమార్ , జీవి లార్వెన్ సొల్యూషన్స్ డైరెక్టర్ వీర ప్రసాద్, బాబు, డాక్టర్ నాగేష్, ఆంజనేయ ప్రసాద్, నగరం సతీష్ తదితరులు పాల్గొన్నారు.ఇలాగే ప్రతి సంవత్సరం చేస్తామని చెప్పారు. వీరి అభిమానానికి గ్రామస్తులు అభినందించారు. ప్రముఖుల జన్మదిన వేడుకలను ఇలాగె జరుపుకుంటే వారి నిజమైన అభిమానానికి నిదర్శనం అని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

వైభవంగా బద్దిపోచమ్మతల్లి బోనాల పండుగ

నర్సంపేట, నేటిధాత్రి: వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని చంద్రయ్య వల్లి గ్రామంలో బద్దిపోచ మ్మతల్లి బోనాల పండుగ వైభవంగా జరిగింది. జోగిని మామిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బోనాల పండుగ ఉత్సవం ఘనంగా జరిగింది జోగిని శ్రీనివాస్ నిర్మాణం చేసిన బద్దిపోచ మ్మతల్లి దేవాలయం లో వేడుకలు నిర్వహించారు .ముందుగా జోగిని శ్రీనివాస్ ప్రత్యేక బోనాలతో గ్రామ దేవతలైన పోచమ్మతల్లి దేవాల యం, భూలక్ష్మి దేవాలయం, హనుమాన్ దేవాలయం తో పాటు గ్రామ పుర వీధుల్లో వద్ద కు డప్పు చప్పులు, ఒగ్గు కళాకా రుల వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు.బద్దిపో చమ్మతల్లి దేవాలయంలో అమ్మవా రికి కళ్యాణమహో త్సవం నిర్వహి

- బద్దిపోచమ్మతల్లి దేవాలయంలో పూజలు
- జోగిని మామిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బోనాలు

ంచారు.ఒగ్గు కళాకారులతో అమ్మవా రి జీవిత చరిత్ర కథను ప్రజలకు వినిపించారు.అలాగే ప్రత్యేక బోనాల మధ్యన పెద్దపట్నం అంగరంగ వైభ వంగా వేశారు.అనంతరం దూప దీప నైవేద్యాలతో మొక్కులు తీర్చుకున్నా రు.ఈ సందర్భంగా జోగిని శ్రీనివాస్ గ్రామ భవిష్యవాణి తెలుపుతూ గ్రామం లో ప్రజలందరికీ పంటలు పండి సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిం చారు.గ్రామంలో ఎలాంటి అంటువ్యాధులు రాకుండా ఉండాలని అమ్మవారి ని వెడుకున్నట్లు తెలిపారు.అలాగే గ్రామంలోని ప్రజలు బోనాలు చెల్లించి దూప దీప నైవేద్యాలు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,శివసత్తులు,భక్తులు,కళాకారులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటి

రాజన్న సిరిసిల్ల నేటిదాత్రి: ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్. గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీలను వేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర) సాంస్కృతిక సారతి చైర్మేన్ మానకొండూర్ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు ఈ రోజు గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామశా ఖ అధ్యక్షులులిటిఆర్ఎస్ పార్టీ సంకటి కొంరయ్య యాదవ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గొడిశెల జితెందర్ గౌడ్,కరివెద కర్ణాకర్ రెడ్డి,తెరాస పార్టీ మీడియా కన్వినర్ మీసరగండ్ల అనిల్ కుమార్,గ్రామ రైతు బంధు అధ్యక్షులు కేతిరెడ్డి

సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మాతిరెడ్డి మంజుల కిషన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గొల్ల మల్లారెడ్డి,దళిత సంఘాల జిల్లా అధ్యక్షులు పసుల బాల్ రాజ్ పిఏసిఎస్ మాజీ.డైరెక్టర్ పసుల నర్సయ్య,నాయ కులు పసుల బాబు,అంభేడ్కర్ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు మాంకాలి శ్రీనివాస్,మున్నూర్ కాపు సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు బొప్ప శ్రీనివాస్,ల్యాగల బాగయ్య,ఏల్లారెడ్డి,కీర్తి సంపత్ ,కోరెం వెంకన్న,రేగుల బిక్షపతి,బండారి లింగం,బండారి రవి,రాజమహ్మమద్,తదితరులు పాల్గొన్నారు.

ఏటివాగు బ్రిడ్జి పై గుంతలు గుంతలు

ఖానాపురం నేటి ధాత్రిఎ మండలం లోని అశోక్ నగర్ టు పాకాల వెళ్ళు ఏటివాగు బ్రిడ్జి దగ్గర రోడ్డంతా గుంతలు గుంతలుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికీ ఒక వైపు వర్షాలు కురుస్తున్నాయి ప్రతి సంవత్సరం పాఖాల అలుగు పోసి, ఈ వాగు రోడ్ పై నుండి నీరుతో మునిగిపోతూ ఉంటుంది. గతంలో కూడా పలు సంఘాలు ఏటి వాగు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగింది.అయినా ఇంతవరకు దీన్ని పట్టించుకునే నాధుడే లేక పోయే జిల్లా అధికారులు, ప్రజాప్రతి నిధులు వస్తున్నారు పోతున్నారు కానీ ఈ బ్రిడ్జి నిర్మాణం గురించి ఏ ఒక్కరు పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు, పాకాల సరస్సు

అందచందాలను చూడడానికి పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు. ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు, పాలకులు ఏమాత్రం రోడ్డు మరమ్మతులు గురించి ఎవరు పట్టించుకోవడం లేదని పాకాల సరస్సు చూడడానికి వెళుతున్న పర్యాటకులు మరియు కొత్తగూడ మండల వెళ్లే ప్రయాణికులు కోరుతున్నారు.ఇప్పటికైనా ఏటివాగు బ్రిడ్జి దగ్గర ఆరోడ్డు మరమ్మతులు చేయించి ప్రయాణికులకు ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు.

రోడ్డు మరమ్మత్తు పనులు చేపడతం

చెన్నారావు పేట-నేటిధాత్రి: చెరువు కొమ్ముతాండ రోడ్డు మరమ్మత్తు పనులు చేపడ తామని సర్పంచ్ బోడ విజయ బద్దు నాయక్ అన్నారు మండలంలోని చెరువుకొమ్ము తండ గ్రామ పంచాయతీ నుండి పాపయ్యపేట వెళ్లే మట్టి రోడ్డు రెండు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలకు నాలుగు చోట్ల రోడ్డు వరద ఉధృతి తెగిపోవడం జరిగింది. గ్రామ రైతులు ప్రజలు పని నిమిత్తం అటు గా పొలాలకు పాపయ్యపేట వెళ్లాలంటే తీవ్రంగా ఇబ్బందులు. పడుతున్నారు చాలా మందికి రైతులకు వరిపంట పత్తి.పంటల నష్టం జరిగింది సంబంధిత అధికారులు వెంటనే స్పం

- రోడ్డును పరిశీలించిన సర్పంచ్, గ్రామస్తులు

దించి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు అలాగే సర్పంచ్ గ్రామస్తులు అట్టి రోడ్డును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ విజయ బద్దు నాయక్ .గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోడ దంజ్యా. వార్డ్ మెంబర్ భూక్య అరుణ రవి. వెంకన్న. నరేష్. ఈర్య.రైతులు పాల్గొనడం జరిగింది.

ఉత్సవ కమిటీ అధ్యక్ష ఎన్నిక

భీమదేవరపల్లి నేటిదాత్రి : ముల్కనూర్ మేజర్ గ్రామ పంచాయతీలో వివేకానంద యూత్ వినాయక మరియు దుర్గాదేవి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా సకినాల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది.వివేకానంద యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా గత 25 సంవత్సరాలుగా ముగించుకొని 26 వ సారి విగ్రహ ప్రతిష్ట చేయబోతున్నారు.లివివేకానంద యూత్ ఉత్సవ నూతన కమిటిగా గౌరవ అధ్యక్షులు-బైరీ రాంబాబుఅధ్యక్షులు-సకినాల రమేష్ ఉపాధ్యక్షులు-దూలం జగన్నధాన కార్యదర్శి-పిల్లల శ్రీధర్కోశాధికారి-వుడుత శ్రీనాథ్,సహాయ కార్యదర్శి గుడికందుల శ్రీకాంత్,గౌరవ సలహాదారులు గుడికందుల.కిషోర్,ముఖ్య సలహా దారులు: పిల్లల రమేష్, పోతుగంటి, రాకేష్,బసవరా జు,రమేష్,మరాయు కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది.

షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధం

నేటిదాత్రి గూడూర్: షార్ట్ సర్క్యూట్ తో వృద్ధురాలి పెంకుటిల్లు పూర్తిగా లగ్నం అయింది వివరాల్లోకి వెళితే గూడూరు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన గుడి ఇ భర్త రామోజీ (లేట్)అనే వృద్ధురాలు పూరి గుడిసె సోమవారం రాత్రి 12 గంటలకు షాప్ కు తో పూర్తిగా దగ్ధమైంది గుడిసెలో ఉన్న సామాగ్రి టేకు మంచాలు వస్తువులు పాసుపుస్తకాలు బ్యాంక్ పాస్ బుక్ వాటితో పాటు 40 వేల రూపాయలు నగదుతో పాటు ఇంట్లోనే మొత్తం పూర్తిగా కాలిపోయింది ఆమె తెలిపారు ఈ ఘటన సుమారుగా మూడు లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు తమని ప్రభుత్వమే ఆదుకోవాలని వృద్ధురాలు బోరున విలపిస్తూ కన్నీరుమున్నీరు పెడుతూ రోజువారి కూలి పని చేసుకుంటూ మూటగట్టుకున్నారు ఇల్లు కాలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉందని గ్రామస్తులు తెలిపారు.

నాయి బ్రాహ్మణ ,రజకులకు ఉచిత కరెంట్ మీటర్ల పంపిణీ

మిర్యాలగూడ, నేటి ధాత్రి: టిఎస్ ఎస్పిడిసి ఎల్ మిర్యాలగూడ డివిజన్ వారి ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ మరియు రజకులకు ఉచిత 250 యూనిట్లు మరియు మీటర్లు కరెంటు బోర్డు స్విచ్ లు సర్వీస్ వైర్ పంపిణీ చేసిన గౌరవ శాసన సబ్యులు నల్లమోతు భాస్కర్ రావు పట్టణంలోని టీఎస్ ఎస్పిడి సిఎల్ మిర్యాలగూడ డివిజన్ కార్యాలయంలో నాయి బ్రాహ్మణ మరియు రజకులకు పంపిణీ కార్యక్రమం కుల సంఘాలతో చేపట్టడం జరిగింది అర్హులైన వారందరికీ మీటర్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కృషి చేస్తోందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని కులాల సంక్షేమానికి ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి సమాన ప్రాముఖ్యతను ఇస్తోంది. 250 యూనిట్ల ఉచితవిద్యుత్ ఇవ్వాలనే నిర్ణయం లక్షలాది మంది నాయీ బ్రాహ్మణ మరియు రజక కుటుంబాలకు ఎంతో సహాయపడుతుందని విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని మరియు అలాగే సమస్యలు త్వరితంగా పరిష్కారం చెయ్యాలి అని అధికారులని ఆదేశించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజినల్ ఇంజనీర్ వై మురళీధర్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ తిరునగరు భార్గవ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శ్రీ కుర్ర విష్ణు, డీసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్న భీమోజ్ నాగార్జున చారి, బాసాని గిరి, కౌన్సిలర్ శ్రీ అమృతం దుర్గా సత్యం, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు జంపాల సత్యనారాయణ, కేతపల్లి యాదగిరి, రజక సంఘ అధ్యక్షులు ఎర్రబెల్లి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి కుమ్మరకుంట్ల సుధాకర్ , నల్లగంతుల నాగభూషణం, ఏ డీ ఈ వేణుగోపాల్ గారు, రెవెన్యూ క్రాంతి కుమారి, ఏఈలు వెంకట్ రెడ్డి, ఉదయ్ కుమార్, మిషన్ లాల్, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, రాజేష్ రవీందర్ రెడ్డి, జే ఏ ఓ శ్రీనివాస్ గారు, నిఖిత, బాబురావు, మారం శ్రీనివాస్, మదుపు సైదులు, తోట వెంకటేశ్వర్లు, బచ్చు రామచందర్, సోమ చారి, రాజేశ్వరరావు విజయ్ కుమార్ శంకర్ నాయక్ ప్రభాకర్ రెడ్డి దామోదర్ గారు లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చల్లా జన్మదిన వేడుకలు

నడికూడ నేటి ధాత్రి: మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో తెరాస మండల యూత్ మరియు టిఆర్ఎస్వి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే చల్లా కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి జిల్లా అధ్యక్షుడు బొల్లే భిక్షపతి, నడికూడ మండల జెడ్పిటిసి కోడెపాక సుమలత కర్ణాకర్ ,మండల పార్టీ అధ్యక్షుడు భీముడి నాగిరెడ్డి, నడికూడ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి దురిశెట్టి చంద్రమౌళి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు సుధాటి వెంకన్న, సర్పంచ్ రేకుల సతీష్ పర్న్ ము తిరుపతి రెడ్డి, మేకల సతీష్ నడికూడ మండలం యూత్ అధ్యక్షుడు పోచంపల్లి రఘుపతి ప్రధాన కార్యదర్శి బొల్లారం అనిల్ ,డైగా రాజు ఉపాధ్యక్షులు సూరాబు శ్రీకాంత్, గుడికందుల శివ,పిల్లల సుమంత్ , బాసిక ప్రశాంత్,వై ప్రశాంత్ ,రాజు రమేష్ వెంకన్న పోశాల అశోక్ గౌడ్ తదిరులు పాల్గొన్నారు.

వర్షానికి దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

జమ్మికుంట, నేటిధాత్రి : మంగళవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి మండల పరిధిలో దెబ్బతిన్న రోడ్లను జమ్మి కుంట మండల ఇన్చార్జ్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ క్షేత్రస్థాయి లో పరిశీలించిండు. పరిశీలించిన సందర్భంగా సంబంధిత పంచాయ తీరాజ్ ఏఈ, డిఈలతోని మాట్లాడి రోడ్లు దెబ్బతిన్నటువంటి ప్రాంతాల ను మరమ్మతు చర్యలను చేపట్టాలని సూచించారు. అంతకుముందు కోరప ల్లి గ్రామానికి చెందిన పలువురు కుమ్మరి సంఘం నాయకులు తెరాస లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని. కుమ్మరుల సంక్షేమా నికి కూడా అవసరమైనటువంటి నిధులను కేటాయించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీరాం శ్యామ్, జిల్లా రైతుబంధు మెంబర్ లింగారావు, మాజీ మార్కెట్ చైర్మన్ సత్యనారాయణరావు, సర్పంచ్లు కల్పన-తిరుపతి, రమా-రాజయ్య, ఎంపీ టీసీలు రాజేశ్వర్ రావు, మమత తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ గర్భధారణతో మేలు జాతి దూడలు

వేలేరు, నేటి ధాత్రి: కృత్రిమ గర్భధారణతో మేలు జాతి దూడలు జన్మిస్తాయని రాష్ట్ర రైతు బంధు అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కృత్రిమ గర్భధారణతో జన్మించిన దూడలను ప్రదర్శించారు. జాతీయ కృత్రిమ గర్భధారణ 3వ దశ ను ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ రైతన్నలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి పశుపోషణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంద ని అన్నారు .సీఎం కేసీఆర్ 5 డెయిరీ లకు ప్రకటించిన లీటర్ కు రూ. 4 ను సకాలంలో అందేవిధంగా కేసీఆ ర్ దృష్టికి తీసుకెళ్లుతానని తెలిపారు. త్వరలోనే వేలేరు మండలానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే రాజ య్య మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ అందిస్తున్న పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గోపాలమిత్రలు అంకిత భావంతో పనిచేయాలని, పశువులలో వచ్చే వ్యాధులను గుర్తించి రైతులకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. పల్లె ప్రగతికి పశుపోషణ ఎంతో ముఖ్యమైనది అన్నారు. టిఎస్ఎల్డీఏ చైర్మన్ సీహెచ్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణ నిర్వహించడానికి ఎదలో ఉన్న పశువును స్థానిక పశు వైద్యశాలల్లో కానీ, గోపాలమిత్రల ద్వారా కానీ పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ చేపించాలని సూచించారు. అనంతరం కృత్రిమ గర్భధారణ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి , జడ్పిటిసి చాడ సరిత, సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి, టీఎస్ఎల్డీఏ సీఈఓ మంజువాణీ, డీఎల్డీఏ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, డీఎల్డీఏ సీఈఓ రఘుబాబు, వైస్ ఎంపీపీ ఆంగోతు సంపత్, తహశీల్దార్ సమ్మయ్య, ఎంపీడీఓ రవీందర్, కో ఆప్షన్ సభ్యులు జానీ, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, డాక్టర్ రణధీర్ రెడ్డి, ఆయా గ్రామాల గోపాలమిత్రలు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముంపు బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

జమ్మికుంట, నేటిధాత్రి: అకాల వర్షాలతో ఇండ్లలోకి నీరు చేరి తీవ్రంగా నష్టపోయినటువంటి కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని జమ్మికుంట పట్టణ ఇంచార్జ్, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో సోమవారం రాత్రి కురిసిన బారీ వర్షానికి ఇండ్లలోకి నీరు చేరి నష్టపోయిన కుటుంబాలను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లతో కలిసి అంబేడ్కర్ కాలని, హౌజింగ్ బోర్డ్ కాలనీతో పాటు పలు కాలనీలను వరంగల్ ఎమ్మెల్యే, జమ్మికుంట పట్టణ ఇంచార్జ్ నన్నపునేని నరేందర్, టీఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు. ముంపుకు గురైన వారి ఇండ్లకు వెళ్లి వారితో మాట్లాడారు. వారికి బోజనం, వసతి, సరిపడా రేషన్ అందజేయాలని మున్సిపల్ కమీషనర్ సుమన్, తహసిల్దార్ రాజారెడ్డిలకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతీ కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం పనిచేసే పార్టీ అన్నారు. ఇక్కడ చైర్మన్, కౌన్సిలర్లు,నాయకులు,యువకులు ప్రజల్లో ఉంటూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్నారన్నారు. వరదలు వచ్చినప్పుడైనా జనాలను పట్టించుకోని ఈటల రాజేందర్ రేపు గెలిస్తే ఏం పట్టించుకుంటారని అన్నారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, నష్టపోయిన వారికి ప్రభుత్వం పక్షాన నష్టపరిహారం అందజేస్తామని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్, తెరాస నాయకులు రామ్ రాజబాబు, ఆలేటి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల ఆత్మీయ సమ్మేళన సభ

వీణవంక నేటిదాత్రి: వీణవంక మండలంలో ని దేశాయిపల్లి పి ఎస్ కె గార్డెన్స్ లో వీణవంక మండల స్థాయి ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ ముదిరాజులకు ఎక్స్ ఎల్ బండ్లు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీయించి ముదిరాజులల కు చేపల పెంచుకోవడానికి రైతులు పంటలు పండించుకోవడానికి కావలసినంత నీరు నిల్వ ఉండడానికి మన కేసీఆర్ కారకుడు కాదా ముదిరాజులకు రైతులకు రైతు బీమా లాగా ముదిరాజులకు ముది రాజు బీమా తెస్తామన్నారు ముదిరాజులకు చేపల మార్కెట్ లు ఏర్పాటు చేస్తామన్నారు బిజెపి ప్రభుత్వం పెట్రోల్ ధరలు డీజిల్ ధరలు గ్యాస్ ధరలు పెంచింది దొడ్డు వడ్లను కోనను అంటుంది దీని కా బిజెపికి ఓటు వేసేది ఎందుకు వేస్తాం ఏం చేసిందని చేస్తాం ఇకనుండి మీకు అందరికీ హరీష్ రావు కౌశిక్ రెడ్డి టిఆర్ఎస్ అభ్యర్థి గెలు శ్రీనివాస్ అండగా ఉంటాం మీరందరూ గెల్లు శ్రీనివాస్ కు ఓటేసి గెలిపించగలరు అని మాట్లాడారు ఈ కార్యక్రమ సభలో హుజురా బాద్ ఇంచార్జ్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, సంద్ర వెంకటవీరయ్య ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, పాడి కౌశిక్ రెడ్డి , జడ్పీటీసీ మాడ వనమాల సాధవరెడ్డి, ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, %ూూజూ% చైర్మన్ మవురపు విజయ్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ లత, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వర్షానికి రోడ్ల అంతరాయం

నేటిధాత్రి మొగుళ్లపల్లి: మండలంలోని ఇప్పల పల్లి నుండి మొగుళ్లపల్లికి పోతుగల్ నుండి వెళ్ళే రోడ్డు మరియు అంకుషాపూర్ నుండి మేదరమెట్ల మద్య రోడ్డు పార్లపల్లి నుండి పెద్ద కోమటిపల్లి మధ్య రోడ్డు కొరికిశాల నుండి ములకలపల్లి మద్య రోడ్డు అదేవిధంగా 30 గృహాలు వర్షానికి శిథిలమై పొగా 7 జంతువుల ప్రాణనష్టం జరిగింది అని ఎమ్మార్వో సరిగొమ్ముల సమ్మయ్య తెలియజేశారు. శిథిలమైన రోడ్లను ఎంపీడీవో కృష్ణవేణి సిబ్బంది జెడ్ టిసి సమ్మయ్య ఎంపీటీసీ రామచం ద్రారెడ్డి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బలుగురీ తిరుపతి రావు మరియు సర్పంచులు పరిశీలించారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

కొడకండ్ల, నేటిధాత్రి: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని టీఎస్యుటీ ఎఫ్ జిల్లా కార్యదర్శి పి.వెంకటాద్రి అన్నారు. మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది తో కలిసి భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమ ంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగుల నూతన వేతన అమలులో జరుగుతున్న జాప్యానికి నిరసనగా ఆయా కార్యాలయాల వద్ద నిరసన తెలుపుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్సిఓ బి.వెంకటే శ్వర్లు, సిఓ రాజ్యలక్ష్మి,ఎల్ఇఆర్పి శోభారాణి, సిఆర్పిలు జవ్వాజి జ్ఞానా నందం, బాలాజీ, అనిల్ కుమార్,రాము,పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్త బదిలీలలో వరంగల్ హోమ్ గార్డ్

జగిత్యాల నేటిదాత్రి: రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీలలో వర ంగల్ కు బదిలీ పై వెళుతున్న డీఎస్పీ ప్రతాప్ ని ఎస్పీ శాలువా, పూల మాలతో ఘనంగా సన్మానిం చారు. అనంతరం ఇతర అధికారులు డీఎస్పీ సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడు తూ కరోన ఫస్ట్ వేవ్, సెకండ్ వేవ్ వంటి విపత్కర పరిస్థి తుల్లో క్రింది స్థాయి సిబ్బందిని ఎప్ప టికప్పుడు సమన్వయం చేసుకుంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించారని, పోలీస్ శాఖలో ఉన్న 5 యస్ ఇంప్లిమెంటేషన్ ను జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో అమలు చేయ డానికి చాలా బాగా కృషి చేశారు అన్నారు. జిల్లా లో నిర్మించిన ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ మరియు ట్రాఫిక్ మొబైల్ ఎగ్జిబిషన్ వ్యాన్ ను తయారు చేయడంలో ప్రతాప్ చాలా బాగా పనిచేశారు అని ముఖ్యంగా కోవిడ్ వాక్సినేషన్ కి సంబంధించి పోలీసు అధికారులు మరియు సిబ్బంది వ్యాక్సినేషన్ తీసుకునేలా ప్రత్యేక చొరవ చూపించి వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ వారిని వ్యాక్సిన్ తీసుకునే విధంగా మోటివేట్ చేశారని అన్నారు. అనంతరం డీఎస్పీ ప్రతాప్ మాట్లాడుతూ జిల్లా లో సుమారు 5 సంవత్సరాల పాటు నిర్వర్తించిన విధులు సంతృప్తి నిచ్చాయని, క్రింది స్థాయి పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారం మరువలేనిది అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ శ్రీ కె. సురేష్ కుమార్ డీఎస్పీ లు రాఘవేంద్రరావు,ప్రకాష్, బాల్ రెడ్డి, ఎఒ చంద్ర మోహన్, ఆర్ఐ నవీన్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ సరిలాల్,ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ రాజు మరియు డిపిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పర్యవేక్షించిన మున్సిపల్

జగిత్యాల నేటిదాత్రి: మున్సిపల్ కమిషనర్ నీరు నిలిచిన శివారు మరియు లోతట్టు ప్రాంతములలో సందర్శించినారు. తులసి నగర్ లో ఇండ్ల మధ్య నీరు నిలిచిన ప్రదేశములను పరిశీలించి పారిశుధ్య సిబ్బంది ద్వారా కొంత మేర నీరు తొలగించినారు. నిలువ నీటిలో ఆయిల్ బాల్స్ వేయించలని, అట్టి ఏరియా అన్నింటిలో దోమలు వృద్ధి చెందకుండా అంటి లార్వా స్ప్రే చేయించాలని పారిశుధ్య సిబ్బందిని అదేశించినారు. అలాగే అట్టి ప్రాంతములలో నీరు నిల్వకుండా శాశ్వత పరిష్కార పనులు చెప్పట్టుటకు ప్రతిపాదనలు తయారు చెయలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షల దృష్ట్యా ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఏమైనా సమస్యలు ఉంటే సమాచారం అందిస్తే వెంటనే పరిష్కరిస్థామని, సీజనల్ వ్యాధుల కారకాలు అయిన దోమల నివారణ కై ఇంటిలో మరియు ఇంటి పరిసరములలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. వీరి వెంట ఎఈ ఆయుబ్ ఖాన్, సానిటరి ఇన్స్పెక్టర్ రాము మరియు సిబ్బంది ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

వీణవంక నేటిధాత్రి: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.మండల కేంద్రము లోని స్థానిక ఎం ఆర్ సి భవనం లో ఇంచార్జి ఎంఈఓ నర్సిహ్మారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 8 మంది ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులుగా కే కిషన్ రెడ్డి బేతిగల్ ,ఇస్సాక్ అలీ మామిడాల పల్లి, వేణుగోపాల్ ఎలాబాక, ఎండి సాబీర్ ఖాన్ ఎలాబాక ,సునీత మామిడాల పల్లి, శ్రీనివాస్ హిమ్మత్ నగర్, అయేషా ఘన్ము క్ల మోడల్ స్కూల్ ,మనోజ్ కేరళ హై స్కూల్ లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికకాగా జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక వనరుల అభివృద్ధి కేంద్రం లో సన్మానం చేసి శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం వారు చేసిన సేవలను కొనియాడారు.

గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్నిక

నేటిధాత్రి డెస్క్: టీపీసీసీ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదేశముల మేరకు ఈ రోజు పంతిని గ్రామ కాంగ్రెస్ పార్టీ ,యూత్ కాంగ్రెస్ మరియు అనుబంధ సంఘాల కమిటీలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడిచర్ల.శ్రీనివాస్ గారి ఆధ్వర్యము లో ఎన్నుకోవడం జరిగింది. గ్రామ పార్టీ అధ్యక్షునిగా మాడూరి.మల్లేశం,ఉపాధ్యక్షులుగా నస్కురి. యెల్ల కుమార్,ఐలపాక .సమ్మయ్య,ప్రధాన కార్యదర్శిగా సమ్మెట.రాజు, కార్యద ర్శిగా యాట.సంపత్,కోశాధి కారిగా దంనని.మల్లేశం కమిటీ సభ్యులుగా ఐలపా క.బిక్షపతి, బత్తిని. సమ్మయ్య ,తాళ్లపెల్లి. ఐలయ్య,పిన్నింటి.రామ రావులను ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మాడూరి .రాజు,ఉపాఫ్యాక్షులుగా వడిచెర్ల.సుమ న్, కార్యదర్శి గా కల్లెపు. అజయ్ ,కోశాధికారి గా జన్ను. రాజు, కమిటీ సభ్యులుగా తూల.అజ్జి, ఐలపాక. నాగరా జు,సట్ల.రాజు,సట్ల సందీప్ లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. బీసీ సెల్ అధ్యక్షులుగాబుల్లి.రవి,ఉపాధ్యక్షులుగా శాన.శంకర్,కార్యదర్శిగా పోన్న.రాజయ్య,కోశాదికా రిగా కే.సదానందంలను ఏస్సీ సెల్ కమిటీ అధ్యక్షునిగా తాళ్లపెల్లి.కుమారస్వామి,ఉపాధ్యక్షునిగా గద్దల.సుధాకర్,కార్యదర్శి గా జన్ను. రాజు,కోశాధికారిగా బరిగల.ప్రసాద్ లను, గ్రామ మహిళ అధ్యక్షురాలిగా బండి.పావని,ఉపాధ్యక్షులుగా ఉప్పునూతుల.సోమల క్ష్మి, కార్యదర్శిగా బరిగల కల్యాణి,కోశాధికారిగా దాట్ల.వీరలక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు పోలేపేల్లి.బుచ్చిరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సమ్మెట.మహేష్,యస్సి సెల్ మండల అధ్యక్షులు యాకర సాంబయ్య,నాయకులు వుప్పునూతుల.సమ్మయ్య, చిర్ర.శ్రీను, బాల్య.మహేష్,బరిగల.స్వామి ,బండి.రమేష్ ,మాడూరి. రాజులు పాల్గొన్నారు

కమిటీల ఎన్నిక కార్యక్రమ నిర్వహన

జగిత్యాల నేటిదాత్రి: తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర పార్టీ ఆదేశాను సారం జగిత్యాల పట్టణ పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా స్థానిక 23,24,25,39 వార్డుల వార్డు మరియు అనుబంధ కమిటీల ఎన్నిక కార్యక్రమం జగిత్యాల పట్టణ బీట్ బజార్ ఎల్ఎల్ గార్డెన్స్ లో జరగగా ఈ కార్యక్రమంలో పాల్గొని ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

యువజన కేంద్రం ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్

ములుగు జిల్లా ప్రతినిధి , నేటిధాత్రి: 75 సంవత్సరాల స్వతంత్ర ఉత్సవాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఆజాది క అమృత్ మహోత్సవ్ లో బాగంగా ఈనెల 11 ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి లిటిల్ ఫ్లవర్ పాఠశాల వరకు ఫ్రీడమ్ రన్ కార్యక్రమం నిర్వహించుటకు వరంగల్ నెహ్రూ యువ కేంద్రం నిర్దేశించినట్లు నెహ్రూ యువ కేంద్రం, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటరమణచారీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యువజన క్రీడల శాఖ వారితో కలిసి సంయుక్తంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని పౌరులు,క్రీడాకారులు, విద్యార్థులు ఉద్యోగులు యువతీ యువకులు తప్పకుండా హాజరై ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం కోరారు.

చిన్న పిల్లల్లో ఈ 9 లక్షణాలు గనుక ఉంటే ఎముకల క్యాన్సర్ వచ్చిందని అర్థం

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ప్రపంచవ్యాప్తంగా ప్రజలను పట్టి పీడిస్తున్న అతి ప్రాణాంతకమైన వ్యాధుల్లో క్యాన్సర్ కూడా ఒకటి. కణాలు ఇంత అసాధారణ రీతిలో ఎందుకు పెరుగుతాయి అనే విషయానికి సంబంధించి నిర్దిష్టమైన కారణం ఎవ్వరు కనుక్కోలేకపోయారు. ఒకవేళ ఈ వ్యాధిని ప్రారంభదశలోనే గనుక గుర్తించగలిగితే, కీమో తెరఫీ మరియు మిగతా చికిత్సలను ఉపయోగించి క్యాన్సర్ కణాలను నాశనం చేయవచ్చు. కానీ, తర్వాత దశల్లో గుర్తించగలిగినట్లైతే చావు ఒక్కటే మార్గం. పెద్దల్లోనే కాకుండా చాలామంది పిల్లలు కూడా ఈ మధ్య కాలంలో క్యాన్సర్ బాధితులుగా మారుతున్నారు. చిన్నపిల్లలను పట్టిపీడిస్తున్న క్యాన్సర్ వ్యాధుల్లో అతిముఖ్యమైనది ఎముకల క్యాన్సర్. ఈ క్యాన్సర్ గనుక సోకినట్లైతే ప్రాంతకమైన క్యాన్సర్ కణితి మృదులాస్థి కణాలు మరియు యముకల దగ్గర పెరుగుతుంది, అంతేకాకుండా వాటి చుట్టుపక్కల ఉన్న కణజాలాల్ని నాశనం చేస్తుంది. కాబట్టి మీ పిల్లల్లో ఎముకల క్యాన్సర్ కు సంబంధించిన లక్షణాలు ఏమైనా ఉన్నాయా అనే విషయాన్ని, ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండటం ముఖ్యం. మీ పిల్లల్లో ఎప్పుడైతే క్యాన్సర్ కణితి, ఎముకల్లో పెరుగుతుందో దానినే ఎముకల క్యాన్సర్ అంటారు. ఇది చాలా అరుదుగా వచ్చే క్యాన్సర్ మరియు క్యాన్సర్ కాకుండా ఉండే కణితులు ఎలా ఉంటాయో ఇంచుమించు అలంటి లక్షణాల్నే ఈ ఎముకల క్యాన్సర్ కలిగి ఉంటుంది. కాబట్టి ఎముకల క్యాన్సర్ కు సంబంధించిన లక్షణం ఏదైనా కనబడినట్లైతే, ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించి ఈ వ్యాధిని గుర్తించడం చాలా ముఖ్యం. ఇలా చేయడం వల్ల మీ పిల్లలను ఆరోగ్యంగా ఉంచుకోగలరు. ఓస్టెయోసార్సోమా మరియు ఈవింగ్ సార్కోమా. పిల్లల లో వచ్చే ఎముకల క్యాన్సర్ రకాల గురించి ఈ క్రింద సవివరంగా చెప్పబడింది. 1. ఓస్టెయోసర్కోమా :ఈ రకమైన ఎముకల క్యాన్సర్, చాలా సాధారణంగా సోకే క్యాన్సర్. ఇది ముఖ్యంగా యుక్త వయస్సులో పెరుగుతున్న వ్యక్తుల పై విపరీతమైన ప్రభావం చూపుతుంది మరియు అలాంటి వ్యక్తులకే ఎక్కువగా సోకే అవకాశాలు ఉన్నాయి. ఎముకల క్యాన్సర్ సోకిన పిల్లల్లో దాదాపు సగం శాతం మంది ఓస్టెయోసర్కోమా బాధితులే అని అధ్యయనాలు చెబుతున్నాయి. ఎప్పుడైతే ఎముకలు పెద్దవిగా పెరుగుతుంటాయో, అటువంటి సమయంలో ఓస్టెయోసర్కోమా అనేది టిబియా అనే ప్రాంతంలో వృద్ధి చెందుతుంది. మోచిప్ప ప్రక్కన ఉండే చర్మపు ఎముకను టిబియా అంటారు, ఫెమర్, మోచిప్ప ప్రక్కన ఉండే తొడ ఎముక భాగాన్ని ఈ పేరుతొ పిలవడం జరుగుతుంది లేదా హుమెర్స్, భుజానికి పై భాగంలో పక్కన ఉండే ప్రాంతంలో ఇది పెరిగే అవకాశం ఉంది. 2. ఈవింగ్ సర్కోమా :ఓస్టెయోసర్కోమా తర్వాత, పిల్లలో వచ్చే ఎముకల క్యాన్సర్ లలో రెండవ అతిభయంకరమైన క్యాన్సర్ రూపం ఈవింగ్ సార్కోమా. ఈ ప్రాంతకమైన క్యాన్సర్ కణితి, ఎముకలు పెరిగే మధ్య భాగంలో అయినా పెరుగుతుంది లేదా పుర్రె, వెన్నుముక, ఛాతి ఎముక, కాలర్ ఎముక, కాఫ్ ఎముక, కటి ఎముక మరియు పక్కటెముకలు ఉండే ప్రాంతంలో ఇది పెరుగుతుంది. ఈ ఈవింగ్ సర్కోమా అనేది ఎముకల్లో కాకుండా మృదువైన కణజాలాల్లో ఎక్కువగా పెరిగే అవకాశం ఉంది. పిల్లలు పెద్దల్లా, వారు పడే నొప్పిని, అనుభవిస్తున్న బాధను బయటకు చెప్పలేరు. అందుచేత మనం పిల్లలకు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించాలి మరియు వారి యొక్క ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. మీ పిల్లలకు అనూహ్యంగా ఏదైనా కణితి ఏర్పడటం ప్రారంభం అయితే, వెనువెంటనే దగ్గరలో ఉన్న వైద్యుని దగ్గరకు వెళ్లి పరీక్షలు చేయించండి. పిల్లల్లో వచ్చే ఎముకల క్యాన్సర్ కు సంబంధించిన లక్షణాలు మరియు సంజ్ఞలు ఎముక ఎముకకు విభిన్నంగా ఉంటుంది. అయితే ఇందుకు సంబంధించిన లక్షణాలు ప్రారంభ దశలోనే మనకు కనిపిస్తాయి. చివరి దశ వరకు వేచి ఉండాల్సిన అవసరంలేదు. ఈ లక్షణాలను గుర్తించి అర్థం చేసుకొని అందుకు అనుగుణంగా వ్యవహరించాల్సిన బాధ్యత మీ పైనే ఉంది. ఏదైనా చిన్న దెబ్బ తగిలిన లేదా చిన్నతనంలో కోట్లటలో భాగంగా వాచిపోయి ఉండి ఉండవచ్చు అని అనిపించవచ్చు. కానీ, అందుకు మించిన అర్థం ఉందని గుర్తించాలి. పిల్లల్లో వచ్చే ఎముకల క్యాన్సర్ యొక్క లక్షణాలు ఎలా ఉంటాయి అనే విషయాన్ని ఈ వ్యాసంలో తెలుసుకోబోతున్నాం. 1. నొప్పి :పిల్లలు ఏ రకమైన ఎముకల క్యాన్సర్ తో బాధపడుతున్నప్పటికీ కూడా, వారిని విపరీతంగా నొప్పి వేధిస్తూ ఉంటుంది. ఇదే విషయమై వారు ఫిర్యాదులు కూడా చేస్తుంటారు. ఎముకల్లో క్యాన్సర్ కు సంబంధించిన కణితి పెరుగుతూ ఉంటుంది అని తెలియజేసే అతిముఖ్యమైన లక్షణాల్లో ఇది కూడా ఒకటి. ఎముకలో ఏ భాగంలో అయితే ఇది మొదలవుతుందో, అక్కడ మొదట నొప్పి ప్రారంభం అవుతుంది లేదా ఆ ఎముకకు దగ్గర్లో ఉన్న ప్రాంతంలో అయినా నొప్పి మొదలవుతుంది. మీ పిల్లలు కాళ్లల్లో



నొప్పి ఉంది అని పిర్యాదు చేస్తే, ఆటల్లో తగిన దెబ్బ అయి ఉంటుంది అని అనుకోని అశ్రద్ధ చేయకండి. ఒకవేళ నిజంగానే ఆటల్లో దెబ్బ తగిలి ఉంటే అది కొద్దిరోజుల్లోనే నయం అవుతుంది. కానీ, కణితి వల్ల వచ్చే నొప్పి రోజు రోజుకు పెరుగుతుంది తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. రోజులు పెరుగుతున్న కొద్దీ నొప్పి కూడా విపరీతంగా పెరుగుతుంది మరియు ఇలాంటి సందర్భంలో ఏదైనా ఆయింట్మెంట్ లేదా పెయిన్ కిల్లర్ వాడితే ఆ నొప్పిని అది కుత్రిమముగా మాత్రమే తగ్గించగలవు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో, ఈ నొప్పి అతి భయంకరంగా ఉంటుంది. ఒకవేళ మీ పిల్లవాడు గనుక ఏదైనా శారీరిక పనుల్లో గనుక పాల్గొన్నట్లైతే అటువంటి సమయాల్లో నొప్పి మరింతగా పెరుగుతుంది. ఉదాహరణకు, కణితి గానుగ కాళ్లల్లో ఉంటే, గనుక పిల్లవాడి యొక్క కాలు రోజులు గడుస్తున్నా కొద్దీ నిర్జీవంగా మారిపోతాయి. 2. ఉబ్బిపోవడం లేదా బొడుపు ఏర్పడటం :ఎముకల క్యాన్సర్ ని గుర్తించే ప్రక్రియలో అతి ముఖ్యమైన రెండవ లక్షణం ఇది. ఈ క్యాన్సర్ సోకిన ప్రాంతంల మొద్దుబారినట్లు ఉంటుంది లేదా ఉబ్బిపోయినట్లు ఉంటుంది. ఎప్పుడైతే ఈ వ్యాధి భారిన పడిన ప్రాంతం ఉబ్బిపోయి ఉంటుందో, అటువంటి సందర్భంలో ఆ ప్రాంతంలో కణితి ఏర్పడబోతోంది అనే విషయం అందరికి అర్థం అవుతుంది. ఈ కణితిని గనుక కాళ్ళు లేదా చేతుల పై వస్తే వెంటనే మనకు కనపడుతుంది. కానీ, ఛాతి భాగంలో లేదా కటి ఎముక భాగంలో వస్తే మాత్రం బాగా పెద్దది అయ్యేవరకు మనకు కనబడదు. 3. కుంటుకుంటూ :ఒకవేళ కాలిలో గనుక ఈ క్యాన్సర్ కణితి ఏర్పడినట్లైతే, నడవటం బాగా ఇబ్బందికరంగా ఉంటుంది. ఇటువంటి సమయంలో కుంటుకుంటూ కూడా నడవాల్సి రావొచ్చు. ఇటువంటి సమయంలో పిల్లలకు నడవటానికి విపరీతంగా ఇబ్బందిగా ఉంటుంది మరియు రోజులు గడుస్తున్నాన్న కొద్దీ కళల్లో కాళ్లల్లో చలనం తగ్గిపోతుంది మరియు నిర్జీవంగా మారిపోతాయి. 4. కదిలించడానికి కష్టతరంగా ఉంటుంది :మీ పిల్లలు గనుక చేయి లేదా కాలుని కదిలించడానికి ఇబ్బంది పడుతుంటే, ఆ సమయంలో ఖచ్చితంగా వైద్యుడిని కలవాలి అనే విషయం మరచిపోకండి. ఆటల్లో ఆడుతున్న దెబ్బ వల్ల కూడా ఈ పరిస్థితి ఏర్పడవచ్చు. కానీ, నొప్పి గనుక అలానే చాలా కాలం కొనసాగుతున్నట్లైతే, ఎముకల క్యాన్సర్ ప్రారంభ దశలో ఉందని అర్థం. 5. బలహీనమైన ఎముకలు :ఎప్పుడైతే ప్రాంతకమైన క్యాన్సర్ కణితి, ఎముకలు మరియు దానికి దగ్గరలో ఉన్న మృదువైన కణజాల పై ఏర్పడుతుందో, అటువంటి సమయంలో ఎముకలు చాలా బలహీనంగా మారిపోతాయి. ఎటువంటి కారణం లేకపోయినప్పటికీ కూడా ఎముకల్లో గనుక పగుళ్లు వస్తే, మీ పిల్లలు చిన్నతంలో వచ్చే ఎముకల క్యాన్సర్ తో బాధపడుతున్నట్లు అర్థం. ఈ క్యాన్సర్ యొక్క ప్రభావం వల్ల ఎముకలు చాలా బలహీనంగా మారిపోతాయి మరియు పిల్లవాడు ఏ చిన్న శారీరిక పనిచేసిన కూడా ఎముకలు విరిగిపోతాయి. అటువంటి సమయంలో అనూహ్యంగా ఎముకలు విరిగిపోవచ్చు లేదా విపరీతమైన బాధని అనుభవించాల్సి వస్తుంది. 6. జ్వరం :సంవత్సరంలో కాలాలు మారుతున్న సమయంలో, సాధారణముగా చిన్నపిల్లలు వీటికి బానిసలుగా మారుతుంటారు మరియు ముఖ్యంగా జ్వరం వేధిస్తూ ఉంటుంది. జ్వరం రావడానికి ఎటువంటి కారణం లేకపోయినప్పటికీ వచ్చిందంటే ఆ స్థితి చాలా భయానకం అయినదని అర్థం. వ్యక్తులు ఎవరైతే క్యాన్సర్ వల్ల జ్వరం వచ్చి బాధపడుతుంటారో, అటువంటి సమయంలో క్యాన్సర్ కణాలు శరీరంలో ఒక ప్రాంతం పై ప్రభావం చూపిస్తుందని అర్థం. ఇది ప్రారంభదశ కాదు. కానీ, ఇది ఒక భయానకమైన దశ. 7. అలసట :మీ పిల్లలు గనుక సరైన మోతాదులో పోషకాహారం తీసుకున్నప్పటికీ కూడా విపరీతమైన అలసటతో ఉంటారో లేదా శక్తిహీనంగా అనిపిస్తారో అటువంటి సమయంలో త్వరగా వైద్యుని సలహా తీసుకోవడం మంచిది. ఎందుకంటే, ఈ అలసట అనే లక్షానికి క్యాన్సర్ కి సంబంధం ఉందని గతంలోను రుజువుఅయ్యింది. ఇలానే ఎందుకు జరుగుతుందంటే, క్యాన్సర్ కణాలు మనకు ఆహారం నుండి వచ్చే శక్తిని అంతా అవి తీసుకుంటాయి. దీని వల్ల శరీరం చాలా బలహీనంగా ఉంటుంది.

8. బరువు తగ్గటం :ఒకవేళ మీ పిల్లలు గనుక అనూహ్యంగా బరువు తగ్గిపోయినట్లైతే, అటువంటి సమయంలో వైద్యుని సలహా తీసుకోండి. క్యాన్సర్ బాధితులుగా మారిన చాలామంది వ్యక్తులు అనూహ్యంగా తమ బరువుని కోల్పోతూ ఉంటారు. మీ పిల్లల్లో కూడా ఇలాంటి లక్షణాలు లేదా వీటికి దగ్గరగా ఉండే లక్షణాలు కనపడినట్లైతే, మీ శరీరంలో ఎముకల క్యాన్సర్ ప్రవేశించబోతుంది అని అర్థం. 9. రక్తహీనత :శరీరంలో క్యాన్సర్ కణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి అనే విషయాన్ని చెప్పే లక్షణాల్లో రక్త హీనత కూడా ఒకటి.

ఇలా ఎందుకు జరుగుతుందంటే, క్యాన్సర్ కణాలు శరీర లోపల ఉండే కణజాలాలను విపరీతమైన ఇబ్బంది పెడతాయి. కొన్ని సందర్భాల్లో లోపల ఉండే కణజాలాల్లో రక్తం కూడా కారుతుంది. ఒకవేళ మీ పిల్లల శరీరంలో హిమో గ్లోబిన్ స్థాయిలు తక్కువగా గనుక ఉన్నట్లయితే, మీ పిల్లల పై అది చాలా ప్రతికూల ప్రభావం చూపుతుందని మరియు చాలా భయానకమైన పరిస్థితులలోకి అడుగుపెడుతున్నారని తెలియజేస్తుంది. ఓస్టెయోసర్కోమా అనే ఈ వ్యాధి తక్కువలో తక్కువ కనీసం 5% మందికి సోకుతుందట. అంతేకాకుండా, మోకాలికి పక్కన ఉండే ఎముకల్లో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది.

మరో వైపు ఈవింగ్ సర్కోమా తక్కువలో తక్కువ 4% మందిలో కనపడుతుంది. అంతేకాకుండా, అమ్మాయిల కంటే కూడా అబ్బాయిల్లో బాల్యంలో వచ్చే క్యాన్సర్ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఎముకల క్యాన్సర్ కి సంబంధించి పైన చెప్పబడినటువంటి లక్షణాలు ఏమైనా, మీ పిల్లల్లో కనపడినట్లైతే వెనువెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఎప్పుడుగాని వ్యాధులు వచ్చిన తర్వాత నయం చేసుకోవడం కంటే కూడా, రాకుండా నిరోధించడం ఉత్తమం. ఒకవేళ ఎవరికైనా ఓస్టెయోసర్కోమా సోకినట్లైతే అటువంటి వారికీ మల్టీ ఏజెంట్ కీమో థెరఫీ మరియు శస్త్ర చికిత్స ద్వారా చికిత్స చేయడం జరుగుతుంది . ఈవింగ్ సర్కోమా సోకిన వారికి రేడియేషన్ లేదా మల్టీ ఏజెంట్ కీమో థెరఫీ మరియు శస్త్ర చికిత్స ద్వారా వీలైతే నయం చేయవచ్చు.

చలికాలంలో పొడిబారి పోయిన జుట్టు సంరక్షణకి చిట్కాలు

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మళ్ళీ ఏడాదిలో ఆ సమయం వచ్చేసింది, చలికాలానికి స్వాగతం!! చలికాలం ఆహ్లాదకరంగా ఉన్నా సమస్యలు వచ్చే సమయం కూడా అదే. ఏడాది మొత్తంలో ఈ సమయంలోనే మీ చర్మం పొడిగా మారుతుంది, జుట్టు ఎండిపోతుంది , అందుకనే సంరక్షణ తప్పనిసరి అయిపోతుంది. చాలామంది చలికాలం అంటే భయపడతారు. మీరు కూడా శీతాకాలపు చల్లగాలులని ఎంజాయ్ చేస్తారు కానీ అది మీ జుట్టును పాడుచేస్తుందనే నిజాన్ని జీర్ణించుకోలేరు. అయితే రండిక డిసెంబర్ వచ్చేసింది, మీ ఖరీదైన వార్డ్ రోబ్ లోంచి అన్ని ఊలుదుస్తులను మరియు మందపాటి స్కార్ఫ్ లను బయటకి తీసే సమయం వచ్చేసింది. ఇవన్నీ నిజమే అయినప్పుడు, చలికాలం మీ జుట్టును పొడిబారుస్తుండవచ్చు కూడా. చలికాలంలో ఉష్ణోగ్రతలు మారుతూ ఉండటం సహజమే అందుకే మీ జుట్టు ప్రతిసారీ ఎండిపోయినట్టు అవుతుంది.

రుతువులు ఎలా వేరువేరుగా ఉంటాయో, వాటి వలన ప్రభావాలు కూడా వేరుగానే ఉంటాయి. ప్రతి రుతువు మీ చర్మం మరియు జుట్టుపై చాలా ప్రభావం చూపిస్తుంది. చలికాలం కూడా మీ జుట్టు మరియు కుదుళ్ళ దగ్గర తేమ అంతా పోయి పొడిబారిపోతుంది. ఇలా జుట్టు మరియు కుదుళ్ళ వద్ద తక్కువగా తేమ ఉండటం వలన మీ జుట్టుకు అనేక సమస్యలు వస్తాయి. చలికాలంలో జుట్టును సంరక్షించుకోటానికి కొన్ని చిట్కాలు ఇవిగో. చలికాలంలో పొడిబారిన జుట్టు సంరక్షణకి చిట్కాలు నూనెలతో సంరక్షించుకోండిఎండిపోయిన జుట్టు సంరక్షణకి సుగంధ ద్రవ్యనూనెలు ప్రాథమిక పదార్థాలు. చలికాలం మీ తల చర్మాన్ని, జుట్టును ఎండిపోయినట్లు చేయవచ్చు, కానీ కొన్ని ముఖ్య నూనెలైన కొబ్బరి లేదా బాదం నూనె రాసుకుని రాత్రంతా వదిలేస్తే చాలా మంచిది. ఇది మీ జుట్టుకి కావాల్సిన తేమను అందిస్తుంది. ట్రిమ్ గా కత్తిరించుకోండిచలికాలం వలన వెంట్రుకల చివర తెగిపోవచ్చు. చలికాలంలో మేటి జుట్టు సంరక్షణకి అవసరమైనది కొద్దిగా మీ జుట్టును ట్రిమ్ చేసుకోవడం. ఇది మీ జుట్టును మంచిగా మరియు ఆరోగ్యంగా కన్పడేలా చేస్తుంది. ఇది మరింత స్ప్లిట్ ఎండ్స్ రాకుండా కూడా నివారిస్తుంది. వద్దని చెప్పండిరంగు వేసుకోడానికి, ఐరనింగ్ కి, స్ట్రీకింగ్ వంటి వాటన్నిటికీ వద్దు అని చెప్పడం కూడా చలికాలంలో ఎండిపోయిన జుట్టుకి సంరక్షణలో భాగమే. ఇవన్నీ చేయటం వలన మీ అందమైన జుట్టుకి పాడవటానికి రిస్క్ పెరుగుతుంది. అందుకని దూరంగా ఉండండి! చలికాలంలో జుట్టును సంరక్షించుకోవడం ముఖ్యం, అందుకని జాగ్రత్త. మీ కిరీటం ధరించండిచలికాలంలో మీ జుట్టును మూసివుంచడం తప్పనిసరి. మీ జుట్టును రక్షించడానికి స్కార్ఫ్ లు, ఊలుదుస్తులను ధరించండి. కానీ మీ స్కార్ఫ్ కూడా తలలో రక్తప్రసరణకి అడ్డుకాకుండా వేసుకోవడం నేర్చుకోండి. ఇదే చలికాలంలో మంచి ఎండిపోయిన జుట్టు సంరక్షణలో ముఖ్యభాగం. షాంపూకి దూరంగా ఉండండిమీకు ప్రతిరోజూ షాంపూతో తలస్నానం చేసే అలవాటు ఉంటే, చలికాలంలో దానికి దూరంగా ఉండండి. మీ జుట్టుకి షాంపూ చేయటం వలన అది చలికాలంలో మరింత ఎండిపోతుంది. చలికాలంలో అప్పుడప్పుడూ షాంపూ చేయటమే జుట్టు సంరక్షణకి మంచిది. కండీషనింగ్ – మంచి పద్ధతిచలికాలంలో ఎండిపోయిన జుట్టు సంరక్షణలో మంచి భాగం కండీషనింగ్. ఇదే చలికాలంలో మిమ్మల్ని రక్షించే డాలు. ప్రతిసారి తలస్నాం చేసినప్పుడల్లా జుట్టును కండీషన్ చేయటం మర్చిపోవద్దు. సహజమైన కండీషనర్ కోసం వెతుకుతుంటే కొబ్బరిపాలు ఆ పనిని చేసిపెడతాయి. మీ తడి జుట్టును ముడివేయవద్దుతలస్నానం చేసాక చలికాలంలో జుట్టు ఆరడం చాలా కష్టం. కొంచెమే కదా తడిగా ఉంది ముడి వేసేద్దాంలే అని మీరు అనుకుంటే, రెండుసార్లు ఆలోచించండి! ఇంకొంచెం సేపాగి జుట్టును ఆరబెట్టుకోండి.

అదే చలికాలంలో జుట్టుకి మంచిది. చలికాలంలో పొడిబారిన జుట్టు సంరక్షణకి చిట్కాలు మీ జుట్టు మెరుపు మరియు బౌన్స్ ను తిరిగి తేవటంచలికాలంలో మీ జుట్టు కాంతి మరియు బౌన్స్ తగ్గిపోవటం సాధారణం. ఈ ఎండిపోయిన జుట్టుకి సంరక్షణ అవసరం మరియు అందులో మేటిది కొంచెం తేనె తీసుకుని కుదుళ్ళ నుంచి వెంట్రుకల చివర్ల వరకు రాసి కొన్ని నిమిషాలు వదిలేయండి. మీ చుండ్రు సమస్యను పరిష్కరించుకోండిచలికాలంలో చుండ్రు రావచ్చు మరియు ఎండిపోయే జుట్టుకి ముందే రావచ్చు. కొంచెం నిమ్మరసం మరియు ముఖ్యమైన నూనెలలో ఏదో ఒకటి మీకు సాయపడతాయి. వీటిని ప్రయత్నించి చుండ్రును దూరంగా ఉంచుకోండి. క్కు చిక్కుచలికాలపు వాతావరణాన్ని ఎంజాయ్ చేసినా, ఆ వాతావరణం మీ జుట్టును చిక్కుపడేలా చేస్తుంది. ఎందుకంటే మీ జుట్టు ఎండిపోయి ఉంటుంది. ఎండిపోయిన జుట్టును సంరక్షించే పనులు శ్రద్ధగా క్రమం తప్పకుండా చేయాలి మరియు మీ చిక్కుపడే జుట్టును తగ్గించడానికి మంచి హెయిర్ బ్రష్ వాడండి. పై చిట్కాలతో చలికాలంలో మీ జుట్టు చక్కగా సంరక్షించబడుతుందని ఆశిస్తున్నాం.

14 రోజుల పాటు యాలకుల నీళ్లు తాగితే ఏమవుతుందంటే...

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): నమ్మండి! నమ్మకండి!! మన ఆరోగ్యం వంట గదిలో ఉంటుంది. కొందరి కథలు చదివితే ఇది నిజమని ఒప్పుకోక తప్పదు. నిత్య అనే అమ్మాయి ఒక సనాతన విధానాన్ని ఆచరించి ఆరోగ్యంగా ఉండగలిగింది. యాలకుల నీరు తాగడం వల్ల ఆమె ఆరోగ్యం ఎలా మెరుగుపడిందో తెలుసుకుందాం..చలికాలంలో మంచి నీళ్లు తాగడాన్ని అంతగా ఎవరూ ఇష్టపడరు. హైదరాబాద్‌లో చలి మరీ ఎక్కువ. ఒంటి మీద మందపాటి బట్టలు వేసుకొని, గరమ్ గరమ్ బిర్యానీ, ఇరానీ చాయ్ తాగితే గానీ మనసున పట్టదు. ఇక మంచినీళ్లు తాగడం గురించి ధ్యాసే ఉండదు. ఇదే ప్రభావం కాబోలు నిత్య కళ్లు ఎండిపోయి, చర్మం కళావిహీనంగా మారిపోయింది. ఆ ప్రభావంతో ఒక్కోసారి కళ్లు తిరిగేవి కూడా!నీళ్లు తాగకుండా అనారోగ్యం పాలైనప్పుడే నీటి విలువ తెలుస్తుంది. నిత్య విషయంలోనూ అదే జరిగింది. వాళ్ల అమ్మమ్మ చెప్పిన చిట్కా ఆమె ఆరోగ్యం విషయంలో బాగా సహకరించింది. ఆమె తన అమ్మమ్మ చర్మ సౌందర్య రహస్యాన్ని అడిగి తెలుసుకొంది. ప్రతినిత్యం నీళ్లు తాగడమే ఆ రహస్యం. నిత్య మంచి నీళ్లు తాగే చాలెంజ్‌ను తీసుకుంది. ఐతే చిన్న ట్విస్ట్. కాస్తంత యాలకుల పొడి గోరువెచ్చని నీటిలో కలుపుకోవాలని నిశ్చయించుకొంది. ఉత్తి నీళ్లు తాగడం చాలా బోర్. ఎలాంటి టేస్టు ఉండదు. కాస్తంత యాలకుల రుచి తగిలితే అలాంటి ఇబ్బంది ఉండదు. అందుకే పరగడుపునే ఒక లీటర్ గోరువెచ్చని నీటిలో కాస్తంత యాలకులు వేసుకొని తాగాలని నిత్య అనుకొంది. పూర్తిగా బాటిల్ ఖాళీ చేయవచ్చు. ఇలాంటి చాలెంజ్ తీసుకునే ముందు... దాహం వేసినప్పుడల్లా చాయ్ తాగడమో, జ్యూస్‌లు తీసుకోవడం చేస్తుండేది నిత్య. ఇలా యాలకుల నీళ్లతో మధ్యాహ్నానికే లీటర్ బాటిల్ ఖతమ్ అయ్యేది. ఇలా 14 రోజుల పాటు వరుసగా యాలకుల నీరు తాగడం మూలాన మూడు మార్పులు

స్పష్టంగా గమనించగలిగింది... అవేమిటంటే....ఎనర్జీ లెవల్సె పెరిగాయి. ఆఫీసు, ఇంటి పనితో ఎక్కువ సేపు గడపాల్సి రావడంలో శక్తి కోల్పోయేది. ఇలా యాలకుల నీరు తాగడం మొదలుపెట్టినప్పటినుంచి నిస్సత్తువ ఆమడ దూరం వెళ్లిపోయింది. ఉదయాన్నే నిద్ర లేవడంతోనే హుషారుగా అనిపించింది. 14 రోజుల్లో 1 కేజీ బరువు కోల్పోయింది.! రోజులో బాగా నీళ్లు తాగడం వల్ల ఖాళీ సమయాల్లో అవి, ఇవీ తినాలనే దానిపై ధ్యాస ఉండేది కాదట. రోజులో 3 సార్లు భోజనం, ఒక సారి స్నాక్స్ కు పరిమితమయ్యేదంట!యాలకులు, నీటిలో ఉండే అనేక సద్గుణాలు చర్మాన్ని 14 రోజుల్లోనే కాంతివంతంగా చేయగలిగింది. ఈ తేడాను స్పష్టంగా గమనించవచ్చు.

ఇంట్లోనే ఆలు బఠానీ రెసిపీని ఎలా తయారు చేయాలి?

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): పంజాబ్ రాష్ట్రం నుండి వచ్చిన ఆలు మటర్ గ్రేవీ ఒక ఫేమస్ వంటకం. ఇది కేవలం పంజాబ్ లోనే కాకుండాఉత్తర భారతదేశంలోని అన్ని ప్రాంతాల లో ప్రాముఖ్యం పొందింది. మటర్ఆలుమటర్ గ్రేవీ ని ముఖ్యంగా రొటీస్ తో మరియు రైస్ కి సైడ్ డిష్ గా తయారుచేస్తారు. దీనిని ఆలో, బఠానీలను కొన్ని టమోటా లతో మరియు కొన్ని మసాలాలతో కలిపి ఈ రెసిపీ ని తయారుచేస్తారు. తరువాత దీనిని ప్రెషర్ కుక్కర్ లో ఉడికించి బాగా ఉడికిన తరువాత కొత్తిమీర ఆకుల తో గార్నిష్ చేస్తారు అంతే అందరికి ఎంతో ఇష్టమైన ఆలు మటర్ గ్రేవీ రెడీ!అంతేకాకుండా, ఆలు మటర్ గ్రేవీ లో మనందరం ఎంతో ఇష్టపడే బంగాళదుంపలు మరియు బటానీలను కలిగి ఉంటుంది. సిల్కీ మరియు స్పైసి రిచ్ గ్రేవీతో పాటు తీపి ని అందించే బఠాణి మరియు బంగాళాదుంప ని ప్రతి ఒక్కరూ మరింత కావాలని అడిగి మరీ తింటారు. ఆలు మటర్ గ్రేవీ సాధారణంగా రెస్టారెంట్ల లో ఎక్కువగా సర్వ్ చేస్తుంటారు. కానీ మీరు కూడా మీఇంటిలో ఈ వంటకాన్ని ప్రయత్నించాలనుకుంటే, ఆ వీడియోను చూసి చిత్రాలతో సహా స్టెప్ బై స్టెప్ ఎలా చేయాలో నేర్చుకోండి. 2. ఇప్పుడు తరివుంచిన ఉల్లిపాయలను జోడించండి. 3. వాటిని బంగారు గోధుమ రంగులోకి మారేంతవరకు వేయించండి. 4. ఇప్పుడు కట్ చేసుకొని సిద్ధంగా ఉంచిన టమోటాలను జోడించండి మరియు ఒక నిమిషం పాటు బాగా కలపండి. 5. దానికి తురుముకున్న అల్లం మరియు 4 వెల్లుల్లి పాయలను కలపండి. 6. ముందే తరిగిన మిరపకాయలను వేసి, ఒక నిమిషం పాటు బాగా కలపండి. 7. టమోటాలు చర్మం ఊడిపోవడం ప్రారంభమవుతుంది. 8. ఇప్పుడు దీనిని 10 నిమిషాల పాటు చల్లారనివ్వండి. 9. ఇంతలోపు, శుభ్రంగా కడిగిన 3 బంగాళాదుంపలను తీసుకొని పైన వున్న తొక్కని తొలగించండి. 10. అంతేకాక, వాటిని చిన్న చిన్న ముక్కలుగా క్యూబ్స్ ల కట్ చేసుకొని వీటిని పక్కన పెట్టుకోండి. 11. ఇప్పుడు ఒక మిక్సర్ జార్ తీసుకొని పైన వేయించి ఉంచిన టమేటా మిశ్రమాన్ని నింపండి12. ఒక మృదువైన పేస్ట్ వచ్చేదాకా దీనిని గ్రైండ్ చేసుకొని దానిని పక్కన పెట్టుకోండి. 13. ఇప్పుడు, 2 టేబుల్ స్పూన్ల నూనెను ఒక వంట పాత్రలో తీసుకొని వేడి చేయండి. 14. దానికి జీరాని కూడా జోడించి కాసేపు వేడి అవడానికి అనుమతించండి. 15. ఈ మిశ్రమానికి ఇందాక కట్ చేసుకొని ఉంచుకున్న బంగాళదుంపలను వేసి బాగా కలపండి. దీనినికొన్ని నిముషాల పాటు ఉడికించనివ్వండి. 16. కాసేపటి తరువాత గ్రైండ్ చేసుకున్న పేస్ట్ వేసి బాగా కలపాలి.

17. ఇప్పుడు ఉప్పు మరియు పసుపు పొడిని కూడా జత చేయండి. 18. తరువాత ఎర్ర కారం పొడి మరియు ధనియ పొడి మిగిలిన మసాలాలు జతచేసి బాగా కలపండి. 19. ఆకుపచ్చ బటానీలను వేసి మళ్లీ కలపాలి. 20. ఇంకా, ఒక కప్పు నీటిని కలపండి. 21. మూత మూసివేయండి మరియు 3 విజిల్స్ వరకు ఉడికించండి. 22. 3 విజిల్స్ వచ్చిన తర్వాత గ్యాస్ ని ఆపేసి, ప్రెషర్ తగ్గేవరకూ ఉండనివ్వండి. 23. ఇప్పుడు, మూత తెరిచి గరం మసాలా మరియు జీరా పొడిని దానిపై చల్లండి. 24. చివరగా, కొత్తిమీర ఆకులతో గార్నిష్ చేయండి. 25. వేడి వేడి గా సర్వ్ చేసుకోండి.

www.netidhatri.com

నేటిధాత్రి®

Webportal

You Tube

జర్నలిస్టులకు ఆహ్వానం

నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు

కట్టా రాఘవేంద్రరావు

సీఈవో-నేటిధాత్రి టీవీ

8297779999, 9908658888

సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి చెక్కుల పంపిణీ

భూపాలపల్లి నేటి ధాత్రి: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణా రెడ్డి రూ. 6 లక్షల 36 వేల రూపాయలను 13 మంది లబ్ధిదా రులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ .ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మొత్తం సమాజం ఉన్న నేపథ్యంలో వచ్చే వ్యాధులను, మహమ్మారి కరోనా ను ఎదుర్కోవడం కొరకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయ త్నాలు చేస్తున్నప్పటికీ అందు కు ప్రజలు కూడా ప్రభుత్వ సూచనలు, సలహాలు పాటిస్తూ జాగ్రత్తలు పాటించాలని కోరారు. మరి నిన్నటి వరకు అత్యధికంగా వర్షపాతం నమోదు కావడం జరిగింది. ప్రతి మండలంలోని తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ మండలం లోని,చెరువులు,కుంటలు వరద ఉ ధృతిపై ఎప్పటికప్పుడు సమాచా రం సేకరిస్తూ కావాల్సిన ఆదేశాలు జారీ చేయడం జరుగుతుంది. మరి ఇటువంటి తరుణంలో నీరు మొత్తం కలుషితం అయ్యి అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తగిన జాగ్రతలు తీసుకోవాలి,అవసరం అయితే నీటిని కాచి చలార్చి తాగడం మంచిది అని తెలిపారు. అదే విధంగా భూపాలపల్లి నియోజకవర్గ అన్ని మండలాల లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వ పునరావాస కేంద్రాలకు వెళ్లాలని కోరారు. అధికారులు పునరావాస కేంద్రాలను ఏర్పటు చేసి బాధితులను అక్కడికి తరలించాల ని,వారికి కావాల్సిన కనీస అవసరాలు తీర్చాలని ఆదేశించారు. అనంతరం భూపాలపల్లి పట్టణ పరిధిలోని 5వ వార్డు కృష్ణ కాలనీ, యాదవ కాలనీ లలో తెరాస పార్టీ యొక్క నూతనంగా ఎన్నుకున్న వార్డు కమిటీ మరియు అనుబంధ కమిటీలలో ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్ లు,గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ లు, జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్వోను నియమించాలని వినతిపత్రం

దుగ్గొండి, నేటిధాత్రి: దుగ్గొండి మండలానికి రెగ్యులర్ తహశీల్దార ును నియమించాలని ,కోరుతూ ఎమ్మార్పీఎస్,ఏబీఎస్ఎఫ్ సంఘా ల ఆధ్వర్యంలో నవాబ్ తాసిల్దార్ ద్వారా జిల్లా వరంగల్ కలెక్టర్ వినతి పత్రం అందజేశా రు. అనం తరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొలగాని రవి మాదిగ, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ లు మాట్లా డుతూ గత నెల రోజుల నుండి రెగ్యులర్ ఎమ్మార్వో లేకపోవడం తో మండలంలోని 34 గ్రామలల ప్రజలు వారి యొ క్కభూ సమస్యల తో పాటు ఇతర సమస్యలకు గురైతున్నారని అన్నారు. పాఠశాల లు,కళాశాల లు ప్రారంభం కావ డంతో కులం ఆదాయం నివాసం సర్టిఫికెట్ల అవసరాల కోసం విద్యార్థులు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే తహశీల్దారు ను నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, సురేందర్, బాబురావు, రవీందర్, కృష్ణ ,శ్రీకాంత్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

రజక సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కూకట్పల్లి నేటి ధాత్రి: కుల వృత్తుల అభివృద్ధికి తమ ప్రభుత్వం అన్ని వేళలా తోడ్పాటు అందిస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మూసాపేట్ లోని ఈదమ్మ రజక సంగం కమ్యూనిటీ హాల్ లో ఆయన మంగళవారం కార్పొరేటర్ శిరీష బాబురావులు ప్రారంబించారు. అనంతరం డివిజన్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ ,ఈదమ్మ రజక సంఘం అధ్యక్షుడు నోముల సుందర్, నోముల. యాదవ్ గిరి,నోముల.స్వామి,నోముల.శంకర్,నోముల.యాదయ్య,నోముల.నరేష్,నోముల. రామకృష్ణ,నోముల. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భారత పెట్రోలియం "ఊర్జ "సర్వీసులు ప్రారంభం

నల్లబెల్లి-నేటి ధాత్రి: భారత పెట్రోలియం శాఖ ఆధ్వర్యంలో వినియోగదారుడికి అన్ని రకాల సమాచారం కొరకై"ఊర్జ" సేవల ను అందుబా టులోకి తీసుకో రావడం జరిగిందని జ్యోతి భార త్ గ్యాస్ ఏజెన్సీ నల్లబెల్లి యజమా న్యం పేర్కొన్నారు కావున భారత్ గ్యాస్ వినియోగదా రులు 1800 224344 నెంబర్ను వాట్సాప్ ద్వారా నమోదు చేసుకున్నట్ల యితే గ్యాస్ బుకింగ్, డెలివరీ, ధరల సమాచారం, మరి యు అత్యవసర సర్వీసు సేవలు పొం దే అవకాశం భారత్ గ్యాస్ కంపె నీ వినియోగదా రుల కొరకు ఊర్జ సర్వీసును అందుబాటులోకి తీసుకు వచ్చిందని వినియోగ దారుల ందరూ తప్పనిసరి ఊర్జ సర్వీసును వినియో గించుకో వాలని ఆయన పేర్కొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శ

వేలేరు: నేటి ధాత్రి: వేలేరు మండలంలోని గొళ్లక్రిష్టంపల్లి గ్రామానికి చెందిన బత్తుల కొమురయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పీచర ఎంపీటీసీ జల్తారి సంపత్, లీగల్ అడ్వైజర్ కోదూరి రవి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సలీమ్ మాలిక్, బత్తుల రాజయ్య , సూత్రపు కొమురయ్య, రాజు,శ్రీనివాస్, గణేష్,విజయ్ తదితరులు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

గీసుకొండ, నేటిధాత్రి: గత కొన్ని రోజుల క్రితం గీసుకొండ గ్రామంలో బంటు రాధ అనే మహిళతో పాటు అమే కుటుంబ సభ్యులు కరోనా బారిన పడి చికిత్స కోసం,కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమాచారం తెలుసుకున్న గీసుకొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ మానవత్వంతో స్పందించి,బాధిత కుటుంబానికి 5వేల రూపాయల నగదు సహాయంగా అందజేశా రు. ఈకా ర్యక్రమంలో గ్రామస్తులు ముల్క సత్యనారాయణ, రామా కుమార స్వామి, పసుల సంపత్,పసుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం

దుగ్గొండి, నేటిధాత్రి: దుగ్గొండి మండలంలోని మందపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సర్పంచ్ మొగ్గం మహేందర్ ముఖ్య అతిధిగా హాజరుకాగా పాఠశాల హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి, ఉపాధ్యాయులు వర్కాల త్యాగరాజు, రాధాదేవి, అంగన్వాడీ టీచర్ గ్రేస్ మరియు బోధనేతరసిబ్బంది యూసుఫ్, షాహెన్ పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత ఉపాధ్యాయులను విద్యార్థులు పూలమాలలు వేసి సత్కరించగా గ్రామ సర్పంచ్ శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా మందపల్లి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామంలోని పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల ఉపాధ్యాయులు ఎంతో పట్టుదలతో కృషిచేస్తున్నారనీ, వారి కృషి ఫలితంగానే ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో వివిధ గురుకులాల్లో ఇక్కడి విద్యార్థులు సీట్లు సాధిస్తున్నారని పేర్కొంటూ ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శన

నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను 8(టీ) బెటాలియన్ కమాండర్ ఆఫీసర్ కల్నల్ రాజేష్ కౌశిక్ సందర్శించారు. కళాశాల పరిస్థితులు ఎన్‌సిసి బాలికల విభాగము చేయుచున్న కార్యక్రమాలను కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ డాక్టర్ చంద్రమౌళి గౌడ్ కల్నల్ రాజేష్ కౌశిక్ కు వివరించారు. ఈ సందర్భంగా కమాండర్ ఆఫీసర్ కల్నల్ రాజేష్ కౌశిక్ మాట్లాడుతూ భారత ప్రభుత్వము ఒక ఉన్నత ఆశయంతో కళాశాలలు, పాఠశాలల్లో యువ సైనిక దళాల ఏర్పాటుకు ఎన్‌సిసి నిర్వహిస్తుందని, ఎన్‌సిసి యూనిట్ మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడాలని తగిన శారీరక, మానసిక శిక్షణ అందించాలని కోరారు. మానవ వనరుల అభివృద్ధి వలన దేశం పురోగతిని సాధించి మంచి ఫలితాలను రాబోయే తరాలు అనుభవిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కేర్ టేకర్ ప్రసూన,ఐక్యూఎసి కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ సుమతి, డాక్టర్ లక్ష్మణ్ సింగ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు గంగిశెట్టి శ్రీనివాస్, త్యాగయ్య, నరేందర్, సత్యనారాయణ, పూర్ణచందర్ ,సమ్మయ్య, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కమాండర్ ఆఫీసర్ కల్నల్ రాజేష్ కౌశిక్‌ను కళాశాల అధ్వర్యంలో శాలువాతో సన్మానించి పూల బోకెలు అందజేశారు.

అభివృద్ధి పనులను తొందరగా పూర్తి చేయండి

చిట్యాల, నేటిదాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజున మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల లో జరుగుతున్న ఉ పాధి హామీ పనులు పల్లె ప్రకృతి వనాలు మొక్కల పెంపకం మరియు కూలీలకు అందవలసిన బిల్లులు మొదలగు కార్యక్రమాల మీద సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది మరియు ఉపాధి హామీ పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిం ది అని ఎంపీడీవో రామయ్య తెలి ,యజేయడం జరిగింది ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా జయశం కర్ జిల్లా డిఆర్‌డి ఓ ప్రాజెక్ట్ డైరెక్ట ర్ పురుషోత్తం పాల్గొన డం జరిగిం ది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను తొందరగా పూర్తి చేయాలని కూలీలకు చెల్లించవ లసిన బిల్లులను తొందరగా అందేలా చూడాలని ఆగిపోయిన బిల్లును సత్వరమే పరిష్కరిం చుకోవాలని హరిత హారంలో నాటిన మొక్కలను సౌర చూపించే బాధ్యత పంచాయతీ కార్యదర్శులు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామయ్య మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ పంచా యతీ రాజ్ డిపార్ట్మెంట్ అధికారులు ఏపీఓ అలీమ్ పంచాయతీ కార్యద ర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగి ంది.

మట్టి గణపతులకు పెరుగుతున్న ఆదరణ

మల్కాజ్గిరి, నేటిధాత్రి: రోజురోజు కు పెరుగుతున్న కాలుష్యం దృష్టిలో పెట్టుకుని చాలామంది ప్రజలు పర్యావరణాన్ని కాపాడడానికి తమ వంతుగా పిఓపి గణపతి విగ్రహాల ను కాక మట్టి గణపతులు వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే మట్టి గణపతులు తయారీదారులకు బంకమట్టి అందుబాటులో లేకపోవ డంతో ఉన్నంత దాంట్లో మట్టి గణపతులు తయారుచేసి నగరం కి వంపించడం జరిగింది. నగర ప్రజలు ఆసక్తిగా మట్టి గణపతి లను కొనుగోలు చేస్తూ పర్యావరణానికి తమ వంతు మేము సైతం అని ముందుకు వస్తున్నారు.

న్యాయం చేయాలంటూ రైతు ఆవేదన

వీణవంక నేటిదాత్రి: స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కక్షగట్టి రోడ్డుపై మట్టి పోయకపోవడంతో వర్షపు నీరు ఇంటి చుట్టు చేరి ఇంట్లోకి వెళ్లలేక పోతున్నామని రైతు కుటుంబం ఆవేదన చెందుతుంది. రైతు తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండలం లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన గెలు సమ్మయ్య అనే రైతు ఇంటి వరకు 12 ఫీట్ల రోడ్డు ఉంది రోడ్డుపై స్థానిక ప్రజా ప్రతినిధి మట్టి పోయడం లేదు. దీంతో వర్షం కొడితే చెరువులాగా నీరు చేరి ఇంట్లోకి వెళ్లలేక పోతున్నా మని ఆవేదన చెందుతున్నారు ప్రస్తుత సమయంలో ప్రతి వీధిలో సిసి రోడ్లు వేయడంతో పాటు విద్యుత్ లైన్లు వేస్తున్నారని తన ఇంటి వరకు కనీసం మట్టి పోయడం లేదని విద్యుత్ స్తంభం వేయడం లేదని ఆవేదన చెందాడు. దీంతో తన కుటుంబం తీవ్ర ఆవేదన చెందుతుంది అని అన్నారు. నాపై కక్ష గట్టి ఇలా చేయడం సమంజసమేనా అని ప్రశ్నించారు. మండల స్థాయి అధికారులు అయినా పట్టించుకుని నా సమస్యలు పరిష్కరించాలని కోరారు.

వెంకట్రాజం కుటుంబానికి అండగా ఉంటా

ధర్మసాగర్,నేటిధాత్రి: ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన గొట్టిముక్కుల వెంకట్రాజం ఇటీవల మరణించగా స్టేషన్ న్పూర్ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య బుధవారం వారి స్వగృహానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే రాజయ్య వెంకట్రాజం కుటుంబా నికి అన్ని విధాలా అండగా ఉంటా మని, ధైర్యంగా ఉండాలని కుటుం బసభ్యులకు భరోసాను కల్పించారు. వెంకట్రాజం పిల్లలను రెసిడెన్షియల్ స్కూల్లో చేర్పించడానికి సహాయం చేస్తానని, ఎప్పుడు ఎటువంటి అవసరం వచ్చిన తన దృష్టికి తీసుక ువస్తే పూర్తి సహాయ సహకారాలు

➤ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

అందిస్తానని కుటుం బసభ్య లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కర్ర సోమిరెడ్డి, వేలేరు ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి, మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కొలనం మధుకర్, తిరుమల రెడ్డి, సాయిమల్లు, మంజు నాయక్, వక్కల కరుణాకర్, రమేష్, వీరయ్య, సాంబరాజు, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

గీసుకొండ, నేటిధాత్రి: పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారె డ్డి జన్మదినం సందర్భంగా స్తంభం పల్లి గ్రామంలోని అనాథ ఆశ్రమం లో వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. పరకాల నియోజక వర్గ టీఆర్ఎస్ పార్టీ యూత్ ఆధ్వర్య ంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే చల్లాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పరకాల నియోజకవర్గ జాగృతి అధ్యక్షుడు శిరిసే శ్రీకాంత్ 25 కిలోల బియ్యం,పండ్లు,పంపిణీ చేసి పూల మొక్కలు నాటారు. ఈ కార్యక్ర మంలో పరకాల నియోజకవ ర్గ జాగృతి అధ్యక్షుడు శిరిసే శ్రీకాంత్ , గీసుగొండ మండల టీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కోట ప్రమోద్, మండల యూత్ కార్యదర్శి ఎండ్ అజార్ ,జిల్లా అధికార ప్రతినిధి రావుల సతీష్,సంగెం మండల యూత్ నాయకులు మునుకుంట్ల చంద్రశేఖర్, సల్ల రాజుకుమార్,సంగెం మండల యూత్ ఉ పాధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం,చిర్ర రాజు,ఇమ్మడి సుమన్,కొంగర వుర్ణచందర్,గాలి అన్వేష్,కొంగర ప్రభాకర్,తల్లపెల్లి ప్రసాద్, తిరుమలేష్,చింతం రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నీ మరణం పార్టీకి తీరని లోటు

చిట్యాల ,నేటిదాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రములో బిజెపి మండల అధక్షు డు బుర్ర వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన గత పది రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందిన క్రి.శే.నాగపు రి రామ కృష్ణ గౌడ్ సంతాప సభను నిర్వహి ంచడం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడు తూ రామకృష్ణ మరణం పార్టీకి తీరని లోటు నిత్యం బిజెపి పార్టీకి ఆయన సేవలు మరువలేనివి అని ఏ ఒక్క కార్యక్రమం ఉన్న రామకృష్ణ ముందుండి నడిపించే నాయకుడు, అందరి మనసులో చెరగని స్థానం సంపాదించి ఒక స్థాయిలో నిలిచిన నాయకుడిగా గుర్తింపు పొంది ఆయన కుటుంబ సభ్యులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ ఈరోజు రామకృష్ణ లేడు అనే మాట నమ్మలేక పోతున్నాను అని ఆయన పార్టీకి చేసిన సేవలు ఎన్నటికీ మర్చిపోలేము అని ఆయన యొక్క ఆశయాలను కొనసాగిస్తామని ఆయన మాట్లాడుతూ భావోద్వేగానికి గురైన రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి గారు ఈ ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కన్నం యుగెందర్ గారు,మాజీ ఎమ్మెల్యే ఒంటేరు జైపాల్ రెడ్డి గారు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి గారు,జిల్లా కార్యదర్శి మొర్తల రాజేందర్ గారు,బట్టు రవి,స్వాతి,రాంచంద్రారెడ్డి,శేషగిరి,మాచర్ల రఘు,తదితరులు పాల్గొన్నారు.

ఓట్లు వేయించుకొని వంచిచడానికే దళిత బంధు

మొగుళ్లపలి నేటిధాత్రి: హుజురాబాద్ దళితుల ఓట్లపై కన్నేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ వారి ఓట్లు వేయించుకొని వంచిడానికే దళిత బంధు పేరుతో దళిత లోకాన్ని మోసం చేస్తున్నాడని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ విమర్శించారు. బుధవారం రోజున మొగుళ్లపల్లి మండ లం రంగాపురం గ్రామంలో దళిత, గిరిజన దండోరా ఆత్మగౌరవ యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి నేతృత్వంలో హరిజన వాడలో దండో రా డబ్బులతో మోగించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీసీసీ రాష్ట్ర కార్యదర్శి అంజన్ కుమార్, డిసిసి జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉ ద్యమ సమయంలో దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్నని వాగ్దానం చేసి, దళితులను ఉద్యమంలో వాడుకొని తెలంగాణ వచ్చిన తర్వాత దళితులను వంచించాడని, అదే విధంగా ఇంటికొక ఉద్యోగం, దళితులకు 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇలా ఎన్నో వాగ్దానాలు చేసి మోసం చేశాడని, ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఏదో ఒక వాగ్దానం చేసి ఓట్లు వేయించుకొని తీరా గెలిచాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం కెసిఆర్ నిజం అని మండిపడ్డారు. కేవలం హుజురాబాద్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని దళిత లోకాన్ని వంచడానికి కుట్రలు చేస్తున్న ముఖ్యమంత్రికి తగిన గుణపాఠం చెప్పాలంటే భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి రాజీనామా కోసం దళితులంతా ఏకమై ఉద్యమించాలన్నారు. అలాగే వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రంగాపురం గ్రామంలోని దోగ్గెలా దేవక్కకు ఉన్న ఇల్లు పూర్తిగా నిలబడటం కాగా ఆమె కుటుంబాన్ని పరామర్శించి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఓనపాకల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంజపెల్లి రమేష్, పాడుగుల లింగయ్య, పెండేల శిరీష, రత్న రాధమ్మ, దోగ్గెల కవిత, శ్రీరామ్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Pri- ted at S.V. Offset Pri- ters, H.No. 7-1-133/3, Opp.New Bus Sta- d, Laxmipuram,Ha- amko- da, Wara- galUrba- 506001. Tela- ga- a State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Sta- d, Laxmipuram, Ha- amko- da, Wara- gal Urba- -506001. Tela- ga- a State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : - etidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999